ప్రభాతనవ

సింగిడి

SINGIDI
తెలుగు దినపత్రిక

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

ఆదివారం 1 నవంబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 136 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

భారత వ్యతిరేక శక్తులన్నీ
ఏకమయ్యాయి!

దేశ విభజనకు కుట్రలు చేస్తున్నాయి

సోషల్ మీడియాలో అబద్ధాలు, వదంతులతో అస్థిరతకు యత్నం

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి: ప్రధాని మోదీ

సర్దార్ పటేల్ 151వ జయంతి వేడుకల్లో ఘన నివాళి 2







ఐఏఎఫ్ చీఫ్‌గా ఎయిర్ మార్షల్
అశుతోష్ దీక్షిత్
బాధ్యతల స్వీకారం 2

సభల సమరభేరి
నవంబర్ రాజకీయాలు

నవంబర్ 1న కాంగ్రెస్ సభ.. 2న బీజేపీ పాదయాత్ర

ఓటు హక్కుపై దేశవ్యాప్త రాజకీయ పోరు

ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ ఆరోపణలు.. బీజేపీ ఎదురుదాడి

సీఈసీ రాజీనామాకు హస్తం డిమాండ్

అమిత్ షా రాకతో తెలంగాణలో రాజకీయ వేడి

దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ, ఓటు హక్కుల అంశం రాజకీయ వేడిని పెంచుతోంది. ఓటు చోరీ జరిగిందంటూ కాంగ్రెస్, విపక్షాలు ఆరోపణలు చేస్తుండగా.. ఎస్ఐఆర్ ప్రక్రియను బీజేపీ సమర్థిస్తోంది. ఈ నేపథ్యంలో నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ భారీ సభ నిర్వహించనుండగా.. మరుసటి రోజు హైదరాబాద్‌లో బీజేపీ మహా పాదయాత్రకు సిద్ధమైంది. వరుసగా రెండు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమాలతో జాతీయ రాజకీయాల ప్రభావం తెలంగాణలోనూ కనిపించనుంది.

హైదరాబాద్ బ్యూరో - సింగిడి: 2



ఓటు హక్కుపై కాంగ్రెస్ పోరు

ఓటర్ల జాబితాలో అక్రమాలు జరుగుతున్నాయంటూ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఆందోళన చేపడుతోంది. ఈ క్రమంలో నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో 'ఓట్ బచావో.. దేశ్ బచావో' పేరుతో భారీ సభ నిర్వహించనుంది. ఓటు చోరీ ఆరోపణలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు.. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని కూడా పట్టుబడుతోంది.

బీజేపీ ఎదురుదాడి

కాంగ్రెస్ ఆరోపణలను బీజేపీ ఖండిస్తోంది. ఎస్ఐఆర్‌పై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని కమలం నేతలు విమర్శిస్తున్నారు. ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడం ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని సమర్థిస్తున్నారు. ఎన్నికల సంఘం - మిగతా 2లో



ఎల్‌నినో ఎఫెక్ట్.. తాగునీటి కోసం
రూ.120 కోట్లు

మంత్రి సీతక్క కీలక నిర్ణయం

ఎల్‌నినో ప్రభావం ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు

సింగూరు ప్రత్యామ్నాయానికి 4 జిల్లాల్లో రూ.120 కోట్లు

ఇతర జిల్లాలకు ఒక్కోటి రూ.కోటి చొప్పున నిధులు

బోరుబావులు, ట్యాంకర్లతో నీటి సరఫరాకు ఏర్పాట్లు

స్థానిక నీటి వనరులను అందుబాటులో ఉంచాలని ఆదేశం 2

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రత్యామ్నాయ తాగునీటి ఏర్పాట్ల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాల కోసం రూ.120 కోట్లు కేటాయించినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాల కోసం ఒక్కో జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులు ఆమోదించినట్లు తెలిపారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శనివారం ఉదయం మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

- హైదరాబాద్, అక్టోబర్ 31 (సింగిడి)

కేసీఆర్ అంటే నమ్మకం..
రేవంత్ అంటే అమ్మకం

సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

భూముల వ్యవహారంలో క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని ఆరోపణ

మంచిరేవుల, మియాపూర్ భూములపై ప్రభుత్వాన్ని నిలదీత

రూ.2 వేల కోట్ల కుంభకోణం జరిగిందని వ్యాఖ్య

దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సవాల్ 2



యలహంక ప్యాలెస్
నా బిడ్డల హక్కు!

ఆస్తుల పంపకాల్లో వందశాతం నా వాటాకే వచ్చింది 2

తండ్రి తిరిగిన ఇంట్లోనే పెళ్లి చేయాలనుకుంది నా కుమార్తె

వివాదం నేపథ్యంలో మరోచోట వివాహం జరపాలని నిర్ణయం

ఎక్స్ వేదికగా వైఎస్ షర్మిల కీలక ప్రకటన

కర్ణాటక రాజధాని బెంగళూరులోని యలహంక ప్యాలెస్ తన బిడ్డల హక్కని ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తన కుమార్తె వివాహానికి సంబంధించి తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ వేదికగా ఆమె కీలక ప్రకటన చేశారు. యలహంక ప్యాలెస్ నా తండ్రి తిరిగిన ఇల్లని, అందుకే నా కుమార్తె అక్కడే తన వివాహం చేయాలని కోరిందని పేర్కొన్నారు. సొంత ఇంట్లో వివాహం చేయడం తల్లిదండ్రుల అదృష్టమని వ్యాఖ్యానించారు.

- అమరావతి, అక్టోబర్ 31 (సింగిడి)

ఏపీలో నేడే మున్సిపల్
ఎన్నికల పోలింగ్

సర్వం సిద్ధం.. ప్రతి పోలింగ్ కేంద్రంపై కెమెరా నీడ!

ఆంధ్రప్రదేశ్‌లో పుర, నగర పాలక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

36,351 మంది పోలీసులతో చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో భారీ బందోబస్తు

సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు లేదా వెబ్‌కాస్టింగ్

దాదాపు 75 వేల మంది పోలింగ్ సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు

ఓటర్లు ఎలాంటి భయం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్ఈసీ పిలుపు



2

ఆంధ్రప్రదేశ్‌లో పురపాలక, నగర పాలక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అనిల్ పునేఠా వెల్లడించారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రాన్ని కెమెరాల నిఘా పరిధిలోకి తీసుకొచ్చామని, ఓటర్లు ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ఏర్పాట్లపై ఆయన మీడియా సమావేశంలో పూర్తి వివరాలు అందించారు.

36 వేల మంది పోలీసులతో పటిష్ఠ భద్రత

రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా స్థానిక ఎన్నికల కోసం 36,351 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

- అమరావతి, అక్టోబర్ 31 (సింగిడి)

తెలంగాణకు నాలుగు రోజుల
వర్ష సూచన 2

పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్

అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో 4 రోజుల వర్ష సూచన

నేటి నుంచి నవంబర్ 4 వరకు వానలు కురిసే అవకాశం



హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంఅల్పపీడనం ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. నేటి నుంచి నవంబర్ 4వ తేదీ వరకు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్ జారీ చేసింది.

- హైదరాబాద్, అక్టోబర్ 31 (సింగిడి)

ఆ ఓట్లను తొలగించకూడదా?

కాంగ్రెస్‌కు బండి సంజయ్ సూటి ప్రశ్నలు!

చనిపోయిన, డూప్లికేట్ ఓటర్ల పేర్లను కొనసాగించాలా?

13 కోట్ల ఓట్లు తొలగించారన్న ప్రచారంలో వాస్తవం లేదని వ్యాఖ్య 2

గతంలో పదిసార్లు కాంగ్రెస్ హయాంలోనే ఎస్ఐఆర్ అమలు

తెలంగాణ ఓటర్ల జాబితాలోనూ భారీగా అవకతవకలున్నాయని ఆరోపణ

సిక్కుల ఊచకోతపై కాంగ్రెస్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తప్పుబట్టారు. చనిపోయిన వారి ఓట్లు, డూప్లికేట్ ఓట్లు, అక్రమ వలసదారుల పేర్లను జాబితా నుంచి తొలగించకూడదా? అని ప్రశ్నించారు.

- హైదరాబాద్, అక్టోబర్ 31 (సింగిడి)

పదో తరగతి విద్యార్థినిపై రంపంతో దాడి

పదో తరగతి విద్యార్థినిపై ఎలక్ట్రిక్ రంపంతో పాశవిక దాడి!

రాప్తాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఘటన

బాలిక ముఖం, తల, వీపుపై తీవ్ర గాయాలు

అడ్డుకునేందుకు వెళ్లిన మరో విద్యార్థినికి గాయాలు 2

బాలికను ఆసుపత్రికి తరలించి చికిత్స



అనంతపురం జిల్లాలోని రాప్తాడు మండలంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినిపై ఓ వ్యక్తి చెట్లను కోసే ఎలక్ట్రిక్ రంపంతో దాడి చేశాడు. ఈ ఘటనలో బాలిక ముఖం, తల, వీపు భాగాల్లో చాలా తీవ్రమైన గాయాలయ్యాయి. ఆమెను చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. పాఠశాలలోకి వచ్చిన నిందితుడు విద్యార్థినిపై ఒక్కసారిగా దాడికి పాల్పడినట్లు సమాచారం. ఆమెపై దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థిని కూడా గాయపడింది. ఈ ఘటనతో పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. దాడికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

- అనంతపురం, అక్టోబర్ 31 (సింగిడి)



రాష్ట్రంలో జంగిల్ రాజ్
నడుస్తోంది

రాప్తాడు ఘటనే నిదర్శనం: జగన్

టీడీపీ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయన్న మాజీ సీఎం జగన్

ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి, నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని హామీ

మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం 2



భారత వ్యతిరేక శక్తులన్నీ ఏకమయ్యాయి!

న్యూఢిల్లీ, సింగిడి

దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనుకునే దిమాగీ నక్సల్స్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ప్రధాని నరేంద్రమోదీ సూచించారు. భారత వ్యతిరేక శక్తులన్నీ ఏకమై దేశంలో విభజనను ప్రోత్సహించాలని కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. సామాజిక మాధ్యమాల వేదికగా అబద్ధాలను, వదంతులను వ్యాప్తి చేస్తూ అస్థిరతను సృష్టించే పనిలో నిమగ్నమయ్యాయని మండిపడ్డారు. ఉక్కుమనిషి, మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ ఆయనకు ఘన నివాళి అర్పించారు. గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో ఉన్న పటేల్ భారీ విగ్రహం స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద ప్రధాని పుష్పాంజలి ఘటించారు. దేశ సమగ్రతకు, భారతజాతి నిర్మాణానికి పటేల్ చేసిన సేవలను కొనియాడారు. దృఢమైన, సంపన్నమైన, సమర్థవంతమైన దేశ నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని తన సందేశంలో పేర్కొన్నారు. పటేల్‌కు నివాళులు అర్పించిన తర్వాత ఏక్తానగర్‌లో నర్మదా మాత విగ్రహం నుంచి రెప్లికా గార్డెన్ వరకు సాయుధ దళాల పరేడ్ అట్టహాసంగా జరిగింది. దాదాపు 10 వేల మంది పోలీస్, పారామిలటరీ దళాలు ఈ కార్యక్రమంలో కవాతు నిర్వహించాయి. వాయుసేన నిర్వహించిన అద్భుతమైన ఫ్లైపాస్ట్, భద్రతా బలగాల మోటార్ సైకిల్ విన్యాసాలు, డాగ్ స్క్వాడ్ ప్రదర్శనలు, మార్షల్ ఆర్ట్స్, అశ్వ, ఒంటె దళాల కవాతు చూపరులను ఆకట్టుకున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన 4, 700 మంది కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భారతీయ సంస్కృతి, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పాయి.

ఐఏఎఫ్ చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ బాధ్యతల స్వీకారం

న్యూఢిల్లీ, సింగిడి

భారత వైమానిక దళ చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ బాధ్యతలు స్వీకరించారు. ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ శనివారం పదవీ విరమణ చేయగా, దీక్షిత్ బాధ్యతలు చేపట్టారు. దాదాపు 20 రకాల యుద్ధ విమానాలను నడిపిన అనుభవం ఉన్న అశుతోష్ దీక్షిత్.. 2028 డిసెంబర్ 31 వరకు ఈ బాధ్యతల్లో కొనసాగనున్నారు. వ్యూహాత్మక ప్రణాళికల్లో పేరొందిన ఆయన ఆపరేషన్ సింధూర్ సమయంలో కీలకపాత్ర పోషించారు. ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ 1966 డిసెంబర్ 9న జన్మించారు. 1986 డిసెంబర్ 6న వాయుసేనలో చేరారు. నాలుగు దశాబ్దాల కాలంలో వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. మిరాజ్-2000, కిరణ్, మిగ్, జాగ్వార్, తేజస్ వంటి యుద్ధ విమానాల్లో 3,500 గంటలకు పైగా విమానయానం చేసిన అనుభవం ఉంది. ఆపరేషన్ సఫేద్ సాగర్, ఆపరేషన్ రక్షక్, ఆపరేషన్ సింధూర్ వంటి అనేక కీలక ఆపరేషన్‌లలో పనిచేశారు.

ఎల్‌నినో ఎఫెక్ట్.. తాగునీటి కోసం రూ.120 కోట్లు

నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రాంతాల్లో స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట బోరుబావులను అద్దెకు తీసుకోవడంతో పాటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు. చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ నీటి సరఫరా పథకాలు, బావులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ సరఫరాకు అంతరాయం ఏర్పడే గ్రామాలు, భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. నీటి పొదుపు, ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇటీవల హైదరాబాద్, మేడ్చల్, ఖమ్మం, యాదాద్రి తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని సీతక్క సూచించారు. తాగునీటి వనరుల వద్ద ఉన్న ఇంకుడు గుంతలు, మ్యాజిక్ పిట్లలోకి నీరు చేరేలా చూడాలని, నిర్మాణంలో ఉన్న పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆ ఓట్లను తొలగించకూడదా?

రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ ఈ ప్రక్రియను వ్యతిరేకిస్తోందని ఆరోపించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో 13 కోట్ల ఓట్లు తొలగించారంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారంలో నిజం లేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం విడుదలైంది ముసాయిదా ఓటర్ల జాబితా మాత్రమేనని తెలిపారు. ఇందులో 2.8 కోట్ల మంది మరణించిన ఓటర్లు, కోటి మందికిపైగా డూప్లికేట్ ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. మరో 6.30 కోట్ల మంది శాశ్వతంగా వలస వెళ్లారని, వారి ఆచూకీ తెలియకపోవడంతో ఎన్నికల సంఘం నోటీసులు ఇచ్చినా స్పందన రాలేదన్నారు. ఇలాంటి పేర్లను జాబితాలో కొనసాగించాలా? అని కాంగ్రెస్ నేతలను నిలదీశారు.

గతంలో పదిసార్లు కాంగ్రెస్ హయాంలోనే..

1952 నుంచి 2025 వరకు దేశంలో 12 సార్లు సర్ ప్రక్రియ చేపట్టగా.. అందులో పదిసార్లు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే జరిగిందని బండి సంజయ్ గుర్తుచేశారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ పాలనలోనూ ఈ ప్రక్రియ అమలైందన్నారు. అప్పుడు అభ్యంతరం చెప్పని కాంగ్రెస్.. ఇప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తోందని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిస్తే ఈసీ పనితీరు బాగుందని, ఓడిపోతే ఈవీఎంలు, ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలోనూ ఓటర్ల జాబితాలో భారీగా అవకతవకలు ఉన్నాయని బండి సంజయ్ ఆరోపించారు. 2004 నుంచి ఇప్పటివరకు 18.07 లక్షల మంది మరణించారని, మరో 6.70 లక్షల ఓట్లు పేరు, ఊరు వివరాలు లేని డూప్లికేట్ నమోదులుగా ఉన్నాయని చెప్పారు. పాతబస్తీ, మహేశ్వరం నియోజకవర్గాల్లో విదేశాల నుంచి అక్రమంగా వలస వచ్చిన వారి పేర్లతోనూ వేల సంఖ్యలో ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. ఇలాంటి పేర్లను తొలగించడాన్ని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకుంటోందని ప్రశ్నించారు.

సిక్కులకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి

కాంగ్రెస్ పార్టీ ముందుగా సిక్కులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. 1984లో కాంగ్రెస్ పాలనలో జరిగిన సిక్కుల ఊచకోత ఘటనను ప్రస్తావిస్తూ.. ఆ విషాదంపై దేశం చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు రాష్ట్రంలో రైతులు పంటలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. సైనికుల త్యాగాలను అవమానించడం, మీడియా, సుప్రీంకోర్టు వంటి వ్యవస్థలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రజాస్వామ్య సంస్థలపై విశ్వాసాన్ని దెబ్బతీస్తోందని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో పేరు తొలగింపు మాత్రాన ఓటు హక్కు శాశ్వతంగా పోదని, అవసరమైన ఆధారాలు సమర్పించి తిరిగి నమోదు చేసుకునే అవకాశం ఉందని బండి సంజయ్ తెలిపారు. నిజంగానే 13 కోట్ల ఓట్లు తొలగించారని కాంగ్రెస్ భావిస్తే.. సంబంధిత ఓటర్ల వివరాలు, ఆధారాలు బయటపెట్టాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, బీజేపీ నేతలు బండారి శాంతికుమార్, ప్రకాశ్ రెడ్డి, ఎన్వీ సుభాష్, జె. సంగప్ప, సునీత పాల్గొన్నారు.

కేసీఆర్ అంటే నమ్మకం.. రేవంత్ అంటే అమ్మకం

హైదరాబాద్, అక్టోబర్ 31 (సింగిడి)

వంటంతా మేమొండితే.. ఆఖరికి గంటే తింపి నేనే వండినా అని రేవంత్ గప్పాలు కొడుతున్నాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. ఇది ఓట్ చోరీ కాదని.. పక్కా క్రెడిట్ చోరీయేనన్నారు. అబద్ధాలకు ఆస్కార్ అవార్డు ఉంటే అది రేవంత్‌కే వస్తుందని ఎద్దేవా చేశారు. తీర్పు కాపీ రాకముందే మియాపూర్ భూములమ్మాలని కలెక్టర్‌ను పరుగులు పెట్టిస్తున్నారని మండిపడ్డారు. మరి ఎవరి దగ్గర అడ్వాన్సులు తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే నమ్మకమని.. రేవంత్ రెడ్డి అంటే అమ్మకమని నొక్కి చెప్పారు.

కాంగ్రెస్ ఓడిపోయిన భూమిని గెలిపించింది మేమే..

మంచిరేవుల గ్రేహౌండ్స్ భూమి కేసు 2010లో కాంగ్రెస్ హయాంలో ఓడిపోయింది. నాడు ఏజీని కోర్టుకు పంపకుండా చిన్న జీపీని పంపి ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా తీర్పు తెచ్చారు. 2017, మే 19న కేసీఆర్ ఆదేశాలతో దేశంలోని అత్యుత్తమ న్యాయవాదులను నియమించాం. 2021, డిసెంబర్ 31న హైకోర్టు డివిజన్ బెంచ్‌లో బీఆర్ఎస్ విజయం సాధించింది. 2023, ఆగస్టు 1న సుప్రీంకోర్టులో 142 ఎకరాలు ప్రభుత్వానివేనని తుది తీర్పు వచ్చినప్పుడు ఉన్నది కేసీఆర్ ప్రభుత్వమే. కాంగ్రెస్ ఓడిపోయిన భూమిని గెలిపించింది మేము, నిందలు మాత్రం మాపైనే.

30 ఏళ్ల గ్రేహౌండ్స్ ప్రహరీ గోడను రాత్రికి రాత్రే కూల్చేశారు. రెండు రోజుల్లో లోపలికి కొత్త గోడ కట్టారు. టెండర్ ఎవరిచ్చారు? 10 ఎకరాల 10 గుంటల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు పదిలేశారు. గండిపేట ఎస్ఆర్ఓలో డాక్యుమెంట్ నం. 8886/2026 జీరో వాల్యూ రిజిస్ట్రేషన్. మార్కెట్ విలువ రూ. 45.39 కోట్లు, కన్సిడరేషన్ వాల్యూ సున్నా. 7.5 శాతం రిజిస్ట్రేషన్ ఫీజులో ఒక్క రూపాయి కూడా కట్టలేదు. డ్రీమ్ వ్యాలీ సంతోష్ రెడ్డి పేరు మీద రిజిస్ట్రేషన్, వెంటనే మరో 20 రిజిస్ట్రేషన్లు. ఎకరం రూ.100 కోట్లు పలికే చోట రూ.1,000 కోట్ల ప్రభుత్వ ఆస్తి కొల్లగొట్టారు. అబద్ధానికి అంగీ లాగు తొడిగితే అచ్చం రేవంత్ రెడ్డి లెక్కనే ఉంటది.



ఇప్పటికీ ఆ పేరు మీదే ఉంది

భూభారతిలో ఈ రోజుకూ ఆ భూమి గ్రేహౌండ్స్ పోలీస్ డిపార్ట్‌మెంట్ పేరు మీదే ఉంది. ముఖ్యమంత్రి కనుసన్నల్లో కాకపోతే గ్రేహౌండ్స్ గోడ కూల్చే దమ్ము ఎవరికుంటుంది? ఫైరింగ్ రేంజ్ కోసం సేకరించిన మరో 10 ఎకరాల నోటిఫికేషన్ రద్దు అప్పీల్‌కు వెళ్లలేదు. జడ్జి పేరా 134లో కొత్త నోటిఫికేషన్ ఇవ్వొచ్చని రాసినా మూడు నెలలుగా కదలిక లేదు. మంచిరేవులలో మొత్తంగా రూ.2,000 కోట్ల కుంభకోణం. గోల్డ్‌స్టోన్ ప్రసాద్ సోదరుడిని జైలుకు పంపింది బీఆర్ఎస్ ప్రభుత్వమే.

రిజిస్ట్రేషన్ చేసిన ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లను అదేరోజు కేసీఆర్ సస్పెండ్ చేశారు. 2016, జూన్ 1న జీవో 45తో జాగీర్ అబాలిషన్ యాక్ట్‌కు చట్టబద్ధత కల్పించాం. మియాపూర్ కేసు సుప్రీంకోర్టులో 192 సార్లు విచారణకు వచ్చింది. అందులో 86 సార్లు వాదించింది బీఆర్ఎస్ నియమించిన వైద్యనాథన్ గారే. కాంగ్రెస్ వచ్చాక జరిగింది కేవలం 11 విచారణలు మాత్రమే. మియాపూర్ తీర్పుకు పునాది 2023లో మేం గెలిచిన ట్రినిటీ తీర్పులోని పేరా 93.

ఆ ముఠాలో రేవంత్ భాగస్వామి కాదా?

భూపాలపల్లి అటవీ భూముల కేసును టీడీపీ, కాంగ్రెస్ 20 ఏళ్లు పట్టించుకోలేదు. 2021లో అక్రమార్కులను అరెస్టు చేసి జైలుకు పంపింది కేసీఆర్ ప్రభుత్వమే. భూమి కట్టబెట్టే ఉద్దేశమే ఉంటే వాళ్లను ఎందుకు అరెస్టు చేస్తాం? SLP 6937/2021 దాఖలు చేసి మూడేళ్లు పోరాడింది బీఆర్ఎస్. 2024, ఏప్రిల్ 18న తీర్పు అధికారంలోకి వచ్చి మూడు నెలలకే రేవంత్ గెలిచాడా? ఐఎంజీ బిల్డీరావుకు ఎకరం రూ.50 వేలకు 850 ఎకరాలు కట్టబెట్టింది చంద్రబాబే. అనాడు ఆ టీడీపీ ముఠాలో రేవంత్ రెడ్డి భాగస్వామి కాదా? ఐఎంజీ కేసులో 9 ఏళ్లు పోరాడింది బీఆర్ఎస్, తీర్పు వచ్చింది 2024, మార్చి 7న. అప్పటికి రాష్ట్రంలో న్యాయశాఖ మంత్రి ఎవరో కూడా తెలియదు.

దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించు

కంచ గచ్చిబౌలిలో చెట్లు నరికి జింకలను ఆగం చేసినందుకు సుప్రీంకోర్టు మొట్టికాయలు పడ్డాయి. 400 ఎకరాల యూనివర్సిటీ భూమిని బాంబే స్టాక్ ఎక్స్చేంజ్‌లో కుదువపెట్టారు. రూ.10 వేల కోట్ల అప్పు కోసం ముంబై బ్రోకర్‌కు రూ.400 కోట్ల కమిషన్ ఇచ్చిండు. దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించు రేవంత్ రెడ్డి అని హరీశ్ రావు సవాల్ విసిరారు.

ఏపీలో నేడే మున్సిపల్ ఎన్నికల పోలింగ్

పోలింగ్ కేంద్రాలను హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్, నార్మల్‌గా వర్గీకరించారు. హైపర్ సెన్సిటివ్ కేంద్రాల్లో 1+4 (ఒక అధికారి, నలుగురు సిబ్బంది), సెన్సిటివ్ కేంద్రాల్లో 1+3 పద్ధతిలో భద్రత కల్పిస్తున్నారు.

బ్యాలెట్ బాక్సుల తరలింపు, భద్రత కోసం 1,543 రూట్ మొబైల్స్‌ను ఏర్పాటు చేశారు. వీటితో పాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తక్షణమే స్పందించేందుకు డీఎస్పీ, అదనపు ఎస్పీల ఆధ్వర్యంలో స్టైకింగ్ ఫోర్సులు, స్పెషల్ స్టైకింగ్ ఫోర్సులను అందుబాటులో ఉంచారు. హత్నూడు వంటి సమస్యాత్మక ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ఏపీ స్పెషల్ పోలీస్‌కు చెందిన 130 ప్లటూన్లను మోహరించారు. డీజీపీ కార్యాలయం నుంచి పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, క్విక్ రియాక్షన్ బృందాలు కూడా సిద్ధంగా ఉన్నాయని పునేఠా వివరించారు.

సుప్రీం ఆదేశాలతో సంపూర్ణ నిఘా

ఎన్నికల ప్రక్రియపై పూర్తిస్థాయిలో నిఘా ఉంచాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేస్తున్నామని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇప్పటికే 6,600 పోలింగ్ లొకేషన్లలో 12,000 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 5,500 సమస్యాత్మక (సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్, క్రిటికల్) కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించారు. కెమెరాలు లేని చోట్ల వీడియోగ్రఫీ, అది కూడా సాధ్యం కాని మారుమూల ప్రాంతాల్లో ల్యాప్‌టాప్‌ల ద్వారా వెబ్‌కాస్టింగ్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ కేంద్రం లోపల, బయట జరిగే ప్రతి కదలికను రికార్డు చేస్తామని అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాలు చివరి నిమిషంలో వచ్చినా, సాధ్యమైనంత వరకు అన్ని కేంద్రాలను నిఘా పరిధిలోకి తెచ్చేందుకు కట్టుబడి ఉన్నామని పునేఠా పేర్కొన్నారు.



బరిలో 9,642 మంది అభ్యర్థులు.. 75 వేల సిబ్బంది

రాష్ట్రంలోని 13 కార్పొరేషన్లు, 70 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతున్నాయి. కార్పొరేషన్ మేయర్/చైర్‌పర్సన్ పదవులకు 153 మంది, మున్సిపల్ చైర్‌పర్సన్ పదవులకు 367 మంది పోటీలో ఉన్నారు. కార్పొరేషన్లలోని 922 వార్డులకు 3,773 మంది, మున్సిపాలిటీల్లోని 2,382 వార్డులకు 6,669 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మొత్తం మీద వార్డు పదవుల కోసం 9,642 మంది పోటీ పడుతున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు దాదాపు 75 వేల మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. పోలింగ్ సిబ్బంది ఇప్పటికే డిస్పాచ్ కేంద్రాల నుంచి తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బయలుదేరారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం వివరాలను మీడియాకు వెల్లడిస్తామని ఎస్ఈసీ తెలిపింది.

ప్రశాంత వాతావరణానికి సహకరించండి

పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచాల్సిన అవసరం ఉందని ఎస్ఈసీ అనిల్ పునేఠా అభిప్రాయపడ్డారు. ఓటర్లలో చైతన్యం పెంచేందుకు మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించామన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని ఆయన కోరారు.

కాగా, రాష్ట్రంలోని 8 మున్సిపాలిటీలు (పిడుగురాళ్ల, గుడిజాల, దాచేపల్లి, దార్సి, పలమనేరు, ప్రొద్దుటూరు, రాయచోటి, కమలాపురం) ఏకగ్రీవం అయినందున అక్కడ ఎన్నికలు జరగడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎక్కువ కాలం అమల్లో ఉంటే అభివృద్ధి పనులు కుంటుపడతాయని, అందుకే ఈ ప్రక్రియను త్వరగా ముగించడం అందరికీ శ్రేయస్కరమని పునేఠా పేర్కొన్నారు.

సభల సమరభేరి



మొదటి పేజీ తరువాయి..

వంటి రాజ్యాంగ సంస్థలపై కాంగ్రెస్ అనవసర ఆరోపణలు చేస్తోందని ఎదురుదాడికి దిగుతున్నారు. దీంతో ఓటర్ల జాబితా సవరణ అంశం రెండు పార్టీల మధ్య రాజకీయ పోరుగా మారింది.

తొలగింపులపై భిన్న వాదనలు

ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్ల పేర్ల తొలగింపుపై కాంగ్రెస్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తోంది. మరోవైపు బీజేపీ మాత్రం అనర్హుల పేర్ల తొలగింపు, ఓటర్ల వివరాల సవరణ అవసరమని వాదిస్తోంది. తొలగింపుల సంఖ్య, వాటి వెనుక కారణాలపై ఇరు పక్షాల మధ్య భిన్నమైన లెక్కలు, వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణపై పారదర్శకత, అర్హులైన ఓటర్ల హక్కుల పరిరక్షణ ప్రధాన చర్చగా మారాయి.

తెలంగాణలోనూ రాజకీయ వేడి

జాతీయ స్థాయిలో సాగుతున్న ఈ పోరు తెలంగాణలోనూ ప్రభావం చూపుతోంది. ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ స్థానికంగా నిరసనలు చేపడుతోంది. మరోవైపు రాష్ట్ర బీజేపీ నవంబర్ 2న హైదరాబాద్‌లో మహా పాదయాత్ర నిర్వహించనుంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ యాత్ర బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి మొజంజాహీ మార్కెట్ చౌరస్తా వరకు సాగనుంది. అనంతరం అమిత్ షా సభలో ప్రసంగించనున్నారు.

ఆరు గ్యారంటీలపైనా ప్రశ్నలు

ఓటర్ల జాబితా అంశంతో పాటు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను కూడా బీజేపీ లక్ష్యంగా చేసుకుంటోంది. ఆరు గ్యారంటీల అమలు, ప్రభుత్వ హామీలపై ప్రశ్నలు సంధిస్తోంది. కాంగ్రెస్ మాత్రం ఓటర్ల హక్కుల పరిరక్షణే తమ పోరాట లక్ష్యమని చెబుతోంది. ఇలా ఒకవైపు ఓటర్ల జాబితా సవరణపై ఆరోపణలు, ప్రత్యారోపణలు.. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ హామీల అమలుపై విమర్శలు సాగుతున్నాయి.

నవంబర్ 1న కాంగ్రెస్ సభ.. నవంబర్ 2న బీజేపీ పాదయాత్ర.. ఈ రెండు కార్యక్రమాలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఓటు హక్కు, ఎస్ఐఆర్ అంశాలపై ప్రజలకు తమ వాదన వినిపించేందుకు ఇరు పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఈ ప్రచారంలో ఏ పార్టీ ఏ అంశాన్ని ప్రధానంగా ముందుకు తెస్తుంది? ప్రజల ముందుకు ఎలాంటి ఆధారాలు, వివరాలు ఉంచుతుంది? అన్నది ఆసక్తికరంగా మారింది.



తెలంగాణకు నాలుగు రోజుల వర్ష సూచన

వాతావరణ శాఖ నివేదిక ప్రకారం, అల్పపీడనం వాయుగుండంగా బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతోంది. దీని ప్రభావంతో ఈరోజు సాయంత్రం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలతో పాటు యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు పడతాయని అంచనా వేసింది. ముఖ్యంగా నవంబర్ 2, 3 తేదీల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. నవంబర్ 2న ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో, నవంబర్ 3న నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడతాయని పేర్కొంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు మెరుపుల సమయంలో సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని అధికారులు సూచించారు.



యలహంక ప్యాలెస్ నా బిడ్డల హక్కు!

తన ఇల్లే పెళ్లివేదిక కావాలన్న బిడ్డ ఆకాంక్షను నెరవేర్చలేకపోయామని తాము బాధపడుతున్నామని షర్మిల ఆవేదన వ్యక్తంచేశారు. నా కుమార్తె అంజలి వివాహం వివాదం లేకుండా జరిపించాల్సిన బాధ్యత నాపై ఉన్నదని అన్నారు. వివాదం దృష్ట్యా యలహంక ఇంట్లో కాకుండా వేరేచోట నా కుమార్తె వివాహం చేయాలని నిర్ణయించామని చెప్పారు. నాది కాని దాని కోసం ఆశపడే నీచత్వం తనది కాదని అన్నారు. జగన్ సీఎం అయ్యేవరకు యలహంక ప్రాపర్టీ ఉమ్మడిగా ఉందని, ఆస్తుల పంపకాల్లో యలహంక వందశాతం తనకు, తన పిల్లల భాగానికి వచ్చిందనేది దేవుడి సాక్షిగా నిజమని షర్మిల ఎక్స్‌లో పోస్టు చేశారు.

రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోంది

అమరావతి, అక్టోబర్ 31 (సింగిడి)

ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, రాష్ట్రంలో 'జంగిల్ రాజ్' నడుస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాప్తాడులో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన కిరాతక దాడి ఘటన, టీడీపీ కూటమి పాలనలో నెలకొన్న అరాచక పరిస్థితులకు అద్దం పడుతోందని ఆయన అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. "రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, తరగతి గదిలోనే ఒక విద్యార్థినిపై రంపంతో జరిగిన కిరాతక దాడి.. టీడీపీ కూటమి పాలనలో శాంతిభద్రతలు ఎంతగా విఫలమయ్యాయో స్పష్టం చేస్తోంది. ఒక ప్రభుత్వ పాఠశాలలోకి దుండగుడు స్వేచ్ఛగా ఎలా ప్రవేశించి, ఒక బాలికపై ఇంత దారుణంగా దాడి చేయగలిగాడు? విద్యాసంస్థల్లో కూడా పిల్లలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది" అని జగన్ పేర్కొన్నారు. బాధితురాలిని కాపాడే ప్రయత్నంలో మరో విద్యార్థిని కూడా గాయపడటం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పాలనను పక్కనపెట్టి, రాజకీయ కక్ష సాధింపులు, 'రెడ్ బుక్' పాలనకే ప్రాధాన్యం ఇస్తోందని, దీనివల్లే నేరస్థులు చట్టమంటే భయం లేకుండా రెచ్చిపోతున్నారని జగన్ ఆరోపించారు. గాయపడిన విద్యార్థినులకు తక్షణమే అత్యుత్తమ వైద్యం అందించాలని, వారి కుటుంబాలకు ప్రభుత్వం ధైర్యం చెప్పాలని డిమాండ్ చేశారు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి, పారదర్శక విచారణ ద్వారా కఠినంగా శిక్షించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో భద్రతా ప్రమాణాలపై తక్షణమే సమీక్ష జరపాలని, ఈ ఘటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేశ్ పూర్తి బాధ్యత వహించాలని జగన్ అన్నారు.

ఘటన వివరాలు, ప్రభుత్వ స్పందన

రాప్తాడులోని ఓ పాఠశాలలో శనివారం ఓ దుండగుడు తరగతి గదిలోకి ప్రవేశించి పదో తరగతి విద్యార్థినిపై ఎల్రక్ట్రిక్ రంపంతో దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో విద్యార్థిని ముఖం, తల, గొంతు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. ఆమె కుడి చేయి దాదాపు తెగిపోయినట్లు సమాచారం. ఆమెను కాపాడబోయిన మరో విద్యార్థిని కూడా తీవ్రంగా గాయపడింది. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో, వారిని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు.

మరోవైపు, ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆమె కోలుకునే ప్రక్రియను స్వయంగా పర్యవేక్షిస్తున్నానని, అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని వైద్య బృందాన్ని ఆదేశించానని తెలిపారు. "ఈ ఘాతుకానికి పాల్పడిన మృగాడిని పట్టుకుని, చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చూడాలని పోలీసులను ఆదేశించాను" అని చంద్రబాబు స్పష్టం చేశారు. అనంతరం ఆయన బాధితురాలి తల్లితో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంట

రోడ్డుపై గుంత.. మురుగునీటితో దుర్గంధం..

అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం

చిన్నశివునూర్‌లో రహదారి దుస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





సిద్దిపేట ప్రతినిధి, అక్టోబర్ 31, (సింగిడి): చేగుంట మండలం చిన్నశివునూర్ గ్రామ శివారులో చేగుంట–గజ్వేల్ ప్రధాన రహదారిపై స్థానిక ఎల్లమ్మ దేవాలయం సమీపంలో ఏర్పడిన పెద్ద గుంతను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. రహదారిపై ఏర్పడిన గుంతలో పరిసర ఇళ్ల నుంచి వెలువడుతున్న మురుగునీరు చేరడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధభరితంగా మారింది. ప్రధాన రహదారిపై గుంత ఉండటంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.ఈ పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే రహదారి దుస్థితిని స్వయంగా పరిశీలించి, సమస్య పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యంవాహనాలు రాకపోకలు సాగించే ప్రధాన రహదారిపై ఇంత పెద్ద గుంత ఏర్పడినా సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. మురుగునీరు రోడ్డుపైకి చేరడం వల్ల స్థానికులు, ప్రయాణ °కులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలి గిస్తున్న ఈ సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రహదా రిపై గుంతను మరమ్మతు చేయడంతో పాటు మురుగు నీరు రోడ్డుపైకి చేరకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే సూచించారు...

45 గ్రామపంచాయతీలు.. ఒకే ఒక్క అంబులెన్స్!

గాంధారి మండలంలో అత్యవసర వైద్య సేవలకు తప్పని ఎదురుచూపులు.. ప్రజల ప్రాణాలతో చెలగాటమా?

కామారెడ్డి ప్రతినిధి ,అక్టోబర్ 31 (సింగిడి)
గాంధారి: కామారెడ్డి జిల్లాలో విస్తీర్ణం, గ్రామాల సంఖ్య పరంగా పెద్ద మండలాల్లో ఒకటిగా పేరొందిన గాంధారి మండలంలో అత్యవసర వైద్య సేవలు ఆందోళన కలిగిస్తున్నాయి. మండలంలో ఏకంగా 45 గ్రామపంచాయతీలు ఉండగా, ఇన్ని గ్రామాలకు కలిపి కేవలం ఒకే ఒక్క అంబులెన్స్ అందుబాటులో ఉండటం గమనార్హం. నిత్యం ఏదో ఒక గ్రామంలో అనారోగ్య సమస్యలు, ప్రమాదాలు, గర్భిణుల అత్యవసర పరిస్థితులు ఎదురవుతున్న నేపథ్యంలో ఒకే అంబులెన్స్‌తో అన్ని గ్రామాలకు వైద్య సేవలు అందించడం ఎంతవరకు సాధ్యమనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

అత్యవసర సమయంలో అంబులెన్స్ కోసం ఎదురుచూపులేనా?
ఒక గ్రామంలో రోడ్డు ప్రమాదం జరిగిందనుకోండి.. మరో గ్రామంలో గర్భిణికి పురిటి నొప్పులు వచ్చాయనుకోండి.. ఇంకో గ్రామంలో వృద్ధుడు లేదా అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి పరిస్థితి విషమించిందను కోండి.. ఇలాంటి సమయాల్లో ఒకేసారి రెండు మూడు ప్రాంతాల నుంచి అంబులెన్స్ కోసం ఫోన్



వస్తే పరిస్థితి ఏమిటి? ఒక అంబులెన్స్ ఒకచోటికి వెళ్లినప్పుడు మరో గ్రామంలో అత్యవసర పరిస్థితి తలెత్తితే అక్కడి ప్రజల పరిస్థితి ఏంటి? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

పెద్ద మండలానికి సరిపడా వైద్య సదుపాయాలు ఏవీ?
గాంధారి మండలం పరిధిలోని 45 గ్రామపంచా యతీల ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందిం చాలంటే అంబులెన్స్‌ల సంఖ్య పెంచాల్సిన అవస రం ఎంతైనా ఉంది. మండలంలోని మారుమూల గ్రామాల నుంచి ప్రధాన ఆసుపత్రులకు రోగులను తరలించేందుకు సరైన రవాణా సౌకర్యం ఎంతో కీలకం. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాలు, ప్రసవాలు, గుండె సంబంధిత అత్యవసర పరిస్థితులు ఎదురైతే నిమిషాల ఆలస్యం కూడా ప్రాణాల మీదకు వచ్చే ప్రమాదం ఉంది.

అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి
ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్న పాలకులు, అధికారులు గాంధారి మండలంలోని అంబులెన్స్ కొరతపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కనీసం మరో రెండు అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామాల సంఖ్య, మండల విస్తీర్ణం, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అత్యవసర వైద్య సేవలను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. 45 గ్రామపంచాయతీలకు ఒకే అంబులెన్స్.. ఇది ప్రజారోగ్యానికి సరిపడే ఏర్పాటా? అత్యవసర సమయంలో అంబులెన్స్ అందకపోతే బాధ్యత ఎవరిది? ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గాంధారి మండలానికి అదనపు అంబులెన్స్‌లను కేటాయించి ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన

జిల్లా గ్రంథాలయ చైర్మన్ దరిపల్లి చంద్రం..సిద్దిపేట జిల్లాలో 42వ ఇందిరా గాంధీ వర్ధంతి..

సిద్దిపేట ప్రతినిధి, అక్టోబర్ 31, (సింగిడి): భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలను గుర్తు చేశా రు. దేశ సమగ్రత, సమైక్యత, అభివృద్ధి కోసం ఆమె చేసిన కృషి ఎనలేని దని పేర్కొన్నారు. దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ దేశ పాలనలో తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడా రు.ప్రజాసేవకు, దేశాభివృద్ధికి ఆమె చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదా యకమని అన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలను స్మరించుకుం టూ ఆమె చూపిన మార్గంలో ప్రజాసేవకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ కౌన్సిలర్ బుచ్చిరెడ్డి,



ఆంజనేయులు, షాబుద్దీన్, మంద పాండు, మార్క సతీష్, కోలన్ నరేష్, నిజాముద్దీన్, అనిల్, పుట్ల యేసు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు....

ఒంటర్పల్లిలో జలసిరి పనులపై అవగాహన కార్యక్రమం







కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 31 (సింగిడి): ఒంటర్పల్లి గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టాల్సిన జలసిరి పనులపై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ ఎంపీడీఓ, ఎంపీవో అధికారులు జలసిరి పనుల ప్రాముఖ్యత, వాటి అమలు విధానం, గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. గ్రామంలో నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటి సద్వినియోగం వంటి అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. జలసిరి పనులను సమర్థవంతంగా అమలు చేయడంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, సంబంధిత అధికారులు, గ్రామ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతే మన బలం– పోరాటమే మన మార్గం...

హక్కుల సాధనే మన లక్ష్యం...

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్

మిరుదొడ్డి మండల అధ్యక్షుడిగా అరేటీ నర్సింలు ఎన్నిక

సిద్దిపేట ప్రతినిధి, అక్టోబర్ 31 (సింగిడి): రజక జాతి సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధి కోసం, తరతరాలుగా వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్న రజక సమాజానికి న్యాయం జరిగేలా పోరాటాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలో మండల కమిటీల ఏర్పాటు కార్యక్రమాలు కొనసాగుతున్నాయని శనివారం రోజున మిరుదొడ్డి మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య అన్నారు. మండల అధ్యక్షుడు అరేటి నర్సింలు (మిరుదొడ్డి), గౌరవ అధ్యక్షులు దుబ్బరాజు స్వామి, ఉపాధ్యక్షులు ఏక్కలదేవి దివాకర్ (అందె), ఆక్కరాజు అశోక్ (చెప్యాల), ప్రధాన కార్యదర్శి తెల్లకుల శ్రీకాంత్ (అల్వాల), మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మరికంటి బాలకిషన్ (కొండాపూర్), కార్యదర్శి అక్కరాజు



ప్రవీణ్ (మల్లుపల్లి), సోషల్ మీడియా బాబు (అల్వాల), సహాయక కార్యదర్శిలు ఆక్కరాజు నర్సింలు, మరికంటి నవీన్ లు ఎన్నికయ్యారు.. రాష్ట్ర మరియు జిల్లా కమిటీల నాయకత్వం లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రజక కుల బంధు వులు యువత, మహిళ, పెద్దలు, ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో హాజరై రాష్ట్ర మహాసభ ను విజయవంతం చేయాలని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దిటి రాజు కోరారు .ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ మాట్లాడుతూ...రజక జాతి అభివృద్ధి కోసం, మన సామాజిక స్థితిగతుల్లో మార్పు తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని. ముఖ్యం గా రజకుకుల గొంతుకను బలంగా వినిపించాలని రజకులకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సముచిత అవకాశాలు కల్పించడంతో పాటు, రాజ్యాంగబద్ధమైన హక్కులు సాధించుకునే దిశగా ఐక్య పోరాటం కొనసాగించాలని కోరారు.కేవలం కమిటీలు ఏర్పాటు చేయడమే మన లక్ష్యం కాదు. ప్రతి గ్రామంలో రజకులను చైతన్యపరిచి, మన జాతి హక్కుల కోసం ఉద్యమించే నాయకత్వాన్ని తయారు చేయడమే మన ప్రధాన లక్ష్యం అని విజయ్ గణేష్ అన్నారు.

రజక జాతి మార్పు కోసం...
ఎస్సీ సాధన అంశం కోసం...
మన హక్కుల పరిరక్షణ కోసం. మన భవిష్యత్ తరాల ఉజ్వల భవిష్యత్తు కోసం. పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల సత్య స్వామి, చిన్నకోడూరు మండల అధ్యక్షుడు జంగపల్లి రాజమల్లు, మరియు మండల రజకులు పాల్గొన్నారు....

మాజీ ప్రధాని ఇందిరమ్మ ఆశయాలు మరువలేనివి

జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలూరి కమలాకర్

సిద్దిపేట ప్రతినిధి, అక్టోబర్ 31, (సింగిడి): అక్బర్ పేట–భూంపల్లి మండల కేంద్రంలో ఇందిరా గాంధీ వర్ధంతి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ 42వ వర్ధంతి సంద ర్భంగా ఘనంగా నివాళు లర్పించారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏలూరి కమలా కర్ మాట్లా డుతూ. భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి ఉక్కు మహిళ భారతరత్న ఇందిరా గాంధీ 42వ జయంతి సందర్భంగా



మండల కేంద్రంలో కాంగ్రెస్ కుటుంబ సభ్యులతో ఘన నివాళులర్పించడం జరిగింది. ఇందిరా గాంధీ దేశం కోసం నూతన సంస్కరణలకు ఆధ్వనం పోసిన మహిళగా ఆధునిక భారతనిర్మాణానికి పునాదులు వేసిన ఉక్కు మహిళ గా పేదరిక నిర్మూలన కు పెద్ద పిటా వేసిన ధైర్య శాలిగా గుర్తింపు పొందారు. ఇందిరాగాంధీ అనే పేరు స్ఫూర్తిదాయకం ఆమె ఆశయాలను ఆలోచనలను కొనసాగిస్తూ ఆమె దేశం కోసం మన ప్రజా సేవలో ఉంటూ దేశ సేవలోనే ప్రాణాలు అర్థించారు అన్నారు. కార్యక్రమంలోని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎల్లన్న సురేందర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు తిప్పనబోయిన పూన్నవ, మరియు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు...

మిర్చి, క్యాప్సికం సాగుతో అధిక లాభాలు – రైతుకు కలెక్టర్ ప్రశంసలు

కూరగాయల సాగుతో తక్కువ పెట్టుబడికి అధిక ఆదాయం పొందవచ్చని తెలిపిన రైతు

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 31 (సింగిడి): జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ గారు కోమిరెడ్డి అంజయ్య గారు సాగు చేస్తున్న మిర్చి మరియు క్యాప్సికం తోటలను సందర్శించి, పంటల సాగు విధానం, దిగుబడి, మార్కెటింగ్, రైతుకు వస్తున్న ఆదాయం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతు కోమిరెడ్డి అంజయ్య మాట్లాడుతూ, తాను గత మూడు సంవత్సరా లుగా క్యాప్సికం పంటను సాగు చేస్తున్నానని తెలిపారు. ఒక ఎకరా విస్తీర్ణంలో క్యాప్సికం సాగు చేసి సుమారు 30 టన్నుల దిగుబడిని సాధించినట్లు వెల్లడించారు. పండించిన పంటను టన్నుకు రూ. 40,000 చొప్పున విక్రయించగా, మొత్తం రూ. 12 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. సాగు ఖర్చులు, ఇతర వ్యయాలు పోను సుమారు రూ. 10 లక్షల వరకు నికర ఆదాయం పొందినట్లు సంతోషం వ్యక్తం చేశారు.సంప్రదాయ వరి సాగుతో పోలిస్తే



కూరగాయల సాగు ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని, ముఖ్యంగా క్యాప్సికం వంటి ఉద్యాన పంటలను శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయడం వల్ల మంచి దిగుబడితో పాటు మెరుగైన లాభాలు పొందవచ్చని రైతు తన అను భవాన్ని వివరించారు. గత మూడు సంవత్సరా లుగా క్యాప్సికం సాగు ద్వారా మంచి ఫలితాలు సాధిస్తున్నానని, ఇతర రైతులు కూడా పంటల



మార్పిడి విధానాన్ని అనుసరిస్తూ కూరగాయల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ రైతుతో మాట్లాడి, ఉద్యాన పంటల సాగులో అనుసరిస్తున్న పద్ధతులు, పంటల యాజమా న్యం, దిగుబడి వివరాలను తెలుసుకున్నారు. సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించడం

ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవచ్చని పేర్కొన్నారు. మార్కెట్ డిమాం డ్‌కు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకొ ని, ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించాలని రైతులకు సూచించారు.రైతులు తమకున్న భూమి, నీటి వనరులు, మార్కెట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించుకోవాలని, వ్యవసాయ మరియు ఉద్యాన శాఖల అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి జిల్లా ఉద్యాన , పట్టుపరిశ్రమ శాఖ అధికారి జ్యోతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి , ఉద్యాన శాఖ అధికారి సుమన్, ఉద్యాన విస్తరణ అధికారి బాపురెడ్డి , ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి.

సిద్దిపేట పై కక్ష సాధింపు చర్యలు రేవంత్ రెడ్డి మానుకోవాలి

రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ దేవి రవీందర్



సిద్దిపేట ప్రతినిధి, అక్టోబర్ 31, (సింగిడి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ దేవి రవీందర్ మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరువు మండలాల ప్రకటనలో సిద్దిపేట జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మంత్రులు నియోజకవర్గాలలో కరువు మండలాల ఎక్కువగా ప్రకటించుకుని మిగతా నియోజకవర్గ మండలాలను పట్టించుకోలేదు మంత్రుల మండలాల లో మాత్రమే కరువు ఉందా మిగతా నియోజకవర్గాలలో కరువు లేదా ఏ ప్రాతిపాదికన కరువు మండ లాలను ప్రకటించారో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు వర్షాభావం లేక అరకొర కరెంటుతో రాష్ట్ర ప్రభుత్వం కరెంటు సరిగా ఇవ్వక రైతులు వేసిన పంటలు నామమాత్ర పంటలు లతో రైతులు అల్లా డుతున్నారు. అయినా కూడా సిద్దిపేట జిల్లాకు అన్యాయం చేసే విధంగా కొన్ని మండలాలనే ప్రకటించి మిగతా మండలాలను గాలికి వదిలేశారు వర్షాలు లేక ప్రభుత్వం సరిగా కరెంటు ఇవ్వక వేసిన కొద్దిపాటి పంట పంట చేతికొచ్చి వరి కోతలు కోస్తున్నప్పటికీ ఇప్పటివరకు గ్రామాలలో వడ్ల కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారుల కమ్మి నష్టపోతున్నారు. గ్రామాలలో వెంటనే వడ్ల కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసి పండిన కొద్దిపాటి పంట నైనా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని అన్నారు ప్రభుత్వం సిద్దిపేట జిల్లా పై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కరువు మండలాల ప్రకటనలో తీవ్ర అన్యాయం చేశారు. వెంటనే సిద్దిపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రక టించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ అశోక్, రాయవరం సర్పంచ్ రమేష్ గౌడ్, నెంటూర్ సర్పంచ్ నాగరాజు, ధర్మారెడ్డి పల్లి సర్పంచ్ శ్రీని వాస్,మాజీ సర్పంచ్ గణేష్,బిఆర్ఎస్‌నాయకులు శ్రీశైలం గాలింక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

దేశ సమైక్యత, సమగ్రతకు

ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 31 (సింగిడి): కామారెడ్డి: దేశ సమైక్యత, సమగ్రత, ఐకమత్యాన్ని కాపాడేం దుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనం గా నివాళు లర్పించారు. దేశంలోని సంస్థా నా లను ఏకతాటిపైకి తీసుకువచ్చి భారతదేశ ఐక్యతకు విశేష కృషి చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవం గా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. దేశానికి దిశానిర్దేశం చేసిన ఆయన సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని కలెక్టర్ అన్నారు. దేశ అంతర్గత భద్రతను మరింత పటిష్టం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించా లని పిలుపునిచ్చారు. అనంతరం దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడేందుకు అంకితభా వంతో పనిచేస్తామని, దేశ అంతర్గత భద్రతను బలోపేతం చేయడానికి స్వీయ తోడ్పాటు అంది స్తామని అధికారులు, ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ రాష్ట్రీయ ఏక్తా దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా రెవెన్యూ అధికారి పాండు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



బాలల రక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

– సురక్షిత్ బచ్పన్ అభియాన్ బాలలపై లైంగిక నేరాల నిరోధానికి పాఠశాలల్లో అవగాహన కార్యక్రమం ప్రారంభం

– పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి,

– సిరిసిల్ల .పి.లక్ష్మణాచారి

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 31(సింగిడి): బాలల రక్షణ బాలలపై లైంగిక నేరాలను నిరోధిం చడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల .పి.లక్ష్మణాచారి అన్నారు.



శనివారం రోజున జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెహ్రూ నగర్ లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు .పి.నీరజ సూచనలతో బాలల హక్కులపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా "సురక్షిత్ బచ్పన్ అభియాన్" పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న పాఠశాల స్థాయి అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సంద ర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ పిల్లలకు తమ హక్కుల గురించి, మంచి స్పర్శ--చెడు స్పర్శ గురించి, అపరిచితులు లేదా తెలిసిన వ్యక్తుల నుంచి ఎదురయ్యే ప్రమా దాల గురించి వయస్సుకు తగిన రీతిలో అవగాహన కల్పించడం ఎంతో అవసం°మని తెలిపారు. పోక్సో చట్టంలోని నిబంధనలపై విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అవగా హన కలిగి ఉండాలని సూచించారు.పాఠశాలలు విద్యాబోధనకు మాత్రమే పరిమితం కాకుండా, పిల్లల భద్రతకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాగ్య రేఖ, జిల్లా బాలల సంరక్షణ అధికారి కవిత, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవా దులు పెంట శ్రీనివాస్, ఆడెపు వేణు, కళ్యాణి, ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో మేయర్ ప్రత్యేక పూజలు

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు

కరీంనగర్, అక్టోబర్31(సింగిడి): నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శనివారం మార్కెట్ సమీపంలోని శ్రీ వేంకటేశ్వ ర్ స్వామి ఆలయాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. ఆలయ పరిసరాల్లో నెలకొన్న మురు గునీటి సమస్యను స్వయంగా పరిశీ లించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని వేద పండి తుల మం త్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది మేయ ర్‌ను సత్కరించగా, వేద పండితులు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదా లు అందజేశారు.ఆలయానికి సంబంధించిన నీరు రోడ్డుపైకి రాకుండా నేరుగా మురుగునీటి కాలువ లోకి వెళ్లేలా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను మేయర్ ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా పారిశుధ్యం, మురుగునీటి వ్యవస్థను మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, ఆలయ కార్యనిర్వహణాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎడిటోరియల్

Editorial

రోగి మరణిస్తే ఆసుపత్రి బిల్లుల మాఫీ సాధ్యమేనా?

సామాజిక మాధ్యమాల్లో చర్చకు దారితీసిన ఓ పోస్టర్.. రోగుల కుటుంబాల ఆర్థిక భారం, ఆసుపత్రుల బాధ్యతలపై కొత్త చర్చ ప్రత్యేక కథనం

ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రిలో చేరిన వ్యక్తి కోలుకొని ఇంటికి తిరిగి రావాలని ప్రతి కుటుంబం ఆశిస్తుంది. ఇందుకోసం తమ ఆర్థిక స్థోమతకు మించి ఖర్చు చేయడానికి కూడా వెనుకాడదు. అయితే అన్ని సందర్భాల్లో వైద్యం ఫలితాన్నివ్వదు. రోగి మరణిస్తే ఆ కుటుంబం ఎదుర్కొనే మానసిక వేదన వర్ణనాతీతం. ఇలాంటి సమయంలో చికిత్సకు సంబంధించిన ఆసుపత్రి బిల్లులు కూడా కుటుంబంపై అదనపు ఆర్థిక భారంగా మారుతున్నాయి.

ఈ నేపథ్యంలో రోగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినప్పుడు బిల్లులను మాఫీ చేయాలనే సందేశంతో రూపొందించిన ఓ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలోకి వచ్చింది. ఈ సందేశం ఆసుపత్రుల బాధ్యత, వైద్య సేవల్లో మానవీయ దృక్పథం, రోగుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులపై చర్చకు అవకాశం కల్పిస్తోంది.



కుటుంబాల ఆవేదనను గుర్తించాల్సిన అవసరం

మధ్యతరగతి, పేద కుటుంబాలకు తీవ్రమైన అనారోగ్యం ఆర్థికంగా పెద్ద సవాలుగా మారుతోంది. అత్యవసర చికిత్స కోసం అప్పులు చేయడం, ఆస్తులు విక్రయించడం, బంగారం తాకట్టు పెట్టడం వంటి పరిస్థితులు ఎదురవుతున్నాయి. అయినప్పటికీ రోగి ప్రాణాలు నిలవకపోతే కుటుంబానికి విషాదంతో పాటు అప్పుల భారం కూడా మిగులుతుంది. అలాంటి కుటుంబాల పరిస్థితిని ఆసుపత్రుల యాజమాన్యాలు మానవీయ కోణంలో పరిశీలించి, సాధ్యమైన మేరకు బిల్లుల్లో రాయితీలు కల్పించడం అభినందనీయమైన చర్య అవుతుంది.

వైద్యుల సేవలను కూడా గుర్తించాలి

మరోవైపు ప్రతి రోగిని కాపాడేందుకు వైద్యులు తమ పరిజ్ఞానం, అనుభవం మేరకు ప్రయత్నిస్తారు. ఆధునిక వైద్యంలో కూడా కొన్ని వ్యాధులు, అత్యవసర పరిస్థితులు చికిత్సకు లొంగకపోవచ్చు. రోగి మరణించిన ప్రతిసారీ వైద్యుల నిర్లక్ష్యమే కారణమని భావించడం సరికాదు.

ఆసుపత్రుల్లో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సేవలతో పాటు మందులు, వైద్య పరికరాలు, ఇతర నిర్వహణ ఖర్చులు కూడా ఉంటాయి. అందువల్ల రోగి మరణించిన ప్రతిసారీ మొత్తం బిల్లును తప్పనిసరిగా మాఫీ చేయాలనే విధానం అమలులోకి తేవడం ఆచరణాత్మకంగా సాధ్యమా అనే అంశాన్ని కూడా పరిశీలించాలి.

సమతుల్య విధానం అవసరం

రోగి మరణించిన సందర్భాల్లో కుటుంబ ఆర్థిక పరిస్థితి, చికిత్సకు అయిన వాస్తవ ఖర్చు, ఆరోగ్య బీమా సదుపాయాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని బిల్లుల్లో రాయితీ కల్పించే విధానాన్ని రూపొందించవచ్చు. పేద కుటుంబాలకు ప్రత్యేక సహాయం, అత్యవసర వైద్యానికి ఆర్థిక భరోసా, ఆసుపత్రి బిల్లుల్లో పారదర్శకత వంటి చర్యలు ఉపయుక్తంగా ఉంటాయి.

ఈ విషయంలో ప్రభుత్వాలు, వైద్య సంఘాలు, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు కలిసి చర్చించి ఆచరణ సాధ్యమైన మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉంది.

మానవత్వం, వైద్య సేవలు రెండూ ముఖ్యమే!

సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న ఈ పోస్టర్ ఒక ప్రతిపాదన మాత్రమే. ఇది ప్రభుత్వ అధికారిక నిర్ణయం లేదా దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న నిబంధన కాదు. అయినప్పటికీ ఇందులో లేవనెత్తిన అంశం మాత్రం విస్మరించదగినది కాదు. రోగి ప్రాణాలను కాపాడేందుకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలి. చికిత్స ఫలించని దురదృష్టకర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించేందుకు మానవీయ విధానాలు ఉండాలి. వైద్యుల సేవలకు గౌరవం, ఆసుపత్రుల నిర్వహణకు న్యాయం, రోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా.. ఈ మూడింటి మధ్య సమతుల్యత సాధించినప్పుడే ఆరోగ్య వ్యవస్థపై ప్రజలకు మరింత విశ్వాసం పెరుగుతుంది

-రవీందర్,
కామారెడ్డి జర్నలిస్ట్

నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియ లో
విలీనం చేసిన ఘనుడు ఉక్కుమనిషి 'సర్దార్'

సర్దార్ వల్లభభాయ్ పటేల్ పేరు విన గానే – దేశ స్వాతంత్ర్యం అనం తరం స్వదేశీ సంస్థానాల విలీనం అంశం ఎవరికైనా గురుకొస్తుంది. 1948 సెప్టెంబర్ 13న హైదరాబాద్ నిజాం పైకి భారత సైన్యంతో దాడి చేయించి, రజాకార్లను పారద్రోలి, ఆ సంస్థానాన్ని ఇండియన్ యూనియ లో విలీనం చేసిన పటేల్ ఘనత అందరికీ స్ఫురణకు వస్తుంది. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగించి, మీర్ ఉస్మాన్ అలీఖాన్ ను లొంగ దీసుకున్న మహా సాహసి మన 'సర్దార్'.
'ఉక్కుమనిషి'గా దేశ ప్రజ లంతా కీర్తిం చిన ఆయనను



సెప్టెంబర్ 17 తెలం గాణ విలీన సందర్భంగా గుర్తు చేసుకో వాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

1875 అక్టోబర్ 31న గుజరాత్ లోని నడియాలో పటేల్ జవేరి భాయ్, లాడ్ దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించారు. భారతదేశంలో కలిసేందుకు విముఖంగా ఉన్న, విభేదిస్తున్న పలు రాష్ట్రాలను జాతీయవాది అయిన పటేల్ ఒప్పించి, ఏకం చేసి భారతదేశంలో ఐక్యం చేసిన నేపథ్యంలో ఆయన్ను భారత దేశ ఉక్కు మనిషి (ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా) అని కూడా పిలుస్తుంటారు. ఇంట్లో అన్నలు తనపై అధికారం చెలాయించిన క్రమంలో ఆయన తరుచూ ఎదురు తిరిగేవారు. ఆ మనస్తత్వ ప్రభావమే పెద్దయ్యాక ఆయనలో స్పష్టంగా కనిపించింది. బాల్యంలో ఆకతాయిగా తిరుగుతూ చదువుపై అంతగా ధ్యాస పెట్టని పటేల్ ఏళ్ల వయసులో మాత్రం ఆంగ్లభాషపై మమకారం పెంచుకున్నారు. నాలు గేళ్లు కష్టించి మెట్రిక్యులేషన్ పూర్తి చేశాక, జిల్లా ప్లీడర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి న్యాయవాద వృత్తిని చేపట్టారు. లండన్ వెళ్లి 'బారిస్టర్' చదవనిదే తనకు గౌరవం దక్కదని భావించి, మూడేళ్ళ శ్రమించి తగిన ధనాన్ని సంపా దించారు. సోదరుడు విఠల్ భాయ్ పటేల్ కోరికపై తాను సంపాదించిన డబ్బుతో అతడిని బారిస్టర్ చదివించారు. అన్న తిరిగి వచ్చాక, మళ్లీ సంపాదించిన డబ్బుతో లండన్ వెళ్లి బారిస్టర్ పూర్తి చేశారు. తాను చదివిన విద్యా సంస్థలో ఉత్తమ విద్యార్థిగా 57 పౌనుల బహుమానాన్ని పొందారు. స్వదేశం వచ్చాక సూటు, బూటు, హ్యాటు ధరించి అహమ్మదాబాద్ లో గొప్ప క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచారు. లో ఒకరోజు స్నేహితులతో కలిసి క్లబ్లో పేకాడుతున్న సమయంలో గాంధీజీ అక్కడికి వచ్చి, జాతీయ పాఠశాలను నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు. అపుడు గాంధీజీ వైపు పటేల్ కన్నెత్తైనా చూడలేదు. అయితే, అదే ఏడాది గాంధీజీ అధ్యక్షత వహించిన గుజరాత్ కాంగ్రెస్ సభకు పటేల్ కార్యదర్శిత్వం వహించాల్సి వచ్చింది. అపుడు మహాత్ముని ప్రభావంతో పటేల్ జీవితం దేశానికి అంకితమైంది. 1918లో కైరా జిల్లాలో కరవు కారణంగా పన్ను మినహా యింపు ఇవ్వాలని రైతులు చేసిన విజ్ఞప్తిని బ్రిటిష్ ప్రభుత్వం పట్టించు కోలేదు. కైరా సత్యాగ్రహాన్ని పటేల్ విజయ వంతంగా పూర్తి చేయగా, తనకు సరైన అనుచరుడు, కార్యదీక్షా పరుడు లభించాడని గాంధీ ప్రశంసించారు. ఆ తర్వాత అహమ్మదాబాద్ మున్సిపల్ చైర్మన్ గా 1928లో బార్డోలీ సత్యాగ్రహ సారథిగా, 1931లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, 1932లో క్విట్ ఇండియా ఉద్యమంలో పటేల్ చురుకైన పాత్ర నిర్వహించారు. దేశ విభజన సమయంలో, భారత రాజ్యాంగ నిర్మాణంలో సంస్థానాల విలీనంలో పటేల్ నాయకత్వ పటిమ ఉపయోగ.పడింది.
గాంధీజీ సహచరుడిగా, జైలులో ఆయనకు సంరక్షకునిగా వ్యవహరించిన పటేల్ వాస్తవ దృక్పథంతో ఆలో చిస్తూ, అరుదైన వ్యక్తిత్వంతో దేశానికి సేవలం దించారు. ఒకసారి కోర్టులో వాదిస్తున్న సమయంలో ఆయనకు టెలిగ్రాం రాగా, దానిని చదువుకుని కొద్దిసేపు కళ్లు మూసుకొని, ఏమీ కానట్లు తన వాదనను కొనసాగిం చారు. ఆ తర్వాత అందరికీ తెలిసింది... ఆయన భార్య మరణించినట్లు టెలిగ్రాంలో వర్తమానం ఉందని. దేశ విభజన వేళ– 'కుళ్లిన అవ యవాన్ని ఖండించి, మిగిలిన శరీరాన్ని కాపాడడమే మన కర్తవ్యం. దేశ విభజ నకు ఒప్పుకోకుంటే స్వాతంత్ర్యం వచ్చే అవకాశమే ఉండదు. మొత్తాన్ని కోల్పోవడం కంటే కొంత వదులుకోవడానికే నేను ఇష్టపడతాను' అని ఆయన చెప్పేవారు. బార్డోలి సత్యాగ్రహం సందర్భంగా... 'తక్కువ మాట్లాడండి, ఎక్కువ సాధించండి, విప్లవం.. అని కేకలు వేయకండి, అలా కేకలు వేసే నాయకులకు కొదవ లేదు. క్రమశిక్షణాశీలురైన అనుచరులు లేనిదే పోరాటం విజయవంతం కాదు. మంచి సైనికులుగా తయారుకండి' అని పటేల్ పిలుపు నిచ్చారు. కాగా, జాతీయోద్యమ సమయాన పటేల్ నెహ్రూతో విభేదించారు. 1938 నాటి కాంగ్రెస్ సదస్సులో నెహ్రూ ప్రవచించిన సోషలిజాన్ని పటేల్ వ్యతిరేకించారు. సంస్థానాల విలీనంలో నెహ్రూ శాంతి కాముకతను కాదని, సైనిక చర్యలు చేపట్టి సర్దార్ విజయం సాధించారు. పాకిస్తాన్ కు 55 కోట్ల రూపాయలు ఇవ్వరాదని నెహ్రూతో వాదించారు. తొలి రాష్ట్రపతి ఎన్నికలలో నెహ్రూ రాజగోపాలా చారిని సమర్థించగా, పటేల్ రాజేంద్ర ప్రసాద్ ను ప్రతిపాదించి సఫలీకృతులైనారు. భారత రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షునిగా అంబేద్కర్‌ను నియమించడంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. 1950లో కాంగ్రెస్ అధ్యక్షునిగా నెహ్రూ కృపలానీని సమర్థించగా, పటేల్ పురుషోత్తమ్ దాస్ టాండన్ ను గెలిపించారు. కేంద్ర హోం మంత్రిగా, ఉప ప్రధానిగా 1947 నుండి 1950 డిసెంబర్ 15న మరణించే వరకు పదవిలో ఉన్నారు. పటేల్ సేవలకు గుర్తింపుగా 1991లో 'భారతరత్న' పురస్కారం ప్రకటించింది.
అఖండ భారతావని సమగ్రతకు సమైక్యతకు చిత్త శుద్ధితో కృషి సల్పిన సర్దార్ పటేల్ ఖ్యాతిని అంతర్జాతీయంగా చిరస్థాయిగా నిలపాలని నరేంద్రమోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భారీ పటేల్ విగ్రహం ఏర్పాటుకు సంకల్పించి శ్రీకారంచుట్టారు. విగ్రహాన్ని గుజరాత్‌లో నర్మదానది మధ్యలో సర్దార్ సరోవర్ డ్యాంకు మూడు కిలోమీటర్ల దూరంలో నిర్మించేందుకు నిర్ణయించి నరేంద్రమోడీ శంకుస్థాపన చేశారు. ఈ విగ్రహం నిర్మాణం అక్టోబర్ 2014లో ప్రారంభించి అక్టోబర్ 2018 లో అంటే 4 సంవత్సరాల కాలంలోనే పూర్తి చేశారు. ఐక్యతా ప్రతిమను సర్దార్ వల్లభభాయి పటేల్ 143వ జయంతి సందర్భంగా 2018 అక్టోబర్ 31వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించి జాతికి అంకితం చేశారు.
గుజరాత్‌లో 182 నియోజక వర్గాలున్న నేపథ్యంలో పటేల్ విగ్రహం ఎత్తు 182 మీటర్లు ఉండేట్లుగా నిర్మించారు. ఈ విగ్రహం ఎత్తు 597 అడుగుల ఎత్తుతో 19వేల చదరపు కిలోమీటర్ల వ్యాసార్ధంలో 3000 కోట్ల భారీ ఖర్చుతో పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీని కోసం 75వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్, 5వేల 700 టన్నుల ఉక్కు, 18వేల 500 టన్నుల స్టీలు రాడ్లు, 22వేల 500 టన్నుల రాగి షీట్లు వినియోగించారు. 2500 మందికి పైగా కార్మికులు పనిచేశారు. అమెరికాలోని స్టాట్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహానికి రెండింతలు పెద్దదియైన సర్దార్ పటేల్ ఐక్యత స్మారక చిహ్నం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహం కావడం భారతీయులకు గర్వకారణం.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

బ్లూస్టార్ ఆపరేషన్‌కు బలైన ఇందిరా ప్రియదర్శిని

అక్టోబర్ 31.. ఇందిరా గాంధీ వర్ధంతి



భారత దేశానికి మూడవ ప్రధాని, దేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి, 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, 1980లో 4వ పర్యాయం ప్రధానమంత్రిగా పనిచేసిన శ్రీమతి ఇందిరాగాంధీ అక్టోబరు 31, 1984 న్యూఢిల్లీ లోని సఫ్దార్‌జంగ్ రోడ్డు లోని తన నివాసంలో 09:20 కు ఆమె తమ అంగరక్షకులయిన సత్వంత్‌సింగ్, బియాత్‌సింగ్ లచే హత్య గావింప బడ్డారు. ఈ హత్య అమృత్‌సర్ లోని స్వర్ణ దేవాలయంలో భారత సైన్యం జూన్ 1984 న జరిపిన ఆపరేషన్ బ్లూస్టార్ కు ప్రతీకారంగా జరిగింది. ఈ దారుణ సంఘటన పూర్వాపరాలు పాఠకులకు తెలిపే ప్రయత్నం ఇది.
1984 అక్టోబర్ 30 మధ్యాహ్నం ఇందిరా గాంధీ చేసిన చివరి ప్రసంగాన్ని ఎప్పటి లాగే ఆమె సమాచార సలహాదారు హెచ్‌వై శారదాప్రసాద్ తయారు చేశారు. ఆరోజు ఆమె ముందుగా తయారు చేసుకున్న ప్రసంగ పాఠం కాకుండా సొంతంగా మాట్లాడారు. ఆమె మాట్లాడే తీరులోనూ మార్పు కనిపించింది. ఇదిర ప్రసంగం ఇలా సాగింది: "నేనీ రోజు ఇక్కడున్నాను. రేపు బహుశా ఇక్కడ ఉండక పోవచ్చు. నేను ఉంటానా, ఉండనా అన్న దానిపై నాకేమీ బాధ లేదు. నేను సుదీర్ఘ కాలమే జీవించాను. నేను ప్రజా సేవలో నా జీవితాన్ని గడిపినందుకు గర్వపడుతున్నా. నేను నా చివరి శ్వాస వరకూ సేవ చేస్తూనే ఉంటాను. నేను చనిపోతే నా ఒక్కో రక్తం బొట్టూ దేశాన్ని పటిష్టం చేయడానికి తోడ్పడుతుంది." ఆ రాత్రి ఢిల్లీకి చేరుకునే సరికి ఇందిర బాగా అలసి పోయారు. ఆ రోజు రాత్రి ఆమె చాలా తక్కువ సేపు నిద్రపోయారు. ముందు గదిలో పడుకున్న సోనియా ఉదయం 4 గంటల సమయంలో ఆస్తమా మందు వేసుకోవడం కోసం బాత్రూంకు వెళ్లినప్పుడు ఇందిర మెలకువతోనే ఉన్నారు. ఆమె కూడా తన వెనుకే బాత్రూం వరకూ వచ్చారనీ, మందు వెదకడంలో తనకు సహాయం చేశారనీ సోనియా గాంధీ తన పుస్తకం 'రాజీవ్'లో రాశారు. మళ్లీ ఇబ్బంది కలిగితే తనను పిలవమనీ, తాను మెలకువ తోనే ఉంటానని ఇందిర తనకు చెప్పారని సోనియా రాశారు. తక్కువ అల్పాహారం తీసుకుని, ఉదయం ఏడున్నరకల్లా ఇందిర తయారయ్యారు. ఆ రోజు ఆమె నల్లటి అంచున్న కాషాయ రంగు చీర కట్టుకున్నారు. మొదటి అపాయింటమెంట్ పీటర్ ఉస్తీనోవ్‌తో. ఆయన ఇందిరా గాంధీపై ఒక డాక్యుమెంటరీ తీస్తున్నారు. ఒక రోజు ముందు జరిగిన ఒడిశా పర్యటనలో కూడా ఉస్తీనోవ్ ఆమెను చిత్రీకరించారు. మధ్యాహ్నం ఆమె బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి జేమ్స్ కాలెఘన్‌నూ, మిజోరం నాయకుడొకరినీ కలవాల్సి ఉంది. ఆ రాత్రి ఆమె బ్రిటన్ రాకుమారి యాన్‌కు విందు ఇవ్వాల్సి ఉంది. అల్పాహారం తర్వాత మేకప్ మ్యాన్ ఆమె ముఖంపై పౌడర్, బ్లషర్ అద్దుతుండగా డాక్టర్ కేపీ మాథుర్ అక్కడికి చేరుకున్నారు. ఆమెను చూడడానికి ఆయన రోజూ వచ్చే సమయం అదే. ఆమె డాక్టర్ మాథుర్‌ను లోపలికి పిలిచి అక్కడే మాట్లాడారు. తొమ్మిది గంటల 10 నిమిషాలకు ఆమె బయటికి వచ్చినప్పుడు ఎండ తీవ్రంగా ఉంది. ఆమెపై ఎండ పడకుండా ఉండేందుకు ఓ సైనికుడు నారాయణ్ సింగ్ నల్లరంగులో ఉన్న గొడుగును పట్టుకొని ఆమె పక్కన నడుస్తున్నారు. ఆమెకు కాస్త వెనకాల



ఆర్కే ధావన్, ఇందిరా గాంధీ వ్యక్తిగత సహాయకులు నాథు రామ్ ఇంకొంచం వెనుక ఉన్నారు. అందరి కన్నా వెనుక ఆమె ప్రైవేట్ సెక్యూరిటీ ఆఫీసర్ సబ్ ఇన్స్పెక్టర్ రామేశ్వర్ దయాళ్ ఉన్నారు. ఇందిర అక్బర్ రోడ్ వైపు నుంచి వికెట్ గేట్ వైపు వెళుతున్నప్పుడు ఆమె ధావన్‌తో మాట్లాడు తున్నారు. ఆరోజున కార్యక్రమాల గురించి ధావన్ ఆమెకు వివరిస్తున్నారు. ఇంతలో అక్కడ డ్యూటీలో ఉన్న ఓ సెక్యూరిటీ గార్డు బియాంత్ సింగ్ రివాల్వర్ తీసి ఇందిరా గాంధీ పై కాల్పులు జరిపాడు. బుల్లెట్ ఆమె కడుపులో దిగింది. పాయింట్ బ్లాంక్ రేంజిలో మరో రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. దీంతో ఆమె భుజం, గుండె, వీపు పై తీవ్ర గాయాలయ్యాయి. అక్కడి నుంచి ఐదడుగుల దూరంలో సత్వంత్ సింగ్ తన థామ్సన్ ఆటో కార్బైన్ గన్ పట్టుకొని అక్కడే నిలబడి,
ఇందిరా గాంధీ కింద పడుతున్నప్పుడు దిగ్భ్రాంతి చెంది కదలలేక పోయాడు. బియాంత్ సింగ్ అతనిని కాల్పులు జరపమని గట్టిగా అరిచాడు. సత్వంత్ సింగ్ వెంటనే తన థామ్సన్ ఆటో కార్బైన్‌లో ఉన్న మొత్తం 25 బుల్లెట్లను ఆమె శరీరంలోకి దించాడు. అప్పుడు
అందరికన్నా వెనకాల నడుస్తూ వచ్చిన రామేశ్వర్ దయాళ్ ముందుకు పరిగెత్తే సమయానే పెట్టాడు. కానీ ఆయన ఇందిరా గాంధీ దగ్గరకు చేరుకోక ముందే తోడ, కాళ్లపై సత్వంత్ జరిపిన కాల్పులతో కిందపడి పోయాడు.
అప్పుడే బియాంత్ సింగ్, సత్వంత్ సింగ్ తమ ఆయుధాలను కింద పడేసి "మేమేం చేయాలను కున్నామో చేసేశాం. ఇప్పుడు మీరు ఏం చేయాలను కుంటున్నారో చేసుకోండి." అన్నారు. దగ్గరలో ఉన్న ఓ రూమ్ నుంచి ఐటిబీపీ దళాలు పరిగెత్తుకొచ్చి సత్వంత్ సింగ్‌ను అదుపులోకి తీసు కున్నాయి. ఎప్పుడూ అక్కడ ఓ అంబులెన్స్ ఉండేది. కానీ, ఆ రోజు డ్రైవర్ ఎందుకో రాలేదు. అప్పుడే ఇందిరా గాంధీ రాజకీయ సలహాదారు మఖన్ లాల్ ఫోతేదార్ కారు తీయండని అరిచాడు.
ఇందిరమ్మను ఆర్కే ధావన్, భద్రతా అధికారి దినేష్ ఇద్దరూ అక్కడి నుంచి లేపి తెల్లటి అంబాసిడర్ కారు వెనుక సీటులో పడుకో బెట్టారు. ముందు సీట్లో ధావన్, ఫోతేదార్, డ్రైవర్ ముగ్గురూ కూర్చున్నారు. సోనియా గాంధీ అరుస్తూ పరిగెత్తుకుని వచ్చారు. రక్తసిక్తమైన ఇందిర తలను సోనియా గాంధీ తన ఒడిలో పెట్టుకున్నారు. కారును వేగంగా ఎయిమ్స్ వైపు కు తీసుకెళ్లారు. సోనియా గాంధీ గౌన్ ఇందిరా గాంధీ రక్తంతో తడిసి పోయింది. కారు తొమ్మిది గంటల 32 నిమిషాలకు ఎయిమ్స్‌కు చేరింది.
ఎమర్జెన్సీ వార్డు గేటు తెరిచి ఇందిరా గాంధీని కారు నుంచి కిందకి దింపేందుకే మూడు నిమిషాల సమయం పట్టింది. అప్పుడు అక్కడ ఒక్క స్ట్రెచర్ కూడా అందుబాటులో లేదు. ఎలాగోలా ఒక స్ట్రెచర్‌ను ఏర్పాటు చేశారు. ఇందిరా గాంధీని కారు నుంచి బయటకు తీసుకు వస్తున్నపుడు అక్కడున్న డాక్టర్లు కంగారు పడుతూ, వెంటనే ఎయిమ్స్ సీనియర్ కార్డియాలజిస్టుకు ఫోన్ చేసి సమాచారం అందించారు. కొద్ది నిమిషాల్లోనే డాక్టర్ గులేరియా, డాక్టర్ ఎంఎం కపూర్, డాక్టర్ ఎస్ బలరాం అక్కడ ప్రత్యక్షమయ్యారు. ఎలక్ట్రో కార్డియోగ్రామ్‌లో ఇందిరా గాంధీ గుండె ఎక్కడో పని చేస్తున్నట్లుగా చూపిస్తోంది కానీ పల్స్ రేట్ మాత్రం చూపించడం లేదు. ఒక డాక్టరు ఆమె ఊపిరి తిత్తులకు ఆక్సిజన్ చేరాలని, ఆమె మెదడు పని చేయాలని ఆమె నోటి ద్వారా శ్వాస నాళంలోకి ఒక ట్యూబు వేశాడు. ఇందిరా గాంధీ శరీరంలోకి 80 బాటిళ్ల రక్తాన్ని ఎక్కించారు. "ఆమెను చూసిన వెంటనే ఆమె ఇక లేరని అనుకున్నాను. దాన్ని నిరూపించేందుకు ఈసీజీ స్కానింగ్ చేశాం. అప్పుడే అక్కడున్న ఆరోగ్యశాఖ మంత్రి శంకరానంద్‌ను ఇప్పుడేం చేద్దాం అని అడిగా. ఆమె



మరణించారని ప్రకటించాలా? అని అడిగితే ఆయన వద్దన్నారు. ఆ తర్వాత ఆమెను ఆపరేషన్ థియేటర్‌లో తీసుకెళ్లాం" అని డాక్టర్ గులేరియా పేర్కొన్నారు. డాక్టర్లు ఆమె శరీరాన్ని హార్ట్ అండ్ లంగ్ మెషీన్‌పై పెట్టారు. ఈ మెషీన్ వల్లే ఆమె రక్త ఉష్ణోగ్రత 37 డిగ్రీల నుండి 31 డిగ్రీలకు పడిపోయింది.
ఆమె చనిపోయారని తెలిసినా ఎయిమ్స్ ఎనిమిదో అంతస్తుపై ఉన్న ఆపరేషన్ థియేటర్‌లో ఆమెను తీసుకెళ్లారు. కాల్పులతో ఆమె కాలేయంలో కుడి భాగం ఛిద్రమైందని నిర్ధారించారు. ఆమె పెద్ద ప్రేగులో దాదాపు 12 రంధ్రాలయ్యాయి. చిన్న ప్రేగు కూడా దాదాపు దెబ్బతింది. ఓ ఊపిరితిత్తి లోకి బుల్లెట్ దూసుకెళ్లింది. బుల్లెట్లతో ఆమె వెన్నెముక కూడా దెబ్బతింది. కేవలం ఆమె గుండె మాత్రమే సురక్షితంగా ఉంది. ఇందిర మరణించారని కాల్పులు జరిపిన నాలుగు గంటల తర్వాత ప్రకటించారు. దాదాపు రెండు గంటల 23 నిమిషాలకు ఇందిరా గాంధీ ఇక లేరని ప్రకటించారు.
ఇందిరా గాంధీపై ఇలాంటి దాడి జరగొచ్చనే విషయంపై ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ముందే అందోళన వ్యక్తం చేశాయని ఇందిరా గాంధీ జీవిత చరిత్ర రాసిన ఇందర్ మల్హోత్రా పేర్కొన్నారు. సిక్కు భద్రతా సిబ్బందిని మొత్తం ఆమె ఇంటి నుంచి తీసేయాలని ఇంటిలిజెన్స్ ఏజెన్సీలు సిఫారసు కూడా చేశాయి. కానీ దీనికి సంబంధించిన ఫైలు ఇందిరా గాంధీ వద్దకు వెళ్ళినప్పుడు ఆమె ఆగ్రహించి "ఆరింట్ వి సెక్యులర్? (మేము లౌకిక నాయకులం కామా?) అని ప్రశ్నించారు. ఆ తర్వాత ఒకేసారి ఇద్దరు సిక్కు భద్రతా సిబ్బందిని ఆమె వద్ద డ్యూటీలో ఉంచ కూడదని నిర్ణయించారు. సందర్భం కలిసొచ్చి బియాంత్, సత్వంత్ ఇద్దరూ ఒకేచోట ఉండి ఆపరేషన్ బ్లూ స్టార్ కి ఇందిరా గాంధీపై ప్రతీకారం తీర్చుకున్నారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

వేదాలు భారతీయ సంస్కృతికి ప్రాణం: గవర్నర్ శివప్రతాప్ శుక్లా

యాదగిరిగుట్టలో 26వ తెలంగాణ వేద విద్వన్మహాసభల్లో గవర్నర్ సందేశం
వేద పరిరక్షణలో గురు-శిష్య పరంపర సేవలు అమూల్యం వేద విద్యార్థులు, పండితులకు గవర్నర్ అభినందనలు






ఉమ్మడి నల్గొండ బ్యూరో,అక్టోబర్ 31(సింగిడి): వేద జ్ఞానమే భారతీయ నాగరికత, సంస్కృతులకు మూలాధారమని, వేదాలు కేవలం ఆధ్యాత్మిక చింతనకే పరిమితం కాకుండా ప్రకృతి పరిరక్షణ, మానవ జీవనం, నైతిక విలువలు, సామాజిక సామరస్యానికి మార్గదర్శకాలని తెలంగాణ గవర్నర్ శ్రీ శివప్రతాప్ శుక్లా అన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థా నం, తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో నిర్వహించిన 26వ తెలంగా ణ వేద విద్వన్మహాసభల్లో శనివారం గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, తరతరాలుగా వేదాలను పరిరక్షిస్తూ వస్తున్న గురు-శిష్య పరంపర భారతీయ సంస్కృతిలో అత్యంత విశిష్టమైనదని కొనియాడారు. ఆచార్యులు తమ నిరంతర సాధన, అంకితభావంతో వేదాల శుద్ధ ఉచ్చారణ, స్వర, పాఠ సంప్రదాయాలను పరిరక్షిస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. ఈ మహాసభల్లో భాగంగా నిర్వహిస్తున్న వేద పరీక్షల్లో పాల్గొంటున్న 500 మందికి పైగా విద్యార్థులకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. వారి కృషి, క్రమశిక్షణ భారతీయ సాంస్కృతిక వారసత్వం ఉజ్వల భవిష్యత్తుకు నిదర్శనమని అన్నారు. జయపత్రాలు అందుకున్న 10 మంది వేద విద్వాంసులను ప్రత్యేకంగా అభినందించారు. యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం వేద అధ్యయనం, ఆధ్యాత్మిక సాధన, సాంస్కృతిక చైతన్యానికి ప్రముఖ కేంద్రంగా ఎదిగేందుకు అపార అవకాశాలు ఉన్నాయని గవర్నర్ పేర్కొన్నారు. ప్రాచీన భారతీయ జ్ఞాన సంపదకు, ఆధునిక విజ్ఞానానికి మధ్య సార్థకమైన అనుసంధానం అవసరమని అన్నారు. వేద విద్యా సంస్థలు, విద్వత్ సభలు,



గురుకులాలకు మరింత ప్రోత్సాహం అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ...గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఈ వేద పాఠశాలకు రావడం వేద విద్యార్థులకు ఒక నిదర్శనం అని విద్యార్థులందరూ గవర్నర్ ను నిదర్శనంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సుదీర్ఘంగా చాలా సంవత్సరాలు మన వేద సంస్కృతిని అహర్నిశలు ప్రతి సందర్భం, ప్రతి సమయంలో ముందుకు తీసుకెళ్తూ.. గత 20 సంవత్సరాల నుంచి వేదాన్ని గురించి, వేదానికి ఉన్న మహా నత్యం గురించి, వేదం చదువుకోవాలనే ఒక పెద్ద సంకల్పంతో ముందుకు నడిపిస్తున్న ప్రముఖులు శ్రీ సాయినాథ్ శర్మ ఆశీస్సులు అందరికీ ఉండాల న్నారు. వేద విద్వన్మహా సభలు నిర్వహిస్తున్న తరుణంలో వేద సభలకు సంబంధించిన పరీక్షలు వ్రాస్తున విద్యార్థుల సంఖ్య మెరుగుపర్చాలన్నారు. ఈ వేద విద్యను పెంపొందించడానికి మన పిల్లల్లో ఒకళ్ళని వేద విద్యను నేర్చుకోవాలని వారిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కూడా హృదయపూర్వ కంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. చాలామంది వేద విద్యకు సంబంధించిన విద్యార్థులతో పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్లాలని, ఈ ప్రాంగణంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి తాను ప్రోత్సహం చేస్తానని తెలిపారు. పభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...వేదాన్ని పరిస్తూ తెలంగాణ సాంప్రదాయం తో భారతదేశ సంస్కృతికి మూలం వేద విద్య అని అన్నారు.

వేద విద్య జ్ఞానాన్ని పెంపొందిస్తూ శక్తి ఏకాగ్రత పెంపొందిస్తుందన్నారు ఋగ్వేదం, సామవేదం,వివిధ వేదాలలో పరీక్షలో ప్రతిభ కనబరచిన వేద విద్యార్థులకు గవర్నర్ శాలువ, మెమెంటో లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ.టి మంత్రి డి. శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, శ్రీ జనార్దనా సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ చైర్మన్ సాయినాథ్ శర్మ, గవర్నర్ స్పెషల్ సిఎస్ దాన కిషోర్, ధార్మిక సలహాదారు ఆర్. గోవింద్ హరి, దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంష్ యాదవ్,దేవస్థానం కార్యనిర్వహణాధికారి ,జె. భవానీ శంకర్, ట్రస్ట్ బోర్డు మెంబెర్ లక్ష్మి నారాయణ నాయక్,పూజ్య ఆచార్యులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండి.. సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి అక్టోబర్ 31: (సింగిడి): ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని.. సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలించారు. సేవలపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. కుల, ఆదాయం, నివాసం ఇతర ధృవీకరణ పత్రాల కోసం, రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే అర్జీదారులకు అందుబాటులో ఉండి.. సేవలు అందించాలని సూచించారు. భూముల రీసర్వే పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి.. పకడ్బందీగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

భూముల రీ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
భూముల రీ సర్వే పై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి అక్టోబర్ 31 (సింగిడి): భూముల రీ సర్వే జరుగుతున్న తీరును తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో కచ్చితంగా పరిశీలించి, సర్వే పారదర్శకంగా జరిగేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. భూముల రీ సర్వే పురోగతిపై శనివారం సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఐడీఓసీ నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, పలు సూచనలు చేశారు. రీ సర్వే సమయంలో భూముల హద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సరిహద్దులను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. యజమానులకు ఇబ్బందులు తలెత్తకుండా, సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం చేపట్టాల న్నారు. సర్వే నిర్వహించే సమయంలో భూముల రికార్డులు, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలిం చాలని తెలిపారు. సర్వేలో గుర్తించిన అంశాలను సంబంధిత రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, మండల, లైసెన్స్డ్ సర్వేయర్లతో మొత్తం 26 బృందాలు భూముల రీ సర్వే ప్రక్రియలో నిమగ్నమై ఉన్నాయని, నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రక్రియను పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

రాజ్యాంగ పరిరక్షణ పేరిట కాంగ్రెస్ రాజకీయాలు

నవంబర్ 5న బీజేపీ మహా పాదయాత్రను విజయవంతం చేయాలి,
బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి



కరీంనగర్, అక్టోబర్31(సింగిడి): ఎన్నికల సంఘం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ అనవ సర ఆరోపణలు చేస్తోందని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ వైఖ రిని నిరసిస్తూ నవంబర్ 5న కరీంనగర్‌లో నిర్వహించే మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గుర్రాల నిర్మలారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో శిల్పారెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగ సంస్థలపై అపోహలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ కన్నమల్ల విజయ మాట్లాడుతూ.. ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మహిళా కార్పొరేటర్లు, సర్పంచులు, వివిధ మండలాల మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చదువు, సంస్కారాలతో లక్ష్యాలను సాధించవచ్చు

క్రమశిక్షణ, నిరంతర కృషి అవసరం:
ప్రముఖ కవి, విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి



కరీంనగర్,అక్టోబర్31(సింగిడి): చదువుతోపాటు మంచి సంస్కారాలు, సద్గుణాలు అలవర్చుకుంటే లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని ప్రముఖ కవి, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ప్యారడైజ్ హైస్కూల్‌లో లీడ్ ఇండియా, శాతవా హనలయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు క్రమ శిక్షణతో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిరంతరం కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువుల సూచనలు పాటించాలని తెలిపారు. పాఠశాల చైర్మన్ పి.ఫాతిమా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 180 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిని పాఠశాల యాజమాన్యం అభినందించింది.

ప్రజా శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా ఆపరేషన్ చబుత్రా

బెల్ట్ షాపులపై 03 కేసులు నమోదు, 03 డీజే సౌండ్ సిస్టమ్స్ సీజ్.
మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు




రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి అక్టోబర్ 31 (సింగిడి): సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ చబుత్రా నిర్వహించిన సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్ర చారి. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు, సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ చబుత్రా నిర్వహించారు. ఈఆపరేషన్‌లో భాగంగా పోలీసులు డాగ్ స్క్వాడ్ సహాయంతో అనుమానిత ప్రాంతాల్లోని ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటుగా అనుమానిత వ్యక్తులకు గంజాయి గుర్తింపు కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న ముగ్గురిపై మూడు కేసులు నమోదు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందిపై , అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై ఐదు కేసులు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న మూడు డీజే సౌండ్ సిస్టమ్‌లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మద్యం మత్తులో నిర్లక్ష్యంగా, ప్రమాదకరంగా వాహనాలు నడుపుతున్న రెండు బోర్‌వెల్ లారీలు, ఒక కారుపై కూడా కేసులు నమోదు చేశారు. ప్రజాభద్రత, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని, అక్రమ కార్యకలాపాల నియంత్రణకు పోలీసుల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఈసందర్భంగా డిఎస్పీ తెలిపారు. ఈఅపరేషన్‌లో సిఐలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

చిత్రలేఖన పోటీల్లో పారమిత విద్యార్థినికి ప్రథమ బహుమతి

వందేమాతరం గీతం శతాబ్ది ఉత్సవాల్లో
ప్రతిభ చాటిన హజికా అబద్



కరీంనగర్, అక్టోబర్ 31(సింగిడి) వందేమాతరం గీతం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రజ్ఞాభారతి ఆధ్వర్యంలో కరీంనగర్ ఫిలింభవన్‌లో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని హజికా అబద్ ప్రథమ బహుమతి సాధించింది. విద్యార్థిని విజయంపై పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, కె. హన్మంతరావు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఇటువంటి పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకత, దేశభక్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, మార్గదర్శక ఉపాధ్యాయుడు ప్రదీప్, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 31(సింగిడి): కామారెడ్డి: ఆర్థికంగా వెనుకబడిన గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల ఆసక్తిని పెంపొందించి, వారిని పరిశోధన రంగం వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతో కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఇస్రో (ISRO) సందర్శించే అవకాశాన్ని కల్పించేందుకు ప్రత్యేక పోటీ పరీక్ష నిర్వహించారు. గత సంవత్సరం నిర్వహించిన ఇస్రో క్విజ్ పోటీల్లో సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొనగా, ప్రతిభ ఆధారంగా ఎంపికైన 50 మంది విద్యార్థులతో పాటు 30 మంది ఉపాధ్యాయులకు ఇస్రో సందర్శించే అవకాశం కల్పించారు.

ఈ సందర్శన ద్వారా విద్యార్థులు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సాధించిన విజయాలు, అంతరిక్ష విజ్ఞానం, శాస్త్ర సాంకేతిక అభివృద్ధి గురించి ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం పొందారు. గత సంవత్సరం వచ్చిన మంచి స్పందనను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం మరింత ఎక్కువ మంది విద్యార్థులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఇస్రో క్విజ్ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 772 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో కామారెడ్డి డివిజన్ నుంచి 552 మంది, బాన్సువాడ డివిజన్ నుంచి 220 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్ష ద్వారా ప్రతిభ కనబరిచిన 50 మంది విద్యార్థులను, 30 మంది ఉపాధ్యాయులను ఇస్రో విద్యా సందర్శనకు ఎంపిక చేయనున్నారు. ఇకపై ప్రతి సంవత్సరం రెండుసార్లు ఇలాంటి ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, మరింత ఎక్కువ మంది విద్యార్థులకు ఇస్రో వంటి ప్రతిష్ఠాత్మక పరిశోధనా సంస్థలను సందర్శించే అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని, నూతన ఆవిష్కరణలు మరియు పరిశోధనల వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇలాంటి అవకాశాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెరగడంతో పాటు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా, పరిశోధకులుగా ఎదిగేందుకు ప్రేరణ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం, వారికి ఉన్నత విద్యా అవకాశాలపై అవగాహన కల్పించడం, అంతరిక్ష పరిశోధనల పట్ల ఆసక్తిని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ శ్రీ గిరి, జిల్లా విద్యాశాఖ అధికారి సి. మల్లికార్జున్, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామిరెడ్డి, వివిధ పాఠశాలల భౌతిక, రసాయన, జీవశాస్త్ర ఉపాధ్యాయులు, వివిధ మండలాల నుంచి హాజరైన ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ విద్యార్థుల కలలకు రెక్కలు తొడిగి, వారిని అంతరిక్ష పరిశోధనల వైపు నడిపించే దిశగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం విద్యారంగంలో అభినందనీయమైన ముందడుగుగా నిలుస్తోంది.

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న గవర్నర్ దంపతులు




(ఉమ్మడి నల్గొండ బ్యూరో)అక్టోబర్ 31 (సింగిడి) శ్రీ జనార్దనానంద సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 28 నుంచి యాదగిరిగుట్ట దేవస్థానం లో నిర్వహిస్తున్న తెలంగాణ వేద విద్వన్మహాసభలకు శనివారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదగిరి గుట్టపై ఉన్న అతిథి గృహం వద్దకు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ కు మంత్రి శ్రీ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్, వారి సతీమణి జానకి శుక్లాలు శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం అర్చకులు వేదమంత్రాలతో వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి భవానీ శంకర్ శ్రీ స్వామివారి జ్ఞాపిక, ప్రసాదాలను గవర్నర్ కి అందజేశారు. అనంతరం దేవస్థానం రూపొందించిన 2027 నూతన వార్షిక క్యాలెండరు గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ఆవిష్కరించారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం దాన కిషోర్,దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, దేవస్థాన కార్యనిర్వహణా ధికారి భవానీ శంకర్, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, యాదగిరి గుట్ట దేవస్థానం బోర్డు సభ్యులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎల్లారెడ్డిపేట పోలీసులు



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి అక్టోబర్ 31 (సింగిడి): ప్రజా రక్షణే కాదు.. ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందించడం కూడా పోలీసుల బాధ్యత అని నిరూపించిన ఎల్లారెడ్డిపేట పోలీసులు. ఎల్లారెడ్డి పేట మండలంలోని మొదటి బైపాస్ రోడ్డుపై ఉదయం ఓ మహిళ అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో రోడ్డుపై కుప్ప కూలిపోయింది. అదే సమయంలో విధి నిర్వహణలో భాగంగా అటుగా వెళ్తున్న బ్లూకోట్ పోలీస్ కానిస్టేబుల్ ప్రశాంత్, హోంగార్డు శ్రీనివాస్ చారిలు ఈ విషయాన్ని గమనించారు. వెంటనే స్పందించిన వారు ఏమాత్రం ఆలస్యం చేయకుండా మహిళ వద్దకు చేరుకుని మానవతా దృక్పథంతో ప్రథమ చికిత్స అందిస్తూ, ఆమె చేతులు, కాళ్లు రుద్దడంతో కొద్దిసేపటికే ఆ మహిళ స్పృహలోకి వచ్చింది. విధి నిర్వహణలో ఉన్నప్పటికీ తోటి మనిషి ప్రాణాపాయ పరిస్థితిలో ఉండటాన్ని గమనించి వెంటనే స్పందించిన కానిస్టేబుల్ ప్రశాంత్, హోంగార్డు శ్రీనివాస్‌చారిలను ఎల్లారెడ్డిపేట మండల ప్రజలు అభినందిస్తున్నారు.

జిల్లా కలెక్టర్. ఎస్పీ తెలుగు ఫోక్ అసోసియేషన్ ఆహ్వానం




రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి అక్టోబర్ 31 (సింగిడి): జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, జిల్లాఎస్పీ మహేష్ బీ గీతే లకు ఆవిర్భావ వేడుకల ఆహ్వాన పత్రిక అందజేస్తున్న తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ప్రతినిధులురాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్, జిల్లా ఎస్పీ మహేష్ బీ. గీతేలను శనివారం మర్యాదపూర్వకంగా తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రోగ్రాం ఇన్చార్జి ఎండి సత్తార్ లు కలిసి నవంబర్ 3వ తేదీ మంగళవారం నిర్వహించనున్న తెలుగు ఫోక్ అసోసియేషన్ తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలకు హాజరుకావాలని నిర్వాహకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. తెలుగు ఫోక్ అసోసియేషన్, తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షుడు పత్తిపాటి రమణాకర్, ఉపాధ్యక్షుడు జి.ఎల్. నాందేవ్, ప్రచార కార్యదర్శి ఆకునూరి దేవయ్య, గౌరవ సభ్యులు ఎడుమల శ్రీధర్ రెడ్డి, మాట్ల తిరుపతి, నక్క శ్రీకాంత్, మ్యూజిక్ డైరెక్టర్లు కాయితోజు ప్రవీణ్, సాంబారి నవీన్, వేముల సతీష్, శ్రీరాముల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పటేల్ జయంతి వేడుకలు

సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి
పూలమాలలు వేసినివాళులర్పించిన ఎస్పీ మహేష్ బి. గితే.
దేశ ఐక్యత, సమగ్రతకు పటేల్ చేసిన కృషి చిరస్మరణీయం.



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి అక్టోబర్ 31 (సింగిడి): సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఆయన దూరదృష్టి, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. పటేల్ ఆలోచనలు, ఆశయాలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ముఖ్యంగా యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశ ఐక్యత, సమగ్రత పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ భారతీయులమనే భావనతో ఐకమత్యంగా ఉండాలని, జాతి ఐక్యతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయడమే సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు అర్పించే నిజమైన నివాళి అని ఎస్పీ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, ఆర్.ఐ లు సురేష్, రమేష్‌సిఐలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, మధుకర్, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కమిటీ ఎన్నిక



(కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 31 సింగిడి): బాలికల ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డి మండలంలో (కామారెడ్డి జిల్లా, టి.జి) ఎల్లారెడ్డి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట్ గారు హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు అడక్వసి ద్వారా ప్రమోషన్ లో రిజర్వేషన్లు నష్టపోతున్నారని, నేటికి సమాజంలో అఫిషియల్ అంటరానితనాన్ని అనుభవిస్తున్నారని, ఇలాంటి దురాచారాలు పోయి సమాజంలో సమానత్వం రావాలని, ప్రమోషన్ లో రిజర్వేషన్ కల్పించాలని, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని, సంఘభలో పేతం కోసం కృషి చేయాలని, పేద ప్రజల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి బాగా కష్టపడి పని చేయాలని, శాస్త్రీయ విద్య ద్వారా సమసమాజం ఏర్పడాలని, తద్వారా రాష్ట్రము దేశము అభివృద్ధి చెందాలని ఇలా అనేక అంశాలను విస్తృతంగా చర్చించారు. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ సమాజంలో గ్రామీణ ప్రాంతంలో ప్రజల పరంగా, పట్టణ స్థాయిలో ఉద్యోగ పరంగా, రాజకీయపరంగా, అత్యున్నత స్థాయిలో ఉన్న వ్యక్తులకు కూడా ఈ అంటరానితనము, అవమానాలు ఎదురవుతున్నాయని ఇది యావత్ మానవాళికి సిగ్గుచేటని, ఇది మానవత్వాన్ని మంటగలిపే మూఢత్వము, మూర్ఖత్వమని, భారత రాజ్యాంగపరంగా అందరూ సమానమేనని, సమసమాజ ఏర్పాటు కోసం రాజ్యాంగబద్ధంగా అందరూ కృషి చేయాలని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కలలు కన్న నవభారత నిర్మాణానికి కృషి చేయాలని, అది కేవలం విద్య వల్లనే సాధ్యమని, ఎన్నెన్నో సామాజిక, విద్య పరమైన అంశాలను కూలంకషంగా చర్చించడం జరిగింది. విశిష్ట అతిథిగా హాజరైన స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ కనిరామ్ మెగావత్ గారి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా భాస్కర్ రాథోడ్, ప్రధాన కార్యదర్శిగా దేవావత్ వినోద్, మహిళా ఉపాధ్యక్షరాలుగా అనిత దేవి, వసంత, కోశాధికారిగా శివ రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా నౌసియా, ఉపాధ్యక్షులుగా సాయిలు, సవాయి సింగ్, కార్యదర్శిగా ఆనందరావు, కాశీనాథ్, జిల్లా ఉపాధ్యక్షులు జ్ఞానేశ్వర్, మాజీ మండల అధ్యక్షులు మంత్రి వెంకటయ్య, సంఘ బాధ్యులు రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ డిమాండ్



మానకొండూర్, అక్టోబర్31(సింగిడి): తెలంగాణ రాష్ట్రం ఎల్ నినో తో చాలా త్రివమైన కరువు లో వుంది. తెలంగాణలో కొన్ని మండలలను మాత్రమే ప్రకటించారని,కరీంనగర్ జిల్లాలో కుడా కొన్ని మండలాలలు ప్రకటించారు. మానకొండూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ డిమాండ్ చేశారుఎమ్మెల్యే కవ్వంపల్లి ఎన్ని మండలాల వ్యవసాయ అధికారులతోటి మాట్లాడవునియోజకవర్గంలో వున్నా కరువును కనీసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళని సోయిలేని ఎమ్మెల్యే, నీకు ఎందుకు ఎమ్మెల్యే పదవిఅని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిడ్ మానేరు నుంచి, నీళ్లు తీసుకొచ్చి మానకొండూర్ నియోజకవర్గంలోని చెరువు కుంటలు ఎందుకు నింపడం లేదు. ఎర్రటి ఎండలో కూడా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు నీళ్లను అందించాము. కమిషన్ల మీద వున్నా శ్రద్ద, రైతుల మీద ఎందుకు లేదు అని సూటిగా ప్రశ్నించారుకమిషన్ల మీద తేడా వచ్చి, క్యాంపు ఆఫిస్ లో తన్నుకుంటున్నారు. మానకొండూర్ నియోజకవర్గన్ని కరువు మండలంగా ప్రకటించకుంటే ని క్యాంపు ఆఫిస్ ను ముట్టడిస్తామని రసమయి బాలకిషన్ హెచ్చరించారు. కరువు లేనప్పుడు పంటలు ఎందుకు వెయ్యద్దు అని చెపుతున్నావు,భూగర్భ జలాలు అడుగడుతుంటే, ఇసుక తీయడం ఎందుకు ఆపడం లేదని,ఎమ్మెల్యే కవ్వంపల్లి కి ఇసుక అమ్ముకునుడే తప్ప రైతుల బాగోగులు మీకు అవసరం లేదా అని అని రసామయి బాలకిషన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల బి ఆర్ ఎస్అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ బెజ్జంకి బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు రావుల రమేష్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీవారికి ఘనంగా వసంతోత్సవ సేవ...

మాడవీధుల్లో శ్రీనివాసుడి తిరువీధి ఉత్సవ సేవ

ఘనంగా జల నారాయణుడికి నక్షత్ర హారతి



ఉమ్మడి నల్గొండ బ్యూరో,అక్టోబర్ 31 (సింగిడి): తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవ స్థానంలో శనివారం ఉదయం 7 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మనీ మాయ శోభిత స్వర్ణ భరణములతో పరిమళ భరిత పుష్ప మాలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ అష్ట లక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాలు అనగా పసుపు సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను నయనానంద కరంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చక స్వాములు కర్పూర మంగళ హారతులను స్వామి వారికి సమర్పించారు. ఉదయం 10:30కు శ్రీవారికి పట్టు పితంరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్ప మాలతో అలంక రించి నిత్య కళ్యాణం మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు నేటి సాయంత్రం ఆలయ తిరు మడ వీధులలో స్వర్ణగిరీమ్మని ఊరేగించగా స్వర్ణగిరి మాడవీధులు గోవింద నామాలతో మారు మోగాయి. శనివారం సందర్భంగా ఆలయానికే ఆకర్షణీయంగా నిలిచిన జల నారాయణుడికి నక్షత్ర మంగహారతులను ఆలయ అర్చక స్వాములు సమర్పించారు. ఈరోజు శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించు కున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

సంగయ్య మృతికి మాజీ ఎమ్మెల్యే
జాజాల సురేందర్ సంతాపం

కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి



కామారెడ్డి ,అక్టోబర్ 31 (సింగిడి) లింగంపేట్ మండలం భవానిపేట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బీరకాయాల సంజీవులు తండ్రి సంగయ్య మూడు రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ శనివారం భవానిపేట్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి సంగయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. సంగయ్య మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని సంగయ్యకు నివాళులర్పించారు.

తాగునీరు వృధా చేస్తున్న యజమానులపై జరిమానాలు

- మున్సిపల్ కౌన్సిల్ సమావేశం తీర్మానం.. - ఎజెండాలోని 21 అంశాలకు ఆమోదం

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ (సింగిడి): వాతావరణ మార్పుల దృష్ట్యా ఎల్ నినో ప్రభావం కారణంగా ఎండల తీవ్రత పెరిగి, నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున, తాగునీటిని పొదుపుగా వినియోగించు కోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి కోరారు. శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం 21 అంశాలతో సమావేశం నిర్వహించగా మొత్తం అంశాలు ఆమోదించారు. తాగునీరు వృధా కాకుండా కనెక్షన్లకు ఆన్ ఆఫ్ వాల్వులు ఏర్పాటు చేయకుండా, నీటిని వృధా చేసే ఇంటి యజమానులకు మున్సిపల్ నిబంధనల ప్రకారం అపరాధ రుసుము రూ. 2000 వరకు జరిమాన వేయుటకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. తాగునీరు వినియోగించు కొనుటకు సిరిసిల్ల పట్టణంలోని మున్సిపల్ నల్ల కనెక్షన్లు కలిగిన ప్రతి ఇంటి యజమాని తమ నల్ల కనెక్షన్లకు తప్పనిసరిగా ఆన్ ఆఫ్ వాల్వులు ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా అవసరమైనప్పుడు మాత్రమే నీటిని వినియోగించుకోవడంతో పాటు, నీటి వృధాను అరికట్టాలని, మున్సిపల్ నల్ల కనెక్షన్లకు ఆన్ ఆఫ్ వాల్వులు ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని గృహాలకు, వాణిజ్య సముదాయాలు, అలాగే



ప్రజానివాసాలలో ఘన వ్యర్థాల నిర్వహణ కొరకు, వ్యర్థాలను తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, సానిటరీ వ్యర్థాలు, హానికర వ్యర్థాలుగా వేరు చేయుటకు లాలుగు రకాల డస్ట్ బిన్స్ పంపిణి కొరకు డస్ట్ బిన్స్ కొనుగోలు నిమిత్తం రూ. 12.50 లక్షలకు పరిపాలనపరమైన మంజూరి ఇస్తూ తీర్మానించారు. సిరిసిల్ల పట్టణంలో సానిటేషన్ నిర్వహణ కొరకు ట్రాక్టర్లు, వాటర్ సప్లై కొరకు టాంకర్లు కొనుగోలు కొరకు రూ.55.00 లక్షలు కేటాయిస్తూ పరిపాలనపరమైన మంజూరి చేశారు. సిరిసిల్ల పట్టణంలో వార్డు నెం.9 సర్దాపూర్ లో స్మశాన వాటిక అభివృద్ధి



పరుచుటకు రూ.12.00 లక్షలు కేటాయిస్తూ పరిపాలనపరమైన మంజూరి ఇస్తూ తీర్మానించారు. పట్టణంలో వివిధ వార్డులలో డ్రైనేజిల నిర్మాణం, సి.సి. రోడ్డు నిర్మాణ పనులు, అలాగే ఇతర అభివృద్ధి పనులు చేపట్టుటకు మొత్తం 14 పనులకు గాను రూ. 29.00 లక్షలు కేటాయిస్తూ పరిపాలనపరమైన మంజూరి ఇచ్చారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ దార్ల సందీప్, మున్సిపల్ కమిషనర్ ఎండి ఖదీర్ పాషా, వార్డు సభ్యులు, కో-అప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఖరీఫ్ 2026-27 ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 31 (సింగిడి): కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఖరీఫ్ 2026-27 ధాన్యం కొనుగోళ్ల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, కొనుగోలు కేంద్రాలకు గోదాములు మరియు రైస్ మిల్లుల ట్యాగింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యాన్ని కనీస మద్దతు ధర కంటే తక్కువకు విక్రయించే పరిస్థితి రాకుండా చూడాలని, కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

దళిత ఎంపీ వంశీకృష్ణ
నాయకత్వాన్ని బలహీనపరిస్తే సహించం



పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 31(సింగిడి): పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ప్రజాసేవే పరమావధిగా, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న యువ నాయకుడని పలువురు నేతలు కొనియాడారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల రామగిరి ఖిల్లా పర్యటన అనంతరం కొయ్యూరు గ్రామాన్ని సందర్శించిన ఎంపీ వంశీకృష్ణ, స్థానికుల విజ్ఞప్తి మేరకు పాఠశాలలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు బ్యాగులు, బెంచీలు పంపిణీ చేశారని గుర్తుచేశారు. అయితే, ఈ కార్యక్రమానికి ఆహ్వానించి ఎంపీ వెంట పాల్గొన్నందుకుగాను, గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న దళిత కార్యకర్తలను సస్పెండ్ చేయడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందని పేర్కొన్నారు. దళిత, గిరిజనుల హక్కులు మరియు ఆత్మగౌరవం కోసం రాహుల్ గాంధీ పోరాడుతున్న తరుణంలో, సొంత పార్టీలోనే దళిత కార్యకర్తలపై సస్పెన్షన్ వేటు వేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. దళిత ఎంపీగా ప్రజలకు సేవ చేస్తున్న వంశీకృష్ణ నాయకత్వాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి పనిచేసే కార్యకర్తలను దూరం చేసుకోవడం కాంగ్రెస్ పార్టీ ఐక్యతకే నష్టం కలిగిస్తుందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు ఈ అంశంపై తక్షణమే జోక్యం చేసుకుని సస్పెన్షన్ను ఎత్తివేయాలని, 20 ఏళ్లుగా పార్టీకి సేవ చేస్తున్న దళిత కార్యకర్తలకు సముచిత గౌరవం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాసేవ చేసే నాయకులను, వారికి అండగా నిలిచే కార్యకర్తలను కాపాడుకున్నప్పుడే సామాజిక న్యాయానికి నిజమైన అర్థం ఉంటుందని నేతలు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు బొంకురి కైలాసం, సజ్జత్, చంద్రమౌళి, అడ్డగుంట శ్రీను, పిట్టల రవి, పల్లె ప్రశాంత్, కోలా అనిల్, రవి, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కవితాలోకాన కల్పవల్లి.. దేవులపల్లి

నవంబర్ 1... కృష్ణశాస్త్రి జన్మదినం



ఆయన కవిత్వంలో భావుకత్వం వెల్లివిరుస్తుంది.. ఆయన రాసే గీతాల్లో లాలిత్యం పాఠకులను తన్మయత్వంలో మునిగితేలేలా చేస్తుంది. తెలుగు కవిత్వ లోకాన ఆయన ఓ ప్రముఖ అధ్యాయం. తెలుగు సినిమా రంగాన ఆయన పాటలు జగద్విఖ్యాతం. ఆంధ్రా షెల్లీగా ప్రఖ్యాతి గాంచి "కృష్ణపక్షం" వంటి గొప్ప రచనను తెలుగు పాఠకులకు అందించిన ఆ మేటి సాహితీ దురంధరుడే "దేవులపల్లి కృష్ణశాస్త్రి". దేవులపల్లి కృష్ణశాస్త్రి తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం దగ్గరలోని రామచంద్రపాలెం గ్రామంలో తమ్మన్నశాస్త్రి, సీతమ్మ దంపతులకు నవంబరు 1, 1897 తేదీన జన్మించారు.

అతని విద్యాభ్యాసమంతా పిఠాపురం పాఠశాలలో సాగింది. పాఠశాల రోజుల్లోనే కూచి నరసింహం, రఘుపతి వెంకటరత్నం వంటి రచయితల వద్ద ఆంగ్ల సాహిత్యాన్ని ఔపోసన పట్టాడు కృష్ణశాస్త్రి. 1918లో విజయ నగరం వెళ్లి డిగ్రీ చేస్తున్న రోజుల్లోనే ఆయనకు కవిత్వం రాయడం పట్ల మమకారం ఏర్పడింది. డిగ్రీ పూర్తి చేసి పెద్దాపురంలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగంలో చేరాక ఆయన పూర్తిస్థాయిలో రచనా వ్యాసంగాన్ని మొదలు పెట్టారు. బ్రహ్మసమాజం లోను, నవ్య సాహితీసమితి లోను సభ్యునిగా, భావ కవిత్వోద్యమ ప్రవర్తకునిగా దేశమంతటా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సమయంలో ఎందరో కవులతోను, పండితులతోను పరిచయాలు కలిగాయి. ప్రాచ్య, పాశ్చాత్య సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. పిఠాపురంలోని హరిజన వసతి గృహంతో సంబంధం ఏర్పరచుకొని హరిజనోద్ధరణ కార్యక్రమాలలో పాల్గొన్నందున బంధువులు అతనిని వెలివేశారు. అయినా వెనుకాడని కృష్ణశాస్త్రి వేశ్యావివాహ సంస్థను ఏర్పాటు చేసి ఎందరో కళావంతులకు వివాహాలు నిర్వహించారు. 1922లో కృష్ణశాస్త్రి సతీమణి అర్ధాంతరంగా మరణించడంతో కొన్నాళ్లు అదే బాధలో గడిపారు ఆయన. అదే బాధలో అనేక విషాద కవితలు రాశారు. ఊహా ప్రేయసి, ఆత్మాశ్రయత్వం, ప్రవాసము, ఊర్వశి వంటి ఖండకావ్యాలు అలా పుట్టినవే. 1929లో రవీంద్ర నాథ్ టాగుర్‌తో ఏర్పడిన పరిచయం కృష్ణశాస్త్రి జీవితాన్ని మరో మలుపు తిప్పింది. మరిన్ని కవితా రచనలను చేసేలా ప్రేరేపించింది.

లాలిత్యం, సారళ్యం, ప్రకృతి సౌందర్యం – కృష్ణశాస్త్రి పాటల్లోని ప్రధాన లక్షణాలు. భావోద్వేగాలకు, హృదయ స్పందనలకు అక్షర రూపమిచ్చి భావ కవితలంత సుకుమారంగా ప్రణయ విరహ గీతాల్ని రాసిన కవి. చందమామ లోని చల్లదనాన్ని, మందార పువ్వులోని మకరందాన్ని, గుండెలోని ఆర్ద్రతని రంగరించి రాస్తే అది కృష్ణశాస్త్రి పాటవుతుంది. పట్టు పరికిణిలో ఒదిగిన సింగారం కృష్ణశాస్త్రి పాట. ఆయన తెలుగు పదం అమ్మమ్మ చేతిలో నేతి నైవేద్యం. వర్షం వచ్చేముందు వీచే చల్లనిగాలి తెమ్మెర తనువును తాకితే ఎంత పులకరిస్తామో, కృష్ణశాస్త్రి కవిత వింటుంటే అదే పులకరింత వీనుల విందుగా వస్తుంది. భావ కవిత్వానికి సినిమా పాటల ద్వారా ఒక శాశ్వత స్థానాన్ని ఏర్పాటు చేసి, దిశానిర్దేశం చేసిన అతి కొద్ది మంది కవులలో కృష్ణశాస్త్రి ముందుంటారు. తెలుగు సినిమాల్లో జనని జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి.. అని భరతమాతను కీర్తించినా, జయ జయ జయ ప్రియ భారత జనయిత్రీ దివ్య ధాత్రి.. అంటూ దేశభక్తిని చాటినా.. ఆకులో ఆకునై, పువ్వులో పువ్వునై , ననులేత రెమ్మనై, సెలయేటిలో పాటనై, తెరచాటు తేటినై , నీలంపు నిగ్గునై... అని మగువ ఆర్తతకు పెద్దపీట వేసినా అది కృష్ణశాస్త్రికే చెల్లింది. భావ కవిగా, 'ఆంధ్రా షెల్లీ 'గా ప్రసిద్ధులైన దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి... 1942లో బి.ఎన్.రెడ్డి ప్రోత్సాహంతో 'మల్లీశ్వరి (1951)'తో చిత్రరంగంలో అడుగుపెట్టి, సినిమా పాటకు కావ్య గౌరవం కలిగించి, మల్లీశ్వరితో ప్రారంభించి కృష్ణశాస్త్రి ఎన్నో చక్కని సినిమా పాటలు అందించారు. అవి సామాన్యులనూ, పండితులనూ కూడా మెప్పించే సాహితీ పుష్పాలు. తరువాత అనేక చిత్రాలకు సాహిత్యం అందించాడు. 1957లో ఆకాశవాణిలో చేరి తెలుగు సాహిత్య ప్రయోక్తగా అనేక గేయాలు, నాటికలు, ప్రసంగాలు అందించారు. పిలచిన బిగువటరా, -- మనసున మల్లెల మాలలు, ఆకాశ వీధిలో హాయిగా , ఔనా.. నిజమేనా? సడి సేయకో గాలి
ప్రతి రాత్రి వసంత రాత్రి,
రానిక నీకోసం, ఆకులో ఆకునై,
ఆరనీకుమా ఈ దీపం, గోరింట పూచింది, పగలైతే దొరవేరా,
గట్టుకాడ ఎవరో, కుశలమా.. నీకు కుశలమేనా,
చుక్కలతో చెప్పాలని, అడుగడుగున గుడి ఉంది,
రావమ్మా మహాలక్ష్మి, ఎవరు నేర్పేరమ్మ ఈ కొమ్మకు,
ఈనాటి బంధం ఏనాటిదో, వేళ చూస్తే.. సందె వేళ, చీకటి వెలుగుల కౌగిటిలో, పాడనా తెనుగు పాట,
ఇది మల్లెల వేళయనీ, మావి చిగురు తినగానే, లాంటి పాటలు సినీ సాహిత్యంలో అజరామరాలు. 1975లో – ఆంధ్ర విశ్వవిద్యాలయం – కళాప్రపూర్ణ, 1978లో సాహిత్య అకాడమీ అవార్డు, 1976లో పద్మ భూషణ్ దేవులపల్లి ని వరించాయి. 1964 లో తిరుపతిలో అన్నమయ్య జయంతి ఉత్సవంలో కృష్ణశాస్త్రి పాల్గొన్నారు. ఆయన వెంట బాలాంత్రపు రజనీ కాంతరావు కూడా వెళ్ళారు. ఉపన్యాసం చదివేందుకు ఉద్యుక్తుడైన కృష్ణశాస్త్రి గొంతు బొంగురు పోయింది. దాంతో తన ఉపన్యాసాన్ని రజనీకాంతరావు చేత చదివించారు. వైద్య పరీక్షల్లో అది గొంతు క్యాన్సర్ అని నిర్ధారణ అయింది. మద్రాసులో కృష్ణశాస్త్రి స్వరపేటికను తొలగించారు. స్వరపేటిక తొలగించిన తరువాత కృష్ణశాస్త్రి దాదాపు పదహారేళ్ల బ్రతికినా, మూగవోయిన కంఠంతోనే అనేక సినిమాలకు పాటలు, ఆకాశవాణికి లలిత గీతాలు రాశారు. 1980 ఫిబ్రవరి 24న కృష్ణశాస్త్రి మరణించారు. తెలుగు దేశపు నిలువుటద్దం బద్దలైంది. షెల్లీ మళ్లీ మరణించాడు' అంటూ కృష్ణశాస్త్రి చనిపోయిన రోజున శ్రీశ్రీ రోదించాడు. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ స్పందిస్తూ 'ఒక్క షెల్లీ యే కాదు, కీట్స్, వర్డ్స్‌వర్త్ వంటి మహాశయుల సంయుక్త స్వరూపం కృష్ణశాస్త్రి' అన్నారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494



పోషకాల ఘని..సీతా ఫలం

పేదోడికి అందుబాటులో ఉండి, ఉత్తమ పోషక విలువలు కలిగిన ఫలం సీతాఫలం. దీన్ని పేదోడి యాపిల్ అని కూడా పేరొచ్చింది. పల్లెటూరి మధురఫలం సీతాఫలం. ప్రతి సీతా కాలంలో ఈ ఫలాలు లభిస్తాయి. నిరుపేద కుటుంబాల జీవనాధారం అయితే... పేదోడి నోటికి తియ్యటి ఫలహారం అవుతోంది. ఎన్నో పోషక విలువలు, ఎన్నో ఔషధ గుణాలు ఉన్న ఈ చెట్టుకి వర్షపునీరే ప్రాణదారం. ఎలాంటి ఎరువులు అవసరం లేకుండానే మధురమైన ఫలాలను అందించడంలో సాటి లేదు. పోషక విలువలు పుష్కలంగా ఉన్న సీతాఫలాలను ప్రజలందరూ ఎంతో ఇష్టంగా తింటారు.

అతివ Athiva

ఆదివారం
1-11-2026



పోషక విలువలు పుష్కలం...

పోషకాలు అధికంగా ఉండడంతో సీతాఫలం పండు తియ్యగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ ఈ పండును ఇష్టంతో తింటారు. దీంతో మంచి ఆరోగ్యం కూడా లభిస్తుంది. మాంసకృతులు, పీచు, ఖనిజ లవణాలు, విటమిన్లు, శరీరానికి శక్తినిచ్చే కొవ్వు పుష్కలంగా ఉంటాయి. ఇందులో లభించే మెగ్నిషీయం శరీర పనితీరును మెరుగుపర్చి గుండెజబ్బుల నుంచి కాపాడుతుంది. సీజన్‌తో పాటు వచ్చే ఈ పండ్లను ప్రతి ఒక్కరూ కచ్చితంగా తీసుకోవాలని వైద్యనిపుణులు సూచనలు ఇస్తారు. సీతాఫలం పండ్లు అమ్మడానికి ప్రధాన రహ దారులు జిల్లా మండల కేంద్రాల్లో అమ్ముతున్నారు చుట్టూ పక్కన అడవులు పొదలు ఉన్న దగ్గర ఈ పండ్లను తెంపి రోడ్ల మీద అమ్ముతున్నారు . రోజంతా పండ్లను తీసుకుని ఎన్నో కుటుంబాలు అమ్ముకుని జీవనాధారంగా మలుచుకుంటారు. ఈ పండ్లను ప్రధాన రోడ్ల పక్కన పండ్ల మార్కెట్స్ లో అమ్ముతారు.

సీతాఫలాన్ని తెలంగాణ గ్రామాల్లో సీతల్పండు అని పిలుస్తారు. శాస్త్రీయంగా సీతాఫల చెట్టు 'అనోనాసియా' అనే కుటుంబానికి చెందింది. ఇందులో ప్రపంచ వ్యాప్తంగా రెండు వేలకుపైగా రకాలున్నాయి. చెట్టుకు పూచే పూలన్నీ కాయలుగా కాసే ఏకైక చెట్టు. అవి ఎదిగి పక్వానికి రావడానికి సుమారు ఇరవై ఐదు వారాల సమయం పడుతుంది. కాయ పండు అయ్యాక గుజ్జు ఏర్పడి ఒక్కో గింజ చుట్టూ విడివిడిగా అది అత్తుకునిపోతుంది. పండులోని గింజల సంఖ్యలను బట్టి దాని చర్మంపై గుండ్రని భాగాలుంటాయి. సీత్పలకాయలను తెంపి, తీసుకొచ్చి మక్కబెడుతారు. అవి పండుగా మారిన తరువాత తినటం, అమ్మటం జరుగుతుంది. గ్రామాల్లో అడవులు, గుట్టలు, కొండలకు వెళ్లి పెద్దఎత్తున ఈ కాయలు సేకరించి, వాటిని ఆకుల్లో కమ్మేసి కొద్దిరోజుల్లో వాటిని మాగేలా చేస్తారు. అలా మాగిన తర్వాత వాటిని మార్కెట్‌లో అమ్మకానికి తీసుకొస్తారు. మరికొందరు సీత్పలకాయలను కాల్చి, అందులోని గుజ్జును తినడానికి ఇష్టపడుతుంటారు.

ఈ సీజన్‌లో సీతాఫలాలకు అధిక డిమాండ్ ఉంటుంది. సీతా ఫలాల బుట్టకు రూ. 300 నుంచి రూ. 400ల వరకు మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. సీతాఫలాల విక్రయానికి హైదరాబాద్ సాగర్ రహదారి కేరాఫ్‌గా మారింది. హైదరాబాద్ నుంచి సాగర్‌వైపు, సాగర్ నుంచి నగరం వైపు రాకపోకలు సాగించే ప్రయాణికులు పెద్దఎత్తున పండ్లు కొనుగోలు



చేస్తుంటారు. అన్ని జిల్లా పట్టణ కేంద్రాల్లో పెద్ద ఎత్తున కొందరు సీతాఫలాలు విక్రయించి జీవనోపాధి పొందుతున్నారు.

ఈ సారి వానలు తక్కువగా పడటంతో తక్కువగా కాశాయి

వర్షాలు తక్కువ కురువడంతో సీతాఫలాలు ఈసారి తక్కువగా కాశాయి. అడవిలో ఉన్న చెట్లకు తక్కువ కాయలు వచ్చాయి. సీతాఫలాలు విరివిగా దొరుకుతుండటంతో వాటిని తెంపుకొని, మాగబెట్టి నగరానికి తరలించి, ఉపాధి పొందుతున్నారు అన్ని ప్రాంతాల్లో ,మార్కెట్‌లో సీతాఫలాలు బుట్టకు రూ. 300ల నుంచి రూ. 400ల వరకు విక్రయిస్తున్నారు సీతాఫలాలు తీసుకుందాం ఆరోగ్యంగా ఉందాం.

నేటి ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగాలు ఒత్తిళ్లతో కూడుకున్నవి. ఫలితంగా భావోద్వేగాల్లో అసమతుల్యత ఏర్పడుతున్నది. మెదడుకు కావాల్సిన తిండి తినక పోవడం కూడా అందుకు కారణం. ఎక్కువమందిలో విటమిన్ బీ6 లోపం తలెత్తుతోంది. దీనివల్ల నాడీసంబంధిత రుగ్మతలు పెరుగుతున్నాయి. సీతాఫలాల్లోని బీ6 ఈ లోపాన్ని సరిచేస్తుంది. సెరొటోనిన్, డొపమైన్‌ల విడుదలకు ఉపకరిస్తుంది. తద్వారా నాడీవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. మానసిక స్థితిని ప్రశాంతంగా ఉంచుతుంది.

అధిక రక్తపోటును తగ్గిస్తుంది

బీపీని అదుపులో పెట్టడానికి సీతాఫలం ఎంతో ఉపకరిస్తుంది. ఈ పండులోని పొటాషియం, మెగ్నీషియం అధికరక్తపోటును నియంత్రిస్తాయి.

సీతాఫలం పోషకాల ఘని గా చెప్పవచ్చు. వంద గ్రాములు మాగిన పండు తింటే 94 క్యాలరీలు లభిస్తాయి. కార్బొహైడ్రేట్స్ ఎక్కువ, ప్రొటీన్‌లు తక్కువ.

ఆపిల్‌తో పోలిస్తే కస్టర్డ్‌ఆపిల్ (సీతాఫలం)లోనే విటమిన్ సి, విటమిన్ బి6, పొటాషియం, ఐరన్, విటమిన్ బి2, విటమిన్ బి1 ఉంటాయి.

ఆపిల్‌లో కంటే సీతాఫలంలో ఆరు రెట్లు ఎక్కువ ఐరన్ ఉంటుంది.

ఆపిల్‌లో కేవలం పది గ్రాముల పొటాషియం ఉంటే, సీతాఫలంలో 34 శాతం ఉంది.

సీతాఫలాలను భారతీయులు చాలా ఇష్టపడతారు. ప్రత్యేకించి ఈ సీజన్ కోసం ఎదురుచూసేవాళ్లు ఎందరో. పురాణాల్లో కూడా ఈ ఫలాల ప్రస్తావన ఉంది. రకాలను బట్టి సీతా, రామ, లక్ష్మణ ఫలాలు అన్న పేర్లు ఉన్నాయి.

సీతాఫలాలను మనకు పరిచయం చేసింది పోర్చుగీసువాళ్లు. ద. అమెరికా, ఐరోపా, ఆఫ్రికా దేశాల్లో మొదట పండినట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పదహారో శతాబ్దం నాడు భారత్ చేరింది సీతాఫలం.

తమిళనాడు, కర్నాటక, తెలంగాణ, ఆంధ్ర, చత్తీస్‌గడ్‌లలో సీతాఫలాలు ఎక్కువగా పండుతాయి. అడవుల్లో సహజంగా పెరిగే పండ్లను అమ్ముకుని వేలమంది పేదలు, గిరిజనులు జీవనం సాగిస్తున్నారు. ఇప్పుడు హైబ్రిడ్ పండ్ల సాగు పెరిగింది.

-కామిడి సతీష్ రెడ్డి ,
జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా
9848445134

బంగారం ధరల్లో భారీ పతనం..

ఇదే జరిగితే దీపావళి నాటికి రూ.లక్షకు డౌన్..?



సాధారణంగా పండగ సీజన్, పెళ్లిళ్ల సీజన్ వస్తుందంటే డిమాండ్ పెరగడం వల్ల బంగారం, వెండి ధరల్లో పెరుగుదల నమోదవుతూ ఉంటుంది. కానీ ఈసారి పరిస్థితి కొంత భిన్నంగా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరల మందగమనం, అమెరికా డాలర్ బలపడుతుండటం, ఫెడ్ వడ్డీ రేట్లను పెంచడం వంటి అంశాలు బంగారం, వెండి ధరలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ కారణాలతో గత కొద్ది రోజులుగా బంగారం, వెండి ధరల్లో మొదలైన పతనం కొనసాగుతోంది. ఇదే తగ్గుదల కొనసాగితే రానున్న కొన్ని నెలల్లో తులం బంగారం లక్షకు చేరుకున్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

బంగారం ధరలు అక్టోబర్ 31వ తేదీన భారీగా పడిపోయాయి. తులం బంగారంపై ఏకంగా రూ. 4 వేలు తగ్గగా.. సిల్వర్ ఒకేసారి రూ. 10 వేలు

భారతదేశంలో బంగారంకు ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. మన దేశ ప్రజలు బంగారాన్ని బాగా ఇష్టపడతారు. పండుగలు, పెళ్లిళ్లు, ఏమైనా పంక్షన్లు వచ్చాయంటే చాలు.. శరీరంపై బంగారం ధరించి మురిసిపోతుంటారు. ఇక ఆభరణంగానే కాకుండా ఒక ఆస్తిగా కూడా దీనిని భారతీయులు పరిగణిస్తారు. దీంతో ఆపద సమయంలో ఆర్థిక రక్షణగా నిలుస్తుందనే కారణంతో గోల్డ్ కొని ఇంట్లో లేదా బ్యాంకుల్లో భద్రపర్చుకుంటారు. ఆర్థికంగా కష్టాలు ఎదురైన సమయంలో తమ వద్ద బంగారాన్ని అమ్మి తమ అవసరాలను తీర్చుకుంటారు.

తగ్గుముఖం పట్టింది. చాలా నెలల తర్వాత ఒకేరోజు కనిష్ట స్థాయికి పడిపోయాయి. 12 నెలల్లోనే ఇదే అత్యత కనిష్ట స్థాయిగా చెబ్నున్నారు. ప్రస్తుతం దేశీయ బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ. 1,27,300కి చేరుకోగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ. 1,38,880కు పడిపోయింది. ఇదే పరిస్థితి కొనసాగితే 22 క్యారెట్ల గోల్డ్ రూ. లక్షకు పడిపోయే ఛాన్స్ ఉందని బిజినెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పడిపోవటం బంగారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అలాగే పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు సద్దుమణగడం, గల్ఫ్ దేశాల నుంచి ఎగుమతులు పెరగటం వంటి అంశాలు కూడా దోహతపడుతున్నాయి. సరఫరా మెరుగుపడటం వల్ల అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర సుమారు 110 డాలర్లకు పడిపోయింది. ఇండియన్ క్రూడ్ ఆయిల్ బాస్కెట్ ధర కూడా తగ్గిపోయింది.

అలాగే అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ భవిష్యత్తులో వడ్డీ రేట్లను తగ్గించవచ్చనే అంచనాలు డాలర్ బలపడటానికి ఊతమిస్తోంది. డాలర్ బలపడటంతో బంగారం, వెండి ధరలపై అమ్మకాల ఒత్తిడి పెరిగింది. ధరలు మరింతగా మార్పులు జరిగితే నష్టపోతామనే భయంతో పెట్టుబడిదారులు విక్రయిస్తున్నారు. దీపావళి నాటికి బంగారం ధరలు సామాన్యులకు మరింతగా అందుబాటులోకి వచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయని బిజినెస్ అనలిస్టులు అంచనాలు వేస్తున్నారు.

వృద్ధాప్యంలో ఆర్థిక భరోసా..

NPSతో జీవితాంతం పెన్షన్ పొందే అవకాశం!

స్టాక్ మార్కెట్ Stock Market

సంపాదించే వయసులో ఎన్నో కష్టాలు పడి రూపాయి రూపాయి కూడబెడతాం. కుటుంబ అవసరాలు, పిల్లల చదువులు, ఇల్లు, ఇతర ఖర్చుల మధ్య కొంత మొత్తాన్ని భవిష్యత్తు కోసం పొదుపు చేస్తుంటాం.

అయితే వయసు పెరిగే కొద్దీ సంపాదించే సామర్థ్యం తగ్గుతుంది. అలాంటి సమయంలో ఆర్థికంగా ఇతరులపై ఆధారపడకుండా గౌరవంగా జీవించాలంటే ముందస్తు ప్రణాళిక అవసరం. వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన పథకమే నేషనల్ పెన్షన్ సిస్టమ్ (చ్రీూ). ఉద్యోగులు మాత్రమే కాకుండా స్వయం ఉపాధి పొందుతున్న వారు, వ్యాపారులు, సాధారణ పౌరులు సైతం ఇందులో చేరి రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక భరోసా పొందవచ్చు.

చ్రీూ పథకం ఎప్పుడు ప్రారంభమైంది?

నేషనల్ పెన్షన్ సిస్టమ్‌ను కేంద్ర ప్రభుత్వం 2004 జనవరి 1న తొలుత కొత్తగా చేరే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రవేశపెట్టింది. ఆ తర్వాత దీని పరిధిని విస్తరిస్తూ 2009 మే 1 నుంచి దేశంలోని సాధారణ పౌరులకు కూడా స్వచ్ఛందంగా చేరే అవకాశం కల్పించింది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (ూఖీ=ణూ) ఈ పథకాన్ని పర్యవేక్షిస్తుంది. దేశంలో ప్రతి ఒక్కరికీ వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ఈ వ్యవస్థ పనిచేస్తోంది. ఈ పథకం కింద కోట్లాది మంది చందాదారులు చేరగా, నిర్వహణలో ఉన్న నిధుల విలువ కూడా గణనీయంగా పెరిగింది.

NPS ఎలా పనిచేస్తుంది? ప్రయోజనాలేంటి?

NPSఅనేది దీర్ఘకాలిక రిటైర్మెంట్ పెట్టుబడి పథకం. ఇందులో చేరిన వారు తమ సంపాదన నుంచి నిర్ణీత మొత్తాన్ని క్రమం తప్పకుండా ఖాతాలో జమ చేస్తుంటారు. ఈ డబ్బును ఈక్విటీ, ప్రభుత్వ బాండ్లు, కార్పొరేట్ డెట్ వంటి వివిధ ఆర్థిక సాధనాల్లో పెట్టుబడి పెడతారు. మార్కెట్ పనితీరును బట్టి పెట్టుబడులపై రాబడులు వస్తాయి. దీర్ఘకాలం పాటు క్రమం తప్పకుండా పెట్టుబడి కొనసాగిస్తే రిటైర్మెంట్ సమయానికి గణనీయమైన నిధిని సమకూర్చుకునే అవకాశం ఉంటుంది. సాధారణంగా 60 ఏళ్లు నిండిన తర్వాత నిబంధనలకు అనుగుణంగా మొత్తం పెన్షన్ నిధిలో గరిష్ఠంగా 60 శాతం వరకు ఒకేసారి విత్‌డ్రా చేసుకోవచ్చు. మిగిలిన మొత్తంలో కనీసం 40 శాతాన్ని యాన్యుటీ పథకంలో పెట్టుబడిగా పెట్టి పెన్షన్ పొందవచ్చు. యాన్యుటీ ద్వారా ప్రతి నెలా లేదా ఎంచుకున్న చెల్లింపు విధానం ప్రకారం క్రమం తప్పకుండా ఆదాయం అందుతుంది. అయితే పెన్షన్ మొత్తం ఎంచుకున్న యాన్యుటీ పథకం, పెట్టుబడి మొత్తం, వయసు తదితర అంశాలపై ఆధారపడి ఉంటుంది.

NPS ఖాతాను ఎలా తెరవాలి?

చ్రీూ ఖాతా తెరవడం ఇప్పుడు ఆన్‌లైన్‌లోనూ సులభంగా చేసుకోవచ్చు. ఇందుకోసం అధికారిక వ-చ్రీూ పోర్టల్‌ను సందర్శించి నమోదు ప్రక్రియను ప్రారంభించాలి. ఆధార్ లేదా పాన్ వివరాలతో గుర్తింపు, ఖ్జ ప్రక్రియను పూర్తి చేయాలి. అవసరమైన వ్యక్తిగత వివరాలు, చిరునామా, బ్యాంకు ఖాతా సమాచారాన్ని



నమోదు చేయాలి. అనంతరంూఖీ=ణూ గుర్తింపు పొందిన పెన్షన్ ఫండ్ మేనేజర్లలో ఒకరిని ఎంచుకోవాలి. పెట్టుబడుల విషయంలో తమ రిస్క్ సామర్థ్యాన్ని బట్టి రెండు విధానాల్లో ఒకదాన్ని ఎంచుకోవచ్చు. యాక్టివ్ ఛాయిస్‌లో ఏ ఆస్తి తరగతిలో ఎంత పెట్టుబడి పెట్టాలనేది చందాదారుడే నిర్ణయించుకోవచ్చు. ఆటో ఛాయిస్‌లో వయసు, రిస్క్ స్థాయిని బట్టి పెట్టుబడుల కేటాయింపు ఆటోమేటిక్‌గా మారుతుంది. ప్రారంభ చందా చెల్లించి నమోదు పూర్తిచేసుకున్న తర్వాత శాశ్వత రిటైర్మెంట్ ఖాతా సంఖ్య (ూ=ూచీ) కేటాయిస్తారు. సాధారణంగా 18 నుంచి 85 ఏళ్ల మధ్య వయసున్న అర్హులైన వ్యక్తులు చ్రీూలో చేరవచ్చు.

NPSలో రెండు రకాల ఖాతాలు

ఈ పథకంలో చందాదారుల అవసరాలకు అనుగుణంగా రెండు రకాల ఖాతాలు అందుబాటులో ఉన్నాయి.

1. టైర్-1 ఖాతా:

ఇది ప్రధాన పెన్షన్ ఖాతా. రిటైర్మెంట్ కోసం దీర్ఘకాలిక పొదుపు చేయాలనుకునే వారికి ఇది ఉపయోగపడుతుంది. ఈ ఖాతాలో జమ చేసిన మొత్తాన్ని ఎప్పుడంటే అప్పుడు పూర్తిగా తీసుకునే అవకాశం ఉండదు. నిర్దిష్ట నిబంధనల ప్రకారం మాత్రమే విత్‌డ్రా చేసుకోవచ్చు. ఖాతా ప్రారంభించిన మూడు సంవత్సరాల తర్వాత పిల్లల ఉన్నత విద్య, వివాహం, వైద్య చికిత్స వంటి నిర్దిష్ట అవసరాల కోసం పాక్షికంగా డబ్బు తీసుకునే వెసులుబాటు ఉంటుంది. దీనికి కూడా నిర్ణీత పరిమితులు, షరతులు వర్తిస్తాయి.

2. టైర్-2 ఖాతా:

ఇది టైర్-1 ఖాతాదారులు అదనంగా తెరవగలిగే స్వచ్ఛంద పెట్టుబడి ఖాతా. ఇందులో సాధారణంగా లాక్-ఇన్ పీరియడ్ ఉండదు. అవసరమైనప్పుడు నిబంధనలకు అనుగుణంగా పెట్టుబడిని వెనక్కి తీసుకోవచ్చు. అయితే ఈ ఖాతాలో పెట్టుబడులపై వచ్చే రాబడులు కూడా మార్కెట్ పనితీరుపైనే ఆధారపడి ఉంటాయి. టైర్-1తో పోలిస్తే డబ్బు ఉపసంహరణలో ఎక్కువ వెసులుబాటు ఉండటం దీని ప్రత్యేకత.

NPS, EPS మధ్య తేడా ఏమిటి?

ఉద్యోగులకు ఇప్పటికే ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్ (జూూ) అందుబాటులో ఉన్నప్పుడు మళ్లీ చ్రీూ ఎందుకు తీసుకోవాలనే సందేహం రావచ్చు. ఈ రెండు పథకాల మధ్య కొన్ని కీలకమైన తేడాలున్నాయి.

జూూ అనేది ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (EPFO) పరిధిలోని పెన్షన్ పథకం. అర్హత కలిగిన ఉద్యోగులకు నిర్ణీత నిబంధనల ప్రకారం పెన్షన్ అందుతుంది. మరోవైపు చ్రీూ పూర్తిగా నిర్వచించిన పెట్టుబడి ఆధారిత పథకం. ఇందులో పెట్టుబడులపై వచ్చే రాబడులు మార్కెట్ పనితీరుపై ఆధారపడి ఉంటాయి. అందువల్ల రాబడులకు ముందస్తు హామీ ఉండదు. అర్హతలు, ఉద్యోగ పరిస్థితులను బట్టి జూూతో పాటు చ్రీూలోనూ పెట్టుబడి పెట్టుకునే అవకాశం ఉంటుంది. అయితే రెండు పథకాల ప్రయోజనాలు, నిబంధనలు వేర్వేరుగా ఉంటాయి.

ఇప్పటి నుంచే పొదుపు చేస్తే వృద్ధాప్యంలో భరోసా!

NPS పరిధిని మరింత విస్తరించేందుకు ూఖీ=ణూ వివిధ వర్గాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. గ్రామీణ ప్రాంత ప్రజలు, ప్రైవేటు రంగ ఉద్యోగులు, వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న వారు కూడా రిటైర్మెంట్ ప్రణాళికలో భాగంగా ఈ పథకాన్ని పరిశీలించవచ్చు. చిన్న మొత్తాలతో ప్రారంభించి దీర్ఘకాలం పాటు క్రమశిక్షణతో పెట్టుబడి కొనసాగించడం ద్వారా భవిష్యత్తుకు ఆర్థిక పునాది వేసుకోవచ్చు. అయితే పెట్టుబడి పెట్టే ముందు పథకంలోని నిబంధనలు, ఉపసంహరణ పరిమితులు, పన్ను ప్రయోజనాలు, మార్కెట్ రిస్క్‌లను పూర్తిగా తెలుసుకోవడం అవసరం. వృద్ధాప్యంలో ఆర్థిక స్వాతంత్ర్యం కావాలంటే సంపాదించే రోజుల్లోనే పొదుపుపై దృష్టి పెట్టడం ఎంతో ముఖ్యం.

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం 1-11-2026

చెన్నూరు జాతీయ రహదారిపై దసలి రైతుల రాస్తారోకో







కిష్టంపేట వద్ద ఉద్రిక్తత, భారీగా నిలిచిన వాహనాలు

చెన్నూరు, (సింగిడి): మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం కిష్టంపేట సమీప అటవీ ప్రాంతంలో దసలి పట్టు పురుగుల పెంపకం దారులపై అటవీశాఖ అధికారులు విధించిన ఆంక్షలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. అటవీ ప్రాంతంలో పట్టు పురుగుల పెంపకం కొనసాగించకూడదని, అటవీ ప్రాంతంలోకి వెళ్లే దారిని అధికారులు మూసివేయడంతో దసలి రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ జీవనోపాధిని దెబ్బతీస్తున్నారంటూ రైతులతో పాటు పలు ప్రజా సంఘాల ప్రతినిధులు రంగంలోకి దిగి ఆందోళనకు దిగారు.

జాతీయ రహదారిపై బైఠాయింపు:

అటవీశాఖ అధికారుల తీరుకు నిరసనగా దసలి రైతులు, వివిధ సంఘాల ప్రతినిధులు మంచిర్యాల – చెన్నూరు జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. “కలెక్టర్ రావాలి.. తమ సమస్యలను పరిష్కరించాలి” అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. జిల్లా కలెక్టర్ స్వయంగా వచ్చి తమ సమస్యలను పరిశీలించి, న్యాయం చేసే వరకు కదిలేది లేదని రైతులు భీష్మించుకు కూర్చున్నారు.

స్తంభించిన ట్రాఫిక్ – ఉద్రిక్తత:

రైతుల హఠాత్ ఆందోళనతో జాతీయ రహదారికి ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కిష్టంపేట సమీపంలో ఆందోళన ఉధృతం కావడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమ పొట్ట కొట్టకుండా, జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు...

కంపెనీ స్థాయి వాలీబాల్ పోటీల్లో ఆర్‌జీ-1, 2 జట్లు విజయం

యైటింక్లైన్ కాలనీ, (సింగిడి): సింగరేణి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్, ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో ఇల్లందులో గత రెండు రోజులుగా నిర్వహించిన కంపెనీ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ పోటీల్లో ఆర్‌జీ-1, 2 జట్లు విజేతగా నిలవగా, ఆర్‌జీ-3 (భూపాలపల్లి) జట్లు రన్నరప్‌గా నిలిచింది. మంగళవారం రాత్రి జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆర్‌జీ-1, 2 జట్లు అద్భుత ప్రదర్శన కనబరిచి, ఆర్‌జీ-3 జట్లును వరుసగా రెండు సెట్లలో 25-18, 25-14 స్కోరుతో ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. అంతకుముందు జరిగిన సెమీఫైనల్‌లో శ్రీరాంపూర్ జట్లుపై విజయం సాధించి ఆర్‌జీ-1, 2 జట్లు ఫైనల్‌కు చేరుకుంది. వాతావరణ పరిస్థితుల కారణంగా వాయిదా పడిన బహుమతి ప్రదానోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై విజేత ఆర్‌జీ-1, 2 జట్టుకు, రన్నరప్ ఆర్‌జీ-3 జట్టుకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి కోల్ ఇండియా స్థాయి పోటీలకు పంపించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేత జట్టు సభ్యులను ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఆర్‌జీ-2 జనరల్ మేనేజర్ లక్ష్మీపతి గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. కంపెనీ స్పోర్ట్స్ మేనేజర్ ఫయాజ్ నెట్, క్రీడా పర్యవేక్షకులు నరేందర్ రెడ్డి, పర్ర శ్రీనివాస్, అశోక్ పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహించారు.



రైతులకు విజ్ఞన్న భరోసా..





ధాన్యం కొనుగోలులో రైతులకు అన్యాయం జరిగితే చర్యలు తప్పవు...

ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు...

మద్దతు ధర విషయంలో రాజీ లేదు..

మార్కెట్ యార్డులో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే...

సుల్తానాబాద్, (సింగిడి): రైతులకు ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించ డం విషయంలో ఎక్కడా రాజీపడబోమని రాష్ట్ర ప్ర భుత్వ విప్, పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు అన్నారు. బుధవారం సుల్తానా బాద్ సింగిల్ విండో ఆధ్వర్యంలో మార్కెట్ యా ర్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ప్రజా ప్రతి ధులతో కలిసి ఆయ న ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ ముఖ్యమం త్రి రేవంత ్ రెడ్డి, నీటిపారు దల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడి పది రోజుల పాటు ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయించి రైతుల పంటల ను కాపాడినట్లు తెలి పారు. రైతులు దళారుల మాయ లో పడకుండా సింగిల్ విండో, ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లోనే ధా న్యాన్ని విక్రయించాలని సూచిం చారు. క్వింటాల్ ధాన్యానికి రూ. 2,462 మద్దతు ధరతోపాటు, సన్నవడ్లకు రూ. 500 బోనస్ కలిపి రూ. 2,962 వరకు లభిస్తుందని వివరించారు. ధాన్యం విక్ర యించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమయ్యేలా చర్య లు తీసుకుంటున్నా మని చెప్పారు. తూకంలో అన్యాయం చేసినా, రైతుల ను ఇబ్బందులకు గురిచేసినా కొనుగోలు కేంద్రాల బాధ్యులపై చర్యలు తప్పవ ని హెచ్చరిం చారు. తుఫాను ప్రభావంతో కోసిన ధా న్యం తడవకుండా రై తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. ఎల్‌నినో ప్రభావంతో భవిష్య త్తులో నీటి సమస్యలు తలెత్త కుండా తక్కువ నీటితో సా గయ్యే ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని కోరారు. రైతుల పంటలను కాపాడి, వారికి గిట్టుబాటు ధర అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు, సుల్తానాబాద్ ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సీఈవో సంతోష్, తో పాటు పాలక మండలిసభ్యులు,సిబ్బంది,కౌన్సిలర్లు,తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం: రామగుండం సీపీ





పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం

స్వచ్ఛందంగా రక్తమిచ్చిన ఎస్ఐ, పోలీసులు, యువత

జైపూర్, (సింగిడి): రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జైపూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఒక భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.. రక్తదానం సమాజానికి ఎంతో మేలు చేసే గొప్ప సేవా కార్యక్రమమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయంలో ఉన్న వారికి రక్తదాతలు అందించే రక్తం పునర్జన్మను ఇస్తుందని తెలిపారు. రక్తదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు. అమరవీరుల సంస్మరణార్థం జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ విధమైన మంచి కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన జైపూర్ ఎస్ఐ భూమేష్, ఇతర పోలీస్ అధికారులు, గ్రామ సర్పంచ్, అలాగే స్థానిక యువకులను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, జైపూర్ సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ భూమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

చెన్నూర్‌లో ఘనంగా రక్తదాన శిబిరం





36 మంది స్వచ్ఛంద భాగస్వామ్యం

చెన్నూర్ (సింగిడి): చెన్నూర్ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం చెన్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. చెన్నూర్ పట్టణ పోలీస్ శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమం జరిగిం ది. ఈ శిబిరంలో స్థానిక యువకులు, ప్రజలతో పాటు పోలీస్ సిబ్బంది (జీవన్ రావు, మొగిల్ల సాయి) స్వయంగా ముందుకు వచ్చి, మొత్తం 36 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా చెన్నూర్ పట్టణ సీఐ బన్సీలాల్, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ఖుదోసియా నహిద్ మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర సమయాల్లో ఇతరుల ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ అవగాహ నతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్యామ్ పటేల్, పోలీస్ సిబ్బం ది, మునిసిపల్ వైస్ చైర్మన్ వినయ్, కౌన్సిల ర్లు, కోఆప్షన్ సభ్యులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన దాతలను జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు....

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం





ఈనెల 30న మెగా రక్తదాన శిబిరం, ఉచిత కంటి పరీక్షలు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఐ కృష్ణ, ఎస్సై రాజశేఖర్

కోటపల్లి,(సింగిడి): పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని చెన్నూరు రూరల్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో ఈనెల 30న నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరం, ఉచిత కంటి పరీక్షల వాల్ పోస్టర్‌ను బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. చెన్నూరు రూరల్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) ఆర్.కృష్ణ, కోటపల్లి ఎస్సై రాజశేఖర్ స్థానిక సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఈ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణ, ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ.. సమాజ రక్షణ కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయమన్నారు. వారి స్మృత్యర్థం అక్టోబర్ 30వ తేదీ ఉదయం 9 గంటల నుంచి చెన్నూరు రూరల్ సర్కిల్ కార్యాలయం, కోటపల్లి పోలీస్ స్టేషన్ వేదికలుగా మెగా రక్తదాన శిబిరంతో పాటు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కంటి సమస్యలతో బాధపడేవారు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అలాగే యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పెద్దసంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమాలను ప్రజలు విశేష సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పీఎం శ్రీ పాఠశాలల్లో కళా ప్రదర్శనలు

విద్యార్థుల సృజనాత్మకతకు ఆర్ట్ అండ్ కల్చరల్ కార్యక్రమం వేదిక

-జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, (సింగిడి): విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఆర్ట్ అండ్ కల్చరల్ కార్యక్రమాలు దోహదపడతాయని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 18 పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి ఆర్ట్ అండ్ కల్చరల్ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యతోపాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి పోటీలతో ఆత్మవిశ్వాసం పెరగడంతోపాటు కళా నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం మెరుగుపడతాయని తెలిపారు. పీఎం శ్రీ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థుల సృజనాత్మకతకు, సాంస్కృతిక విలువలకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఆర్ట్, క్రాఫ్ట్, సంగీతం, నృత్య విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో-ఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, న్యాయనిర్ణేతలు రమేష్, గుర్రాల వెంకటేశ్వర్లు, రామస్వామి, పీఎం శ్రీ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఘనత

ఇద్దరు రోగులకు విజయవంతంగా మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు

పెద్దపల్లి,(సింగిడి): తీవ్రమైన మోకాళ్ల నొప్పులతో నడవలేని స్థితిలో ఉన్న ఇద్దరు రోగులకు పెద్దపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో విజయవంతంగా మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ పర్యవేక్షణలో అత్యాధునిక ఆపరేషన్ థియేటర్‌లో వైద్యుల బృందం ఈ టోటల్ నీ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసింది.
ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక వ్యయంతో కూడుకున్న ఈ చికిత్స ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి రావడం పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా మారింది. దీర్ఘకాలంగా మోకాళ్ల సమస్యలతో బాధపడుతున్న ఇద్దరు రోగులకు శస్త్రచికిత్సలు నిర్వహించగా, ప్రస్తుతం వారు వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నారు. ఈ శస్త్రచికిత్సల విజయవంతంలో ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ కుమార్ నేతృత్వంలోని వైద్య బృందం, అనస్థీషియా విభాగానికి చెందిన డాక్టర్ చంద్రశేఖర్ బృందం, ఆపరేషన్ థియేటర్ సిబ్బంది కీలక పాత్ర పోషించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య సేవలు

ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య పరికరాలు, మెరుగైన మౌలిక వసతులు, నిపుణులైన వైద్యుల సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చుతో నిర్వహించే పలు శస్త్రచికిత్సలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే విజయవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మోకాళ్ల నొప్పులు, కీళ్ల సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఖరీదైన ప్రైవేట్ వైద్య సేవల కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీధర్ సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నిరుపేద మహిళకు ఉచిత కుట్టు మిషన్ పంపిణీ



బోధన్ ప్రతినిధి, (సింగిడి): లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ శ్రీ హరి సేవా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. సాలురా మండలంలోని సాలంపాడ్ గ్రామానికి చెందిన నిరుపేద మహిళ వేమూరి మాధవి కి ఉచితంగా కుట్టు మిషన్ అందజేశారు. పేదలకు తమ వంతు చేయూతను అందిస్తామని క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ బసవేశ్వర రావు, క్లబ్ ప్రెసిడెంట్ లయన్ కొత్తపల్లి సవిత, రీజనల్ చైర్మన్ లయన్ తన్నీరు సుబ్బారావ్,లయన్ సూర్యనారాయణ,లయన్ తన్నీరు రాజ్యలక్ష్మి, డాక్టర్స్ లయన్ కృష్ణ,లయన్ లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



బోధన్ ప్రతినిధి, (సింగిడి): సాలురా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీ లకు ఎంపికయ్యారు. జిల్లా కేం ద్రంలో జరిగిన పిఎంశ్రీ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో సాలురా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదు వుతున్న విద్యార్థులు షేక్ సమీర్, సంహిత్ లు పాల్గొని అత్యుత్తమ ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యా ర్థులను, శిక్షణ అందించిన ఫిజికల్ డైరెక్టర్ సంగీత్ రావ్ ను పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాజీ మంజూషా, ఉపాధ్యాయులు అభినందించారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై బిఆర్ఎస్ సమీక్ష సమావేశాలు

దుగ్గొండి , (సింగిడి): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు కార్యక్రమం పురోగతిపై బి ఆర్ ఎస్ పార్టీ మండలా ల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వ హిం చనున్నారు. ఈ నెల 29న గురు వారం శాసన మండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మూడు మండలాల్లో పర్యటించి ఓటరు నమోదు వివరాలను సమీక్షించ ను న్నారు. పర్యటన షెడ్యూ ల్ వివరాలు చెన్నారావుపేట మండ లం: ఉదయం 10 గంటలకు మండల పార్టీ కార్యాల యంలో సమావే శం నిర్వ హిం చను న్నారు నర్సంపేట రూరల్: మధ్యా హ్నం 1 గంటకు నర్సంపేట లోని సిటిజన్ క్లబ్‌లో సమావే శం జరగ నుం ది. ఖా నాపురం మండలం సాయంత్రం 4 గంటలకు రెడ్డి పెద్ద రంగారెడ్డి ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహిం చ నున్నారు. ఈ సమావేశాల్లో గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రి య, ఇప్పటివరకు నమోదైన ఓట్ల వివ రాలు, గ్రామాల వారీగా నమోదు పురో గతిపై సమీక్షించ నున్నారు. సం బంధి త మండలాలు, గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు, ఎమ్మెల్సీ గ్రామ ఇన్ చార్జిలు, ప్రస్తుత మరియు మాజీ ప్రజా ప్రతినిధులు ఓటరు నమో దు వివరా లతో సమావేశాలకు హాజరుకా వాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం Singidi

ఆదివారం 1-11-2026

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

విశాఖపట్నం, (సింగిడి): బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పా డింది. దక్షిణ అండమాన్ ప్రాంతంలో ఆవర్తనం ప్రభావంతో అల్పపీడనం ఏర్పడింది. మరో 24 గంటల్లో పశ్చిమ– వాయువ్య దిశగా కదిలే అవకాశం వుంది. అండమాన్ నికోబార్ దీవుల ప్రాంతంలో అల్పపీడన ప్రాంతంగా మారే అవకాశం వుంది. మరో 24 గంటల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం వుంది.

జిల్లాలో వరద బీభత్సం..

జలదిగ్బంధంలో గ్రామాలు

విజయనగరం, (సింగిడి):విజయనగరం జిల్లా లో తుఫాను బీభత్సం సృష్టించింది. పలు గ్రామాలు నీట మునిగాయి. చంద్రంపేట?వసంత గ్రామాల మధ్య గెడ్డవాగుపై ఉధృతంగా వరద ప్రవాహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. బొబ్బిలి?తెర్లాం మార్గంలో మంగళగడ్డ పొంగిపొర్లడంతో రహదారులపైకి వరద నీరు చేరింది. పార్వతీపురం మన్యం జిల్లాలోనూ వరద ఉధృతి కొనసాగుతోంది. సువర్ణ ముఖి నది వరదతో మామిడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నీట మునిగింది. వేగావతి నది ఉగ్రరూపంలో దాల్చడంతో వంతరం గ్రామం జలదిగ్బంధంలో వుండిపోయింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాల వరి, పత్తి పంటలు నీట మునిగాయి

కడప వైసీపీ మేయర్ అభ్యర్థి బండి దీప్తికి మద్దతుగా వైసిపి నేత సురేష్ బాబు ప్రచారం



కడప, (సింగిడి): కడప నగరంలో జరుగుతున్న కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా కడప వైసీపీ మేయర్ అభ్యర్థి బండి దీప్తికి మద్దతుగా వైసీపీ సీనియర్ నాయకుడు మాజీ మేయర్ కొత్తమది సురేష్ బాబు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యనీ. వెంకట సుబ్బారెడ్డి కడప నగరంలోని పదవ డివిజన్ నెహ్రూ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మేయర్ అభ్యర్థి బండి దీప్తి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ కడప నగరంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అవినీతి అక్రమాలు, దౌర్జన్యాలు ఎక్కువైనాయని వైసిపి పార్టీకి చెందిన కార్పొరేటర్ లను నామినేషన్ కూడా వేయనీకుండా అడ్డుకున్నారని ఇది వీరి చేతగానితనానికి, ప్రజాక్షేత్రంలో ఓడిపోతమనే భయంతో ఇలాంటి నీచమైన పనులకు పాల్పడ్రా రన్నారు కావునా కడప నగరంలోని ప్రజలు గమనించి తీర్పు ఇవ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు కేసీ కెనాల్ ప్రాజెక్టు మాజీ వైఎస్ చైర్మన్ ఆర్ చంద్రశేఖర్ రెడ్డి స్థానిక వైసిపి నేతలు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఏపీకి డబుల్ కష్టాలు..

అవరావతి, (సింగిడి): నీట మునిగిన పంటలను కాపాడే మార్గాలపై అధ్యయనం చేయాలని పిలుపుపూర్తిస్థాయిలో సాధారణ పరిస్థితి వచ్చేవ రకు క్షేత్రస్థాయిలోనే ఉండాలని ఆదేశాలుఅర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక, పునరుద్ధరణ చర్యలను సీఎం చంద్రబాబు సమీక్షించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన టెలీకాన్ఫ రెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో సాధారణ పరిస్థితులు నెలకొనేంత వరకు అధికార యంత్రాంగం విశ్రమిం ఓచవద్దని ఆయన మరోసారి స్పష్టం చేశారు. తుపాను నష్టంపై ప్రాథమిక నివేదికను ఇవాళ అందిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. “తుపాను సమయంలో అధికార యంత్రాంగం అద్భుతంగా పనిచేసింది. ప్రాణ, ఆస్తి నష్టాన్ని వీలైనంత వరకు తగ్గించగలిగాం. ఇప్పుడు పునరుద్ధరణ పనులపై దృష్టి సారించాలి. రేపటిలోగా



తుపాను ప్రభావిత ప్రాంతాలన్నింటిలో విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలి. ఎక్కడైనా రోడ్లపై చెట్లు, చెత్తాచెదారం ఉంటే తక్షణమే తొలగించాలి” అని ఆదేశించారు. నష్టపరిహారం చెల్లింపునకు సంబంధించి ఇప్పటికే జీవో జారీ చేశామని, పంట నష్టం మినహా మిగిలిన బాధితులందరికీ పరిహారం అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రాష్ట్రం ప్రస్తుతం రెండు రకాల విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి విశ్లేషించారు. “ఒకవైపు రాయలసీమలో ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని పంటలు వేసుకోలేని దుస్థితి ఉంది. మరోవైపు, కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో అర్నబ్ తుపాను కారణంగా వేసిన పంటలు, ఉద్యాన తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ రెండింటినీ సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలను ఆదుకోవాలి” అని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా రైతులను ఆదుకోవడంపై ప్రత్యేక దృష్టి

సాధారణ స్థితి వచ్చేవరకు విశ్రమించొద్దు: సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

అర్నబ్ తుపాను అనంతర పరిస్థితులపై సీఎం చంద్రబాబు సమీక్ష

రేపటిలోగా విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని అధికారులకు ఆదేశం

పంట నష్టం మినహా ఇతర పరిహారాన్ని వేగవంతం చేయాలని సూచన

పెట్టాలని చంద్రబాబు నొక్కి చెప్పారు. “నీట మునిగిన పంటలను ఏ మేరకు కాపాడగలమో చూడాలి. దీనిపై వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులతో కలిసి అధ్యయనం చేయాలి. పంట మట్టిపాలు కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆలోచించాలి. పడిపోయిన కొబ్బరి చెట్లు సహా ఇతర ఉద్యాన పంటల మొక్కలను తిరిగి నాటే అవకాశాలు ఉన్నాయేమో పరిశీలించాలి” అని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన రైతులకు వాటిల్లిన నష్టాన్ని భర్తీ చేసేందుకు వివిధ ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని, పంట నష్టం అంచనాలను వేగంగా పూర్తి చేసేందుకు టెక్నాలజీని వినియోగించుకోవాలని ఆదేశించారు.

ఏరియల్ సర్వే ద్వారా సీఎం పంట నష్టం పరిశీలన

కాకినాడ, (సింగిడి):
సీఎం చంద్రబాబు ప్రయాణ మార్గంలో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ జిల్లాల వ్యాప్తంగా తుపాను విధ్వంసాన్ని పరిశీలించారు. నిమ్మ కూరు, పామర్రు, బంటుమిల్లి, నరసాపురం, పాలకొల్లు, అమలాపురం, కాట్రేనికోన పరిసరాల్లో ఏరియల్ వ్యూ నిర్వహించారు. వర్షాలకు నీటమునిగిన వరిచేలు, నేలకొరిగిన అరటి, కొబ్బరి తోటలు, తీవ్రంగా దెబ్బతిన్న ఆక్వా చెరువులను సీఎం పరిశీలించారు. దారిపొడవునా సీఎం సెక్రటరీ ప్రద్యుమ్న ఏయే ప్రాంతాల్లో ఎంత మేరకు నష్టం వాటిల్లిందనే వివరాలను సీఎంకు మ్యాప్‌లు, ప్రాథ మిక గణాంకాల ద్వారా వివరించారు. తుపాను దెబ్బకు ఆర్థికంగా నష్టపోయిన చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్ర మలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటించింది. రూ. 40 లక్షల లోపు టర్నోవర్ ఉన్న చిన్న తరహా సంస్థలకు రూ. 50,000 ఆర్థిక సాయం ప్రకటించింది. రూ. 40 లక్షల నుంచి రూ. 1.5 కోట్ల టర్నోవర్ ఉన్న ఓఓఇలకు రూ. 1,00,000 సాయం, రూ. 1.5 కోట్లకు పైగా టర్నోవర్ కలిగిన పరిశ్రమలకు రూ. 1,50,000 సాయం అందజేయనున్నట్లు తెలిపింది. అర్నబ్ తుపాను నష్టం నుంచి ఇంకా తేరుకోకముందే బంగాళాఖాతంలో మరొక అల్పపీడనం ముప్పు పొంచి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దక్షిణ అండమాన్ సముద్రం పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని పేర్కొంది. ఇది రాబోయే 24 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ అల్పపీడనంగా మారుతుందని స్పష్టం చేసింది. తదుపరి 24 గంటల్లో ఇది ఆగ్నేయ బంగాళాఖాతం పరిధిలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో నవంబర్ 1, 2 తేదీల్లో కోస్తాంధ్ర వ్యాప్తంగా అక్కడక్కడ మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ తెలిపింది. రైతులు, తీరప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

ప్రశాంతయుతంగా ప్రాదేశిక ఎన్నికల నిర్వహణకు ముందస్తు చర్యలు చేపట్టాం

విజయనగరం జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్



విజయనగరం,(సింగిడి):జిల్లాలో మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాం తంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ తెలి పారు.జిల్లా ఎస్పీ మాట్లాడతూ జిల్లాలో బొడ్డవర, కందివలస, మోదవలస, చింతలపాలెం, కొట్టక్కి, పిట్టాడ, పొగిరి వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, వాహన తనిఖీలను నిరంతరం చేపడుతున్నా మన్నారు. బ్యాంకు భద్రత విధులకు వినియోగించే 67 లైసెన్స్ తుపాకులు మినహా మిగిలిన 340 లైసెన్స్ తుపాకులను స్వాధీనం చేసుకున్నామన్నారు. విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్, బొబ్బిలి మున్సిపాల్టీ, నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలో ఎన్నికలు నిర్వహించే అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, భద్రత ఏర్పాట్ల ను సమీక్షించామన్నారు. గత ఎన్నికలను, ప్రస్తుత పరిస్థితులకు బేరీజు చేసుకొని హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్, నార్మల్‌పోలింగ్‌లోకేషన్స్‌గా విభజించి, అందుకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత చర్యలు చేపట్టామన్నారు.??ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ఎటువంటి అవకాశం లేకుం డా లాడ్జీలు, వాహన తనిఖీలు చేపట్టి, అనుమా ఓనాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టామన్నా రు.ఎక్కువ మొత్తంలో నగదు లావాదేవీలు జరిపే వ్యక్తుల బ్యాంకు ఖాతాలపై ప్రత్యేకంగా నిఘా పెట్టామన్నారు. సంస్థాగత ఎన్నికల నిర్వహణలో భాగంగా క్షేత్ర స్థాయిలో అల్లర్లకు పాల్పడే వ్యక్తులను పార్టీలకు అతీతంగా 20 వేల మందికి పైగా గుర్తించి, వారిని మంచి ప్రవర్తన కోసం బైండోవరు చేయడమైందన్నారు. హైపర్ సెన్సిటివ్ గ్రామాల్లో పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి, ఎన్నికల్లో శాంతియుతంగా వ్యవహ రించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించా మన్నారు. హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్ గ్రామాల్లో సద్భావన సభలు నిర్వహించి, ఎన్నికలలో తగాదాలు పడవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించ వద్దని, పోలీసుశాఖకు సహకరిం చాలని కోరామన్నారు. గ్రామాల్లో పోలీసు అధికా రులు, దత్తత పోలీసులు రాత్రి బస చేసి, గ్రామాల్లో శాంతిభద్రతల పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నామన్నారు. బైండోవరు చేసిన వ్యక్తుల నుండి మంచి ప్రవర్తనకు గాను రూ. 2–3 లక్షల వరకు వ్యక్తిగత పూచీకత్తుగా సెక్యూరిటీ బాండ్లను తీసుకొని, ఎన్నికల వివాదాల్లో పాల్గొంటే, సదరు మొత్తాన్ని చెల్లించే విధంగా చర్యలు చేపట్టామన్నారు.

అండమాన్ సముద్రంలో కొత్త అల్పపీడనం

విశాఖపట్టణం, (సింగిడి):

అర్నబ్' తుపాను సృష్టించిన విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరం ఇంకా కోలుకోకముందే మరో ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో కొత్తగా ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి రాష్ట్రం వైపు కదిలే అవకాశం ఉండటంతో తీర ప్రాంత ప్రజలు, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించిన తాజా సమాచారం ప్రకారం, దక్షిణ అండమాన్ సముద్రం పరిసర ప్రాంతాల్లో ఒక అల్పపీడనం ఏర్పడింది. ఇది రానున్న 24 గంటల్లో పశ్చిమ–వాయవ్య దిశగా పయనిస్తూ తీవ్ర అల్పపీడనంగా బలపడనుంది. ఆ తర్వాత మరో 24 గంటల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా కేంద్రీకృతమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ వాతావరణ వ్యవస్థ మరింత బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు పయనించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో నవంబర్ 2, 3 తేదీల్లో ఉత్తర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.ఇప్పటికే 'అర్నబ్' తుపాను కారణంగా పంట నష్టం, ఆస్తి నష్టంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న కోస్తా జిల్లాల ప్రజలను ఈ కొత్త హెచ్చరిక మరింత ఆందోళనకు గురిచేస్తోంది. రానున్న రోజుల్లో దీని తీవ్రత, కదలికలపై మరింత స్పష్టత వస్తుందని అధికారులు పేర్కొన్నారు.వాతావరణ శాఖ, విపత్తుల నిర్వహణ సంస్థ అంచనాల ప్రకారం, ఈ అల్పపీడనం ఆ తదుపరి 24 గంటల్లో మరింత బలపడి ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్ర ప్రాంతాలపై తీవ్ర వాయుగుండంగా కేంద్రీకృతమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ ఉపరితల ఆవర్తనంలో వస్తున్న తీవ్ర మార్పుల వల్ల నవంబర్ 1, 2 తేదీలలో కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. సముద్రంలో ఉష్ణోగ్రతలు అనుకూలంగా ఉండటంతో ఈ వ్యవస్థ మరింత బలపడి మరో పూర్తిస్థాయి తుఫాన్‌గా మారే ప్రమాదం ఉందా అనే కోణంలో శాస్త్రవేత్తలు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.
ఇప్పటికే ఆర్నాబ్ తుఫాన్ ధాటికి తీరప్రాంత జిల్లాల్లో వేలాది ఎకరాల్లో పంటలు నీటమునిగి రైతాంగం తీవ్ర నష్టాల్లో కూరుకుపోయింది. ఉత్తరాంధ్ర, ఉమ్మడి గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వరి, తోటపంటలు చేతికి వచ్చే సమయంలో తుఫాన్ తుడిచిపెట్టేసింది. ఈ దెబ్బ నుంచి కోలుకోకముందే నవంబర్ మొదటి వారంలో మళ్లీ భారీ వర్ష సూచనలు వెలువడటంతో గ్రామీణ ప్రాంతాల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. అక్టోబర్ నుండి డిసెంబర్ మధ్య కాలం బంగాళాఖాతంలో తుఫాన్‌లు ఉద్భవించే ఆవర్తన కాలం కావడం వల్ల, అండమాన్ పరిసరాల్లో ఏర్పడే ప్రతి అల్పపీడనం తుఫాన్‌గా మారే అవకాశాలను తోసిపుచ్చలేమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ కొత్త వాయుగుండం ఏ దిశగా పయనిస్తుంది, ఏ తీరాన్ని తాకుతుంది అనే అంశంపై రానున్న 48 గంటల్లో పూర్తి స్పష్టత రానుంది. అయితే ప్రస్తుతపు అంచనాల ప్రకారం, తుఫాన్ రూపం దాల్చినా లేదా వాయుగుండంగా పరిమితమైనా.. ఏపీ తీరప్రాంతంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురవడం ఖాయంగా కనిపిస్తోంది. దీనితో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. సముద్రంలో వేటలో ఉన్న మత్స్యకారులు తక్షణమే తీరానికి తిరిగిరావాలని, ఆగ్నేయ, మధ్య బంగాళాఖాతం వైపు వేటకు వెళ్లకూడదని సూచించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, స్థానిక జిల్లాల యంత్రాంగాన్ని అలర్ట్ చేశారు. రానున్న రోజుల్లో ప్రకంపనలు సృష్టించేలా కనిపిస్తున్న ఈ నూతన వాతావరణ వ్యవస్థ తుఫాన్‌గా మారుతుందా లేక సాధారణ వర్షాలతో సమసిపోతుందా అనే దానిపై ఐఎమ్‌డీ ఇచ్చే తదుపరి బులెటిన్లు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

కారు ఢీకొని టూరిజం ఉద్యోగికి తీవ్ర గాయాలు



మదనపల్లె, (సింగిడి): అన్నమయ్య జిల్లాలోని హార్సిలీహిల్స్ ఘాట్ రోడ్డులో గురువారం కారు బైకును ఢీ కొట్టడంతో ఏపీ టూరిజం ఉద్యోగికి తీవ్ర గాయా లయ్యాయి. బాదితుడు తిరుపతి కొర్లగుంటకు చెందిన చెన్నారెడ్డి కుమారుడు సి. ప్రభాకర్ రెడ్డి (55) హార్సిలీ హిల్స్‌పైన ఏపీ టూరిజంలో పని చేస్తున్నారు. బైకుపై కొండపైకి వెళ్తుండగా, పైనుంచి వస్తున్న కారు ఢీకొని కాలు విరిగింది. క్షతగాత్రుడిని అదే కారులో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారు మదనపల్లె సబ్ కలెక్టరేట్ సిబ్బందిదని బాధితుడు చెబుతుండగా, సిబ్బంది మాత్రం రోడ్డుపై పడి ఉంటే తాము తీసుకొచ్చా మంటున్నారు.

పోయిన ఫోన్.. పోలీసుల చొరవతో ఊరట

మంచిర్యాల, (సింగిడి):మొబైల్ ఫోన్ పోతే అది కేవలం ఓ వస్తువును కోల్పోవడం మాత్రమే కాదు.. అందులో దాచు కున్న వ్యక్తిగత సమాచారం, జ్ఞాపకాలు, పరిచయాలు, అవసరమైన వివరాలు దూరమయ్యాయన్న బాధ కూడా వెంటాడుతుంది. అలాంటి పరిస్థితిలో ఫోన్ తిరిగి దొరుకుతుందో లేదోనన్న ఆందోళన సహజం. సరిగ్గా ఇలాంటి ఇబ్బందినే ఎదుర్కొన్న ఓ బాధితుడికి నస్పూర్ పోలీసులు అండగా నిలిచారు. ఆయన ఫిర్యాదును స్వీకరించి, సాంకేతిక పరిజ్ఞానంతో మొబైల్ ఆచూకీ కనుగొని తిరిగి అంద జేశారు. పోగొట్టుకున్న ఫోన్‌తోపాటు బాధితుడిలో భరోసాను నింపా రు. సీసీసీ నస్పూర్ మార్కెట్‌లో కృష్ణ చందర్ తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకు న్నాడు. ఫోన్ కనిపించకపోవ డంతో ఆందోళనకు గురైన ఆయన నస్పూర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. బాధి తుడి సమస్యను గుర్తించిన పోలీసులు ఫోన్ ఆచూకీ కనుగొనేం దుకు చర్యలు చేపట్టారు. ఫిర్యాదును నమోదు చేయడంతోనే సరిపెట్ట కుండా, మొబైల్‌ను



గుర్తించి బాధితుడికి తిరిగి అందించడంపై దృష్టి సారించారు.
సాంకేతికతతో ఆచూకీ..
బాధ్యతతో అప్పగింత..
ఎస్ఐ ఎం.డి. తహసీనుద్దీన్ ఆధ్వర్యంలో సీఈఐఆర్ కానిస్టేబుల్ బ్రహ్మచారి మొబైల్ ఆచూకీ కోసం ప్రయత్నించారు. కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్‌లో ఫోన్ వివరాలను నమోదు చేసి, సాంకేతిక పరిజ్ఞానం సాయంతో దాని కదలికలను గుర్తించే ప్రక్రియ చేపట్టారు. మరో సిమ్ కార్డు వినియోగంలో ఉన్న ఆ మొబైల్ మందమర్రిలో ఉన్నట్లు గుర్తించారు. అనంతరం ఫోన్‌ను స్వాధీనం చేసుకుని బాధితుడికి తిరిగి అందజేశారు. పోగొట్టుకున్న ఫోన్ తిరిగి చేతికి అందడంతో బాధితు డికి ఊరట లభించింది. ఫోన్ దొరకదేమోనన్న ఆందోళనకు తెరప డింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంతో పాటు బాధితుడి సమస్య పరిష్కారమయ్యే వరకు పోలీసులు చూపిన చొరవ ఈ ఘటనలో ప్రత్యేకంగా నిలిచింది. ప్రజలకు ఇబ్బంది ఎదురైనప్పుడు వారి సమస్యను అర్థం చేసుకుని స్పందించడం, సాధ్యమైనంతవరకు పరిష్కారం చూపడం పోలీసుల బాధ్యత. ఈ ఘటనలో ఫిర్యాదుదారు డి సమస్యకు పరిష్కారం చూపుతూ పోలీసులు అదే బాధ్యతను చాటారు. బాధితుడికి మొబైల్ ఫోన్‌ను తిరిగి అందించడం ద్వారా పోలీ సుల సేవలో సాంకేతికతతోపాటు మానవీయ స్పందన కూడా కీలక మని నిరూపించారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నవారు ఆందో ళన చెందకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.

విద్యార్థుల్లో అవినీతి వ్యతిరేక చైతన్యం..

ఎన్‌టీపీసీ ప్రత్యేక కార్యాచరణ!

చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలతో నైతిక విలువలపై అవగాహన

విజేతలకు పురస్కారాలు.. నిజాయితీ, పారదర్శకతకు సమగ్రత ప్రతిజ్ఞ

రామగుండం, (సింగిడి):సమాజంలో అవినీతికి తావులేకుండా చేయాలంటే విద్యార్థి దశ నుంచే నిజాయితీ, నైతికత, బాధ్యతాయుత ప్రవర్తనపై అవగా హన కల్పించాల్సిన అవసరం ఉందని భావిస్తూ ఎన్‌టీపీసీ రామగుండం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రివెంటివ్ విజిలెన్స్ అవేర్‌నెస్ క్యాంపెయిన్--2026లో భాగంగా టౌన్‌షిప్‌లోని కేంద్రీయ విద్యాలయం, సెయింట్ క్లేర్ స్కూల్, చిన్మయ స్కూల్‌లలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి వారిలో విజిలెన్స్‌పై చైతన్యం నిం పింది.విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్స హించడంతో పాటు సమగ్రత, పారదర్శకత, నిజాయితీ, అవినీతి నివారణ వంటి అంశాలను వారికి చేరువ చేసేం దుకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వపోటీలను ఏర్పాటు



చేశారు. ఆయా అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను ప్రతిభావంతంగా వ్యక్తీకరించేలా కార్యక్రమాలను నిర్వ హించారు. ఎన్‌టీపీసీ విజిలెన్స్ విభాగం ఏజీఎం రాజీత్ కుమార్ గుండా మార్గదర్శకత్వంలో ఈ కార్యక్ర మాలు కొనసాగాయి. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలను గురువారం ఘనంగా అభినందించి సత్కరిం చారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో ముందస్తు విజిలెన్స్ చర్యల ఆవశ్యకతను, విధుల్లో పారద ర్శకత పాటించడం ద్వారా అవినీతిని ఎలా నిరోధించవచ్చో వివరించారు. వ్యక్తిగత జీవితంలోనూ, భవిష్యత్తులో చేపట్టే బాధ్యతల్లోనూ నైతిక ప్రమాణాలను పాటించాలని విద్యా



ర్థులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఇతర పాల్గొన్నవారితో సమగ్రత ప్రతిజ్ఞ చేయించారు. నిజాయితీకి కట్టుబడి ఉండటం, పారదర్శకంగా వ్యవహ రించడం, అవినీతికి దూరంగా ఉండటం వంటి విలువలను తమ జీవితాల్లో ఆచరించాల ని ప్రతిజ్ఞ ద్వారా సంకల్పిం చారు.విద్యార్థుల్లో విలువలతో కూడిన ఆలోచనా విధానాన్ని పెంపొందించడం ద్వారా భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులను తయారు చేయ వచ్చని ఎన్‌టీపీసీ రామగుండం తన కార్యక్రమాల ద్వారా చాటిచెబుతోంది. యువతలో అవినీతి వ్యతిరేక చైతన్యాన్ని పెంపొందిస్తూ, నిజాయితీ, జవాబుదారీతనం, పార దర్శకతకు ప్రాధాన్యతనిచ్చే సమాజ నిర్మాణానికి సంస్థ కృషి చేస్తోంది.

మాదకద్రవ్యాల నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి : కలెక్టర్ హరిత



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, (సింగిడి): జిల్లాలో గంజాయి సాగు, మాదకద్రవ్యాల రవాణా, వినియోగాన్ని అరికట్టేం దుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కె.హరిత ఆదేశించారు. మాదకద్రవ్యాల నియంత్రణపై గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్పీ నితికాపంత్, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గంజాయి సాగు, రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళా శాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. హోటళ్లు, దాబాల్లో తనిఖీలు నిర్వహించాలని, మందుల దుకాణాల్లో నిషేధిత, అధిక మోతాదు ఔషధాల విక్రయాలపై నిఘా పెట్టాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా విద్యాసంస్థల్లో సదస్సులు ఏర్పాటు చేసి పొగాకు రహిత సంస్థలుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి సాగు, రవాణాపై ఈ నెలలో తనిఖీలు నిర్వహించి 16 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ నితికాపంత్ తెలిపారు. గంజాయి సాగు చేసేవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల సాగు, రవాణా, వినియోగంపై నిరంతరం నిఘా కొనసాగిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగేంద్ర, మాధ్యమిక విద్యాధికారి కల్యాణి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలకు రక్తదానంతో ఘన నివాళి..

పెద్దపల్లిలో 350 మంది రక్తదానం!

డీసీపీ భూక్య రామ్‌రెడ్డి పిలుపు..

104వసారి రక్తదానం చేసిన రాజకుమార్‌కు ఘన సన్మానం

పెద్దపల్లి, (సింగిడి):పోలీసు అమరవీరుల త్యాగాలు సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజాసేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడమే వారికి అర్పించే అసలైన నివాళి అని డీసీపీ భూక్య రామ్‌రెడ్డి అన్నారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడే అవకాశం ప్రతి ఒక్కరికీ ఉందని, యువత సామాజిక బాధ్యతతో స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని అమర చందు కళ్యాణ మండపంలో గురువారం పెద్దపల్లి డివిజన్ పోలీసులు, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ రామ్‌రెడ్డి శిబిరాన్ని ప్రోత్సహిస్తూ రక్తదాతలను అభినందించారు. ఈ

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం 1-11-2026

హామీలు అమలు చేయాలి.. లేదంటే పోరాటమే



మంచిర్యాల, (సింగిడి): సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం.. హక్కుల పరిరక్షణే లక్ష్యంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) పోరాటాలకు సిద్ధమవుతోంది. ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీల అమలులో జాప్యం, గనుల్లో నెలకొన్న సమస్యలు, అనారోగ్యంతో విధులకు దూరమవుతున్న కార్మికుల ఇబ్బందులపై సంఘం నాయకులు గళమెత్తారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా దశలవారీ పోరాట కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. శ్రీరాంపూర్ ఏరియాలోని నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో బండి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన టీబీజీకేఎస్ ఏరియా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం, గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని వారు విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానాలపై సంబంధిత సంఘాలు ఆశించిన స్థాయిలో స్పందించడం లేదని ఆరోపించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంతోపాటు ఇచ్చిన హామీల అమలుకు ఒత్తిడి తీసుకొచ్చేందుకు సింగరేణి వ్యాప్తంగా దశలవారీ పోరాటాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనారోగ్య సమస్యలతో విధులు నిర్వహించలేక ఇబ్బందులు పడుతున్న కార్మికులకు మెడికల్ బోర్డు నిర్వహణ కీలకమని పేర్కొన్నారు. అక్టోబరు నెలలో మెడికల్ బోర్డు నిర్వహించకపోవడంతో అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులు, ఉన్నత వైద్య సేవల కోసం రిఫరల్‌కు వెళ్లిన వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్మికుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గనుల్లో పనిచేసే కార్మికులకు అవసరమైన వ్యక్తిగత రక్షణ పరికరాలు (పీపీఈ కిట్లు), నాణ్యమైన పనిముట్లు అందుబాటులో ఉంచాలని నాయకులు సూచించారు. పని ప్రదేశాల్లో సరిపడా గాలి, నీటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్మికుల భద్రతతోపాటు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడాలని నిర్ణయించారు. విధి నిర్వహణలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి యాజమాన్యంతో చర్చించాలని సంఘం శ్రేణులకు సూచించారు.

క్షేత్రస్థాయిలో యూనియన్ బలోపేతం

సింగరేణిలో అతిపెద్ద ఏరియాల్లో ఒకటైన శ్రీరాంపూర్‌లో సంఘం సభ్యత్వాన్ని మరింత పెంచాలని నాయకులు లక్ష్యంగా నిర్దేశించారు. ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో ఎక్కువ మంది సభ్యులతో ఫిట్ కమిటీలు నిర్వహించాలని సూచించారు. కార్మికులకు యూనియన్ ప్రతినిధులు నిత్యం అందుబాటులో ఉండాలని, ఫిట్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి యాజమాన్యంతో చర్చల ద్వారా పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.

పీటీ స్వామికి నివాళి

సమావేశం ప్రారంభంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, టీబీజీకేఎస్ మాజీ అధ్యక్షుడు దివంగత పీటీ స్వామికి నాయకులు నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పెట్టం లక్ష్మణ్, కేంద్ర జాయింట్ సెక్రటరీలు పానుగంటి సత్తయ్య, పొగాకు రమేష్, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి అన్వేష్‌రెడ్డి, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎండీ లాలా, గడ్డం వెంకట్‌రెడ్డి, కార్యవర్గ సభ్యుడు నీలం సదయ్య, ఏరియా కార్యదర్శులు గడ్డం మైపాల్‌రెడ్డి, గొర్ల సంతోష్, వెంగళ కుమారస్వామి, ఉత్తేజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, కోశాధికారి చిలుకూరు జగదీష్, వివిధ గనుల ఫిట్, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు.. పేదింటి సంక్షేమానికి వారధి

మేయర్ ధర్ని మధుకర్



మంచిర్యాల,(సింగిడి): సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలంలో అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టింది. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2, 10 వ డివిజన్లలో గురువారం డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మేయర్ ధర్ని మధుకర్, నస్పూర్ ఎమ్మార్వో సంతోష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ఫలాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఒక పూట భోజనం కోసం ఆందోళన చెందే నిరుపేద కుటుంబాలకు రేషన్ బియ్యం ఎంతో విలువైనదని చెప్పవచ్చు. రోజువారీ కూలీపై ఆధారపడే కార్మికులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, నిరుపేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంలో రేషన్ కార్డులు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. కుటుంబానికి అవసరమైన నిత్యావసరాలను సమకూర్చుకోవడంలో ఎదురయ్యే ఆర్థిక భారాన్ని కొంతవరకు తగ్గించడంలో ఇవి తోడ్పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందడం ఎంతో అవసరమని, సాంకేతిక మార్పుల కారణంగా నిజమైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని మానవీయ కోణంలో గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతను పెంచడంతో పాటు, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రయోజనాలు అందించేందుకు డిజిటల్ విధానం దోహదపడుతుందని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాన్య ప్రజల సంక్షేమానికి ఉపయోగించడం ద్వారా ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయవచ్చన్నారు. తెల్ల రేషన్ కార్డు అనేది కేవలం ఒక గుర్తింపు పత్రం మాత్రమే కాదని.. అనేక నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం కల్పించే ముఖ్యమైన ఆధారమని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అర్హులైన వారు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పేద కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందించడం అంటే ఆర్థిక తోడ్పాటు కల్పించడమే కాదు.. వారు గౌరవంగా జీవించేందుకు భరోసా ఇవ్వడం కూడా. ఒక కుటుంబానికి సకాలంలో రేషన్ కార్డు అందితే, ఆ కుటుంబానికి ఆహార భద్రతతో పాటు ఇతర అర్హతల ఆధారంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం కూడా లభిస్తుంది. అందువల్ల ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు కాగితాలకే పరిమితం కాకుండా, అవసరమైన ప్రతి ఇంటి గడపకు చేరాలి. అర్హులైన వారు కార్యాల యాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడకుండా, వారి సమస్యలను మానవీయ దృక్పథంతో పరిష్కరించాలి. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేదలు, నిరక్షరాస్యులు ప్రభుత్వ సేవలను పొందడంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన సహకారం అందించాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాల అసలైన స్ఫూర్తి చివరి అర్హుడికి కూడా ప్రయోజనం అందినప్పుడే నెరవేరుతుంది. పేదల ఆకలి తీర్చి, వారి జీవితాల్లో భరోసా నింపే దిశగా డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉపయోగపడాలని స్థానికులు ఆశిస్తున్నారు.

ఎల్లంపల్లి నిర్వాసితులకు అండగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్!

ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి మార్గం సుగమం!

ఎల్లంపల్లి-పోట్యాల భూ నిర్వాసితుల సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చొరవ

గ్రామ ప్రజల హర్షం.. మాజీ సర్పంచ్ నీరజ-వెంకటేష్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు



గోదావరిఖని, (సింగిడి): ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎల్లంపల్లి--పోట్యాల భూ నిర్వాసి తుల సమస్య పరిష్కార దిశగా అడుగులు పడటంతో గ్రామ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అర్హులైన నిర్వాసిత కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ (పునరావాసం, పునరుద్ధరణ) ప్యాకేజీ అందేలా చొరవ చూపిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్‌కు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నిర్వాసితుల పక్షాన ఎమ్మెల్యే చొరవ

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల పరిధిలోని ఎల్లంపల్లి, పోట్యాల గ్రామాలకు చెందిన భూ నిర్వాసిత కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చూపిన చొరవను గ్రామస్తులు అభినందించారు. అర్హులైన కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించేందుకు ఆయన చేసిన కృషి తమకు ఆశలు కల్పించిందని పేర్కొన్నారు. నిర్వాసితులకు న్యాయం జరగాలనే లక్ష్యంతో సమస్యను పరిష్కార దిశగా తీసుకెళ్లడం అభినందనీయమని తెలిపారు.

గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు

ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎదులాపురం నీరజ-వెంకటేష్ గ్రామ ప్రజల తరపున ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. భూములు కోల్పోయి పునరావాస ప్రయోజనాల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు అండగా నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు గుర్తించి పరిష్కారానికి చొరవ తీసుకోవడం ప్రజలకు ఎంతో ఊరటనిస్తుందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఎల్లంపల్లి--పోట్యాల నిర్వాసితుల సమస్యలతో పాటు భవిష్యత్తులో గ్రామ ప్రజలు ఎదుర్కొనే ఇతర సమస్యల పరిష్కారానికి కూడా ఎమ్మెల్యే ఇదే విధంగా సహకరించాలని కోరారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ విషయంలో అర్హులైన కుటుంబాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు కొనసాగాలని ఆకాంక్షిస్తూ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

నాణ్యమైన విత్తనమే అధిక దిగుబడికి పునాది..

శాస్త్రీయ విత్తనోత్పత్తితో రైతులకు మెరుగైన ఆదాయం..

నాబార్డు, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు





సుల్తానాబాద్, (సింగిడి): రైతులు నాణ్యమైన విత్తనోత్పత్తి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావా లనే లక్ష్యంతో నాబార్డు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్రవ్యవ సాయ విశ్వ విద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో సుల్తానాబా ద్ ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం ద్వా రా రైతులకు అవగాహన సద స్సు నిర్వహించా రు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతి థిగా హాజరైన పెద్దపల్లి రైతు విజ్ఞా న కేంద్రం శాస్త్రవేత్త, సమ న్వ యకర్త డాక్టర్ ఓదెల సంపత్ మాట్లాడుతూ.. శా స్త్రీయ పద్ధతుల్లో నాణ్య మైన విత్తనాలను ఉత్ప త్తి చేస్తే రైతులకు మెరుగైన ఆదాయం లభి స్తుం దని తెలిపారు. నాణ్య మైన విత్తనమే అధిక దిగుబడికి పునాది అని పేర్కొన్నారు. సహకార సం ఘాల ద్వారా విత్తనోత్పత్తిని ప్రోత్సహించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సంచాలకుడు బండ గోపాల్, కార్యదర్శి బూరుగు సంతోష్‌కుమా ర్, సిబ్బంది శ్యామ్, రాజుతో పాటు పలువురు రై తులు పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో పెద్దపేట..

ఆర్వోబీ వరకు 40 ఫీట్ల రోడ్డు!

రచ్చగుట్టను రైతుల అవసరాలకు, యువత క్రీడలకు వినియోగించేలా ప్రణాళిక

క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

డీపీఆర్, వ్యయ అంచనాల తయారీకి అధికారులకు ఆదేశాలు





రామగుండం,(సింగిడి): రామగుండం నియోజక వర్గంలో ప్రజలకు మెరుగైన రవాణా సదుపా యాలు కల్పించడంతో పాటు రైతులు, యువతకు ప్రయోజనం చేకూర్చేలా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఇందులో భాగంగా రామ గుండం, రాయదండి, పెద్దంపేట మీదుగా పెద్దంపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) వరకు 40 అడుగుల వెడల్పుతో రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పెద్దంపేట రచ్చగుట్టను అభివృద్ధి చేసి వరిధాన్యం కొనుగోలు కేంద్రం, క్రీడా మైదానంగా మార్చేందుకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పెద్దంపేట రచ్చగుట్టను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే.. ప్రస్తుతం ఉన్న స్థలాన్ని చదును చేసి ప్రజోపయోగ కార్యక్రమాలకు అనువుగా తీర్చిదిద్దాలని సూచించారు. రైతులకు ధాన్యం విక్రయాల సమయంలో సౌకర్యాలు కల్పించేలా మోడల్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, స్థానిక యువతకు క్రీడా మైదానం అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. రామగుండం గ్రామం నుంచి రాయదండి, పెద్దంపేట మీదుగా పెద్దంపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి వరకు 40 అడుగుల వెడల్పుతో రహదారి నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతిపాదిత రహదారికి సంబంధించి సాంకేతిక అంశాలను పరిశీలించి, నిర్మాణానికి ఎంత వ్యయం అవుతుందో అంచనా వేసి నివేదిక అందించా లని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇంజినీరింగ్, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదిత పనుల సాధ్యాసాధ్యాలను పరిశీలించి తదుపరి కార్యాచరణకు సిద్ధం కావాలని పేర్కొన్నారు. ఈ పర్యటనలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, డీసీసీ అధికార ప్రతినిధి పెండ్యాల మహేశ్, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, అంతర్గాం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం కిరణ్ గౌడ్, అంతర్గాం తహసీల్దార్ ప్రసాద్, ఎంపీవో వేణు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వకీల్ పల్లి భూగర్భ గనిలో భద్రతా ప్రమాణాలపై ఉన్నతస్థాయి తనిఖీ

జీరో యాక్సిడెంట్ లక్ష్యంగా అప్రమత్తంగా పనిచేయాలి : మైన్స్ సేఫ్టీ అధికారులు



యైటింక్లైన్ కాలనీ, (సింగిడి): సింగరేణి సంస్థ రామ గుండం రీజియన్ పరిధిలోని ఆర్జీ-2 ఏరియాకు చెందిన వకీల్ పల్లి (వికెపి) భూగర్భ గనిలో భద్రతా ప్రమాణాలపై ఉన్నతస్థాయి తనిఖీ నిర్వహించారు. హైదరాబాద్ రీజియన్-2 డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ సర్కిల్ శ్రీష్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ దీపక్ ప్రభాకర్ గురువారం గనిని సందర్శించి వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గనిలోని సిఓ2 ప్లాంట్ పనితీరు, మెయిన్ ఫ్యాన్ హౌస్‌లోని వెంటిలేషన్ వ్యవస్థ సామర్థ్యం, కోల్ బంకర్ల నిర్వహణ తీరును అధికారులు పరిశీలించారు. అనంతరం భూగర్భ గనిలో రూఫ్ సపోర్ట్ సిస్టమ్, గ్యాస్ మానిటరింగ్ విధానం, కార్మికులు పాటిస్తున్న భద్రతా ప్రమాణాలు, రోజువారీ బొగ్గు ఉత్పత్తి వివరాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గనిలో భద్రతా ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్న అధికారులు, జీరో యాక్సిడెంట్ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వారికి నిరంతరం భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, నిబంధనలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ టి. లక్ష్మీపతి గౌడ్, వకీల్ పల్లి గని ఏజెంట్ నెహ్రూ, మేనేజర్ మల్లేశం, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ విజయ్ కుమార్, సేఫ్టీ ఆఫీసర్ రామ్ కుమార్‌తో పాటు గని అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్జీ-2లో క్వార్టర్ల కేటాయింపు.. పారదర్శకంగా కౌన్సిలింగ్

సీనియారిటీ ప్రాతిపదికన కేటాయింపులు..

17 మంది ఉద్యోగులు క్వార్టర్ల ఎంపిక



యైటింక్లైన్ కాలనీ, (సింగిడి): సింగరేణి ఆర్జీ-2 ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఆర్జీ-2 ఏరియాలోని సెక్టార్-3 కాలనీలో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కోసం గురువారం పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆర్జీ-2 ఏరియాతో పాటు ఆర్జీ-3 ఏరియా లోని ఓసీపీ-1, ఆర్జీ-1 ఏరియాలోని జేడీకే-11 ఇంక్లైన్‌కు చెందిన అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించేందుకు ఈ ప్రక్రియ చేపట్టారు. యైటింక్లైన్ కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన ఈ కౌన్సిలింగ్‌లో సెక్టార్-3 కాలనీకి చెందిన మొత్తం 502 క్వార్టర్లు అందుబాటులో ఉండగా, వాటి కేటాయింపు కోసం 90 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. సీనియారిటీ ప్రాతిపదికన నిర్వహించిన కౌన్సిలింగ్‌కు 27 మంది ఉద్యోగులు హాజరుకాగా, వారిలో 17 మంది తమకు నచ్చిన క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఓ టు జీఎం మాలోతు రాముడు మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమా నికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. క్వార్టర్ల కేటాయింపు ప్రక్రియను ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా, పూర్తి పారదర్శ కంగా, సీనియారిటీ ప్రాతిపదికన నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఉద్యోగులకు మెరుగైన నివాస సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి పని సామర్థ్యం పెరిగి, సంస్థ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఉద్యోగికి న్యాయం జరిగేలా యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ గంధం సాంబశివరావు, సీనియర్ పీఓ (ప) సింగ్ శ్రీని వాస్, సివిల్ ఈఈ సోనియా, క్వార్టర్ సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ మమ త, షిఫ్ట్ జమేదార్ తక్కళ్ల రాములు, క్వార్టర్ సెక్షన్ గార్డ్ రాజ్ కుమార్, సేవాసమితి కో-ఆర్డినేటర్ గొరై అనూష తదితరులు పాల్గొన్నారు.

వృథాగా పోతున్న కాళేశ్వరం జలాలు..

రైతుల కోసం 400 కిలో మీటర్ల సైకిల్ యాత్ర

ప్రభుత్వానికి కను విప్పు కలగాలి

బిఆర్ఎస్ నాయకుడు ఆరెపల్లి సర్వేశ్

ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి నివారణకు కాళేశ్వరం జలాలు ఎత్తిపోసి పంటలను కాపాడాలి





సుల్తానాబాద్, (సింగిడి): రైతుల పంటలు ఎండిపోకుండా కాపాడా లనే ల క్ష్యంతో వృథాగా పోతున్న కాళేశ్వ రం జలాలను వినియోగంలోకి తీసుకురా వాలని డిమాండ్ చే స్తూ బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన సైకిల్ యాత్రలో సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రానికి చెందిన ఆ రేపల్లి సర్వేశ్ చురుకుగా పాల్గొంటున్నారు. మేడి గడ్డ నుంచి కొండపోచమ్మ సాగర్ వర కు సుమారు 400 కిలో మీటర్ల మేరసాగు తున్న ఈయాత్ర ద్వా రా కాంగ్రెస్ ప్రభు త్వానికి కనువిప్పు కలగాలని ఆ యన ఆకాంక్షిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా కొనసాగుతున్న సర్వేశ్, రైతుల ప్రయోజనాల కోసం చేపట్టిన ఈ యాత్రలో భాగస్వామిగా నిలిచారు. ఎల్‌నినో ప్ర భావంతో నీటి ఎద్దడి ఏర్పడే పరిస్థితులను దృష్టి లో ఉంచుకుని, కాళేశ్వరం జలాలను ఎత్తిపోసి సాగునీటి అవసరాలకు వినియోగించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. విలువైన జలాలు వృథాగా పోకుండా చర్యలు చేపట్టి, సాగునీరు అందించి రైతుల పంటలను కాపాడాలని కోరుతున్నారు. రైతుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి తక్ష ణమే స్పందించాలని,నీటి నిర్వహణపై సమర్థ వం తమైన చర్యలు చేపట్టాలని, ఉప్పు రాజు, కాశి పా క వాసు,ముత్యం లక్ష్మణ్, ఆరెపల్లి సర్వేశ్ సైకిల్ యాత్ర ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు.

జాతీయ ఐక్యతా వేడుకలకు ర్యాకల్ దేవ్‌పల్లి సర్పంచ్ రమాదేవి

గుజరాత్‌లో జరిగే ఏక్తా దివస్ కార్యక్రమానికి హాజరు..





సుల్తానాబాద్, (సింగిడి): పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ జాతీయ ఐక్యతా దినోత్సవం (ఏక్తా దివస్) కార్యక్ర మంలో పాల్గొనేందుకు గుజరాత్‌కు వెళ్లారు. సర్దా ర్ వల్లభ్‌భా య్ పటేల్ ఆశయాలకు ప్రతీకగా ని లిచే జాతీయ ఐక్యతా వేడుకల్లో పాల్గొనే అవకా శం లభించడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశా రు. ఈ నెల 30న జరిగే కార్యక్రమం దేశ సమగ్రత, ఐక్యత ప్రాముఖ్యతను చాటిచెప్పడంతో పాటు ప్రజాప్రతిని ధులకు జాతీయ స్థాయి కార్యక్రమా లపై అవగాహన పెంపొందించుకు నేందుకు దోహదపడుతుందని ఆ మె పేర్కొన్నారు. జాతీయ ఐ క్యతా వేడుకల్లో పాల్గొనడం తనకు ఎంతో సంతో షంగా ఉందని తెలిపారు.

వరి ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు

రైతుల పక్షాన బీజేపీ నిరసన

తహసీల్దార్‌కు వినతిపత్రం



సుల్తానాబాద్, (సింగిడి): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారం భించి, రైతులను ఆదుకోవాలని బీజేపీ జిల్లా ప్రధా న కార్యదర్శి కడారి అశోక్ రావు డిమాండ్ చేశా రు. సుల్తానాబాద్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు అధ్యక్షతన గురువారం తహసీ ల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి, అధికా రులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్‌రావు మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని క నీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, తూ కం, గన్నీ సంచులు, రవాణా సౌకర్యాలు కల్పించా లని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బు లు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు దళారుల బారినపడి నష్టపోకుండా ప్రభు త్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, అన్నదాతకు బీజేపీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ లంక శంకర్, కొమ్ము తిరు పతి యాదవ్, కామిని రాజేంద్రప్రసాద్, చాతరాజు రమేష్, సమత కుమార్, చిట్టవేణి సదయ్య, మా టూరి లత, గుడ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జీవన పోరాటంలో విశ్వబ్రాహ్మణులు

సంప్రదాయ వృత్తులకు తగ్గిన ఆదరణ.. సన్నగిల్లిన ఉపాధి
పెట్టుబడి పెరిగినా.. పెరగని ఆదాయం
అప్పులు, ఆర్థిక ఒత్తిళ్లతో కుదేలవుతున్న కుటుంబాలు
బీసీ-బీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలని డిమాండ్
వృత్తుల పరిరక్షణకు ప్రత్యేక పథకాలు ప్రకటించాలి
రాష్ట్ర ప్రభుత్వానికి విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు రావుల రమేష్ విజ్ఞప్తి



(కరీంనగర్-సింగిడి ప్రతినిధి): తరతరాలుగా అందివచ్చిన వృత్తి నైపుణ్యమే పెట్టుబడి.. చేతివృత్తులే జీవనాధారం.. కానీ మారుతున్న కాలంతో పాటు సంప్రదాయ వృత్తులకు ఆదరణ తగ్గింది. ముడిసరుకుల ధరలు పెరిగాయి. పెట్టుబడి భారమైంది. పనులు తగ్గి ఆదాయం పడిపోయింది. దీంతో విశ్వబ్రాహ్మణ కుటుంబాల జీవనం సంక్షోభంలో పడుతోంది. కళను నమ్ముకుని బతికే చేతులకు ఉపాధి కరువవుతుండగా.. కుటుంబ పోషణ కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి.

ధరల పెరుగుదల.. ఉపాధికి గండం!

బంగారం, వెండి ఆభరణాల తయారీతో పాటు వడ్రంగం, శిల్పకళ, లోహ పనులు విశ్వ బ్రాహ్మణుల సంప్రదాయ వృత్తుల్లో కీలకమైనవి. అయితే ముడిసరుకుల ధరలు, పనిముట్ల ఖర్చులు పెరగడంతో వృత్తి నిర్వహణ భారంగా మారింది. ముఖ్యంగా బంగారం, వెండి ధరలు పెరగడంతో ఆభరణాల కొనుగోలుకు వినియోగదారులు వెనుకడుగు వేస్తున్నారు. ఫలితంగా ఆర్డర్లు తగ్గి, పనులు మందగిస్తున్నాయి. ఒకవైపు పెట్టుబడి పెరుగుతుంటే.. మరోవైపు ఆదాయం తగ్గుతోంది. ఆధునిక యంత్రాలు, మార్కెట్ పోటీ, మారుతున్న వినియోగదారుల అభిరుచులు సంప్రదాయ వృత్తిదారులకు సవాళ్లుగా మారాయి. నైపుణ్యం ఉన్నా తగిన పని దొరకక పోవడంతో అనేక కుటుంబాలు జీవనోపాధికోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

వృత్తి ఉన్నా.. గిట్టుబాటు లేని బతుకు!

పనులు తగ్గడంతో ఇంటి ఖర్చులు, పిల్లల చదువులు, వైద్య అవసరాలు భారంగా మారుతున్నాయి. వచ్చిన ఆదాయం కనీస అవసరాలకే సరిపోకపోవడంతో కొందరు అప్పుల బాట పడుతున్నారు. అప్పులు తీర్చలేక, వృత్తిని కొనసాగించేందుకు పెట్టుబడి సమకూర్చుకోలేక సతమతమవుతున్నారు. ఈ పరిస్థితులు యువతను సంప్రదాయ వృత్తులకు దూరం చేస్తున్నాయి. ఇదే ధోరణి కొనసాగితే తరతరాలుగా వస్తున్న కళలు, నైపుణ్యాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. వృత్తిదారులకు ఆర్థిక భరోసా కల్పించక పోతే సంప్రదాయ వృత్తుల మనుగడే ప్రశ్నార్థకంగా మారనుంది.

ప్రభుత్వ చేయూత ఏదీ?

చేతివృత్తుల పరిరక్షణకు ప్రభుత్వ ప్రత్యేక కార్యాచరణ అవసరం. తక్కువ వడ్డీ రుణాలు, పనిముట్ల కొనుగోలుకు ఆర్థిక సాయం, ఆధునిక శిక్షణ, ఉత్పత్తుల విక్రయానికి మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలి. వృత్తిదారుల కుటుంబాలకు ఆరోగ్య, సామాజిక భద్రత కల్పించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలి. హామీలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో వృత్తిదారుల పరిస్థితులను అధ్యయనం చేసి, ఆచరణాత్మక పథకాలు అమలు చేయాల్సిన అవసరం ఉంది.

బీసీ-ఏలోకి మార్చాలని డిమాండ్

విశ్వబ్రాహ్మణులను ప్రస్తుత బీసీ-బీ నుంచి బీసీ-ఏ వర్గంలోకి మార్చాలన్న డిమాండ్ మరోసారి తెరపైకి వచ్చింది. తమ సామాజిక, ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఈ అంశంపై ప్రభుత్వం సమగ్రంగా పరిశీలన జరపాలని సంఘం నాయకులు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి విశ్వబ్రాహ్మణుల జీవన స్థితిగతులపై అధ్యయనం చేపట్టాలని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు రావుల రమేష్ విజ్ఞప్తి చేశారు. సంప్రదాయ వృత్తుల పరిరక్షణకు ప్రత్యేక పథకాలు రూపొందించి, వృత్తిదారుల ఆర్థికాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కళకు గుర్తింపు.. వృత్తికి భరోసా.. కుటుంబానికి భద్రత కల్పించినప్పుడే విశ్వబ్రాహ్మణుల జీవన పోరాటానికి పరిష్కారం లభిస్తుంది. తరతరాల వారసత్వంగా వచ్చిన వృత్తులను కాపాడటంతో పాటు వాటిపై ఆధారపడిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉంది.

భూ పునఃసర్వే పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష
భూ భారతి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలి
సుల్తానాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సుల్తానాబాద్, (సింగిడి): భూ పునఃసర్వే పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను, భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ పునఃసర్వే మొదటి విడతలో భాగంగా ఎంపిక చేసిన గ్రామాల్లో సర్వే పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సర్వే పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. భూ భారతి కింద అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, ప్రతి దరఖాస్తును నిర్దేశిత గడువులోగా పరిశీలించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల పరిష్కారంపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, గడువు దాటిన దరఖాస్తులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు తమ భూ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడంతో పాటు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ పర్యటనలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ, సుల్తానాబాద్ తహసీల్దార్ బషిరుద్దిన్, పాల్గొన్నారు.

డ్రగ్స్ మహమ్మారిపై రామగుండం
పోలీసుల ఉక్కుపాదం..!!

సరఫరా నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో పెకిలించాలి.. అక్రమార్కుల ఆస్తుల సీజ్‌కు ఆదేశాలు
రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా
వ్యసనాల బారిన పడిన 55 మంది యువతకు కౌన్సెలింగ్.. డ్రగ్స్ రహిత కమిషనరేట్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం



గోదావరిఖని, (సింగిడి): మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలకు అడ్డుకట్ట వేస్తూ రామగుండం పోలీస్ కమిషనరేట్‌ను డ్రగ్స్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీస్ శాఖ కఠిన చర్యలకు సిద్ధమైంది. గంజాయి సరఫరా చేసే వ్యక్తుల నుంచి ప్రధాన నెట్‌వర్క్‌ను నడిపించే కీలక నిందితుల వరకు ప్రతి ఒక్కరినీ గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఈగిల్ టీమ్ ఎస్సీ గిరిధర్ అధికారులను ఆదేశించారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు, ఎన్‌డీపీఎస్ (చీఫ్ఝా) కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, నిందితుల కార్యకలాపాలు, గంజాయి రవాణా మార్గాలపై సమగ్రంగా చర్చించారు. అసంపూర్తిగా ఉన్న దర్యాప్తులను వేగవంతం చేసి, పక్కా ఆధారాలతో కేసులను బలోపేతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల విక్రయాల వెనుక ఉన్న అసలు సూత్రధారులను గుర్తించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సీపీ అంబర్ కిషోర్ ఝా సూచించారు. గంజాయి ఎక్కడి నుంచి వస్తోంది? ఎవరెవరి ద్వారా సరఫరా అవుతోంది? విక్రయాల వెనుక ఎవరున్నారు? అనే కోణాల్లో దర్యాప్తు చేపట్టి, మొత్తం సరఫరా వ్యవస్థను ఛేదించాలని ఆదేశించారు. డ్రగ్స్ విక్రయదారుల కదలికలపై నిరంతర నిఘా ఉంచి, అక్రమ వ్యాపారానికి సంబంధించిన ప్రతి కీలక సమాచారాన్ని సేకరించాలని ఈగిల్ టీమ్ ఎస్సీ గిరిధర్ సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ వ్యాపారంతో సంపాదించిన ఆస్తులను గుర్తించి, ఎన్‌డీపీఎస్ చట్ట నిబంధనల ప్రకారం సీజ్ లేదా ఫ్రీజ్ చేసే చర్యలు చేపట్టాలని సీపీ స్పష్టం చేశారు. కేవలం నిందితులను అరెస్టు చేయడమే కాకుండా, అక్రమ వ్యాపారానికి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తున్న వ్యవస్థను కూడా దెబ్బతీయాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లు, టాస్క్‌ఫోర్స్, ఈగిల్ టీమ్ అధికారులు సమన్వయంతో పనిచేసి మాదకద్రవ్యాల సరఫరా గొలుసును పూర్తిగా విచ్ఛిన్నం చేయాలని దిశానిర్దేశం చేశారు.

55 మంది యువతకు దిశానిర్దేశం..
వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపు

మరోవైపు, గంజాయి వ్యసనానికి అలవాటుపడిన కమిషనరేట్ పరిధిలోని 55 మంది యువతతో పోలీస్ ఉన్నతాధికారులు నేరుగా మాట్లాడి కౌన్సెలింగ్ నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల భవిష్యత్తు దెబ్బతినకుండా జాగ్రత్త పడాలని, వ్యసనాలకు స్వస్తి పలికి విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలని సూచించారు. జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధనకు కృషి చేయాలని యువతకు హితవు పలికారు. అవసరమైన వారికి పునరావాసం, తగిన మార్గదర్శకత్వం అందించేందుకు పోలీస్ శాఖ సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. యువతను మాదకద్రవ్యాల బారి నుంచి బయటకు తీసుకురావడంతో పాటు, ఇతరులు ఈ వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా నిరంతర అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. మాదకద్రవ్యాల నియంత్రణ పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, కుటుంబాలు, విద్యాసంస్థలు, యువత, ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు పిలుపునిచ్చారు. డ్రగ్స్ సరఫరా, విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసినవ్వుడు పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కఠినమైన చట్ట అమలుతో పాటు అవగాహన, కౌన్సెలింగ్, పునరావాస చర్యలను సమాంతరంగా కొనసాగిస్తూ రామగుండం కమిషనరేట్‌ను మాదకద్రవ్యాల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్, అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాస్, వివిధ ప్రాంతాల ఏసీపీలు, ఈగిల్ టీమ్ అధికారులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

క్షయ రహిత గిరిజన గ్రామాలే లక్ష్యం

వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స పొందాలి : కలెక్టర్ హరిత



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, (సింగిడి): జిల్లాలో క్షయ వ్యాధిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కలెక్టర్ కె. హరిత పిలుపునిచ్చారు. గురువారం కెరమెరి మండలం దేవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొలంగూడలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమగ్ర ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నాగేంద్రతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. క్షయ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి, వైద్యుల సూచనల మేరకు ఆరు నెలలపాటు మందులు క్రమం తప్పకుండా వాడటంతోపాటు పౌష్టికాహారం తీసుకుంటే వ్యాధి నుంచి కోలుకోవచ్చన్నారు. లక్షణాలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధిని సకాలంలో గుర్తించి చికిత్స పొందకపోతే ఇతరులకు వ్యాపించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో కృషి చేసి గిరిజన గ్రామాలను క్షయ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు.

అర్హులందరికీ ఇళ్లు మంజూరు

ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద అర్హులైనప్పటికీ ఇళ్లు మంజూరు కాలేదని గ్రామస్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా.. నిబంధనల ప్రకారం అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. నిర్ణీత విస్తీర్ణంలో నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. అనంతరం గ్రామంలోని టీడబ్ల్యూపీఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. అంతకుముందు క్షయ వ్యాధి నిర్మూలన ప్రచార వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి వినయ్‌కుమార్, కొలంగూడ సర్పంచి కుమ్రంభీంరావు, ఉపసర్పంచి బారిక్‌రావు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ సమస్యకు.. శాశ్వత పరిష్కారం చూపుతా

రాంకీ సంస్థ తప్పుడు రిపోర్ట్స్ ఇచ్చి మభ్య పెట్టకు
మేము వస్తే స్ప్రేలు కొట్టుడు కాదు నీకు ఇచ్చిన పని సక్కంగా చెయ్
మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



దమ్మాయిగూడ/ జవహర్ నగర్, (సింగిడి): భారత ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో జవహర్‌నగర్‌లో ప్రజలకు పొరగాని కొయ్యల తయారైన డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని, రాంకీ సంస్థ ప్రభుత్వానికి తప్పుడు రిపోర్ట్స్ ఇచ్చి మభ్యపెట్టకు అని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్‌లో నెలకొని ఉన్న డంపింగ్ యార్డ్ తరలింపు ప్రధాన డిమాండ్ తో మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్ర శుక్రవారానికి నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భం గా దమ్మాయిగూడలో నాయకులు ఏర్పాటుచేసిన కార్నర్ పాయింట్లలో నిలబడి మాట్లాడుతూ గత మూడు రోజులుగా చేస్తున్న పాదయాత్రకు రాంకీ యాజమాన్యం భయపడి వానన వచ్చే పనులు ఆపిందని సువాన నలు వచ్చే స్ప్రేలు కొడుతున్నారని తెలిపారు. మేము వచ్చేటప్పుడు స్ప్రేలు కొట్టుడు కాదు నీకు ఇచ్చిన పనిని సక్కంగా చేయి అని తెలిపారు. ఇది పార్టీలకు జండాలకు సంబంధంలేని అంశమని డంపింగ్ సమస్య 20 లక్షల మంది ప్రజల బతుకులతో ముడిపడి ఉన్న జీవన్మరణ సమస్య అని తెలిపారు. ఈటల రాజేందర్ పని లేక తిరుగుతున్నాడు అని మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకు లను చూసి జాలి పడుతున్నామని తెలిపారు. వీళ్ళేనా మా నాయకులు వీరికేనా మా ఓటు వేసింది అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాజకీయ భవిష్యత్తును ప్రజలే నిర్ణయిస్తారని ప్రజలకు ఏ పార్టీ వ్యతిరేకంగా పనిచేసిన అహసించుకొని ఓటు రూపంలో బుద్ధి చెప్తారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు అఖిలపక్షంగా వెళితే నా అధ్యక్షతన మీటింగ్ పెట్టమని చెప్పి ముఖం చాటేసిన వ్యక్తి ఆ మీటింగును మూన్నాళ్ళ ముచ్చటగానే చేశాడని తెలిపారు. ఈ మూడు ఏళ్లలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు చెత్త రాకుండా చేస్తామని హామీ ఇచ్చి ముఖం చాటేసారని మీరు చేయడం లేదని నేను రోడ్డుకి ఎక్కాను అని తెలిపారు డంపింగ్ యార్డ్ చుట్టు పక్కన ప్రాంతాల చెరువులు కాలకూట విషం గా మారాయని, త్రాగే నీటికి ఆవాసమైన ఆ మంచినీరు నేడు కాలకూట విషం గా మారిందని ఈ ఈ ఘోరాన్ని ఈ తరమే కాక రాబోయే తరాలు క్షమించమన్నారు. క్రాంఓతి యాజమాన్యం తప్పుడు రిపోర్టు ఇచ్చి మభ్య పెట్టవద్దని ఈ డంపింగ్ యార్డ్ ఎత్తివేసే వరకు మా పోరాటం ఆగదు అన్నారు. ఈ కార్యక్రమంలో, నాగారం దమ్మాయిగూడ ,జవహర్ నగర్ బిజెపి శ్రేణులు, డంపింగ్ బాధితులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం
నాణ్యమైన భోజనం అందించాలి

వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ హరిత



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, (సింగిడి): ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్‌మెట్రిక్ వసతి గృహాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగది, వంట సామగ్రి, సరుకుల నిల్వ గదిని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినుల సంఖ్య, వంట సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నిర్దేశిత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడంతోపాటు వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. వంటగది, మరుగుదొడ్లు, స్నానపు గదులను నిత్యం శుభ్రం చేయాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జాదవ్ అంబాజీ, వసతి గృహ సంక్షేమ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌నినోపై ముందస్తు అప్రమత్తత అవసరం

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



వికారాబాద్ ప్రతినిధి, (సింగిడి): కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే పరిస్థితులు, కరువును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షపాతంలో మార్పులు సంభవించే అవకాశం ఉన్నందున రైతులకు ముందస్తు అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎల్‌నినో ప్రభావం, వ్యవసాయ రంగంపై దాని ప్రభావం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్థాయిలో ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ప్రజలు,రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా, ఆయన సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల ఎంపీడీఓ హరిప్రియ గారు, పరిగి మండల తహసీల్దార్ వెంకటేశ్వర,జిల్లా పంచాయతీరాజ్ డీఈ మాధవరెడ్డి,పరిగి మండల ఎంపీఓ కరీం, పీఏసీఎస్ చైర్మన్ పార్థసారథి,మార్కెట్ కమిటీ చైర్మన్ పరిశరాం రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ ,సర్పంచుల సంఘం అధ్యక్షుడు మహేష్ కుమార్,అన్ని మండలాల సర్పంచులు,అన్ని గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

టీ పాయింట్ల లో తనిఖీలు.. యువతకు కౌన్సిలింగ్

మంచిర్యాల, (సింగిడి): టీ పాయింట్లు.. యువతతో పాటు వివిధ వర్గాల ప్రజలు నిత్యం కలుసుకునే ప్రదేశాలు. అయితే కొన్ని చోట్ల స్మోకింగ్ జోన్లను ఆసరాగా చేసుకుని మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూడటంతో పాటు, ఇలాంటి కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు తనిఖీలు చేపట్టారు. మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని వివిధ టీ పాయింట్లలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన స్మోకింగ్ జోన్లను క్షుణ్ణంగా పరిశీలించారు. మత్తు పదార్థాల విక్రయాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను నిశితంగా తనిఖీ చేస్తూ, అనుమానాస్పద కార్యకలాపాలపై ఆరా తీశారు. తనిఖీల సందర్భంగా సిగరెట్లు తాగే వారికి పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు.

పొగతాగడం ఆరోగ్యానికి హానికరమని, క్రమంగా అది ఇతర వ్యసనాలకు దారితీసే ప్రమాదం ఉందని వివరించారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా జాగ్రత్త పడాలని సూచించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని హితవు పలికారు. మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగానికి సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కేవలం తనిఖీలకే పరిమితం కాకుండా ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమవుతోంది. ఈ తనిఖీల్లో పట్టణ ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదును
ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి

రైతులకు బాసటగా హరీష్ రావు పర్యటన..
బీఆర్ఎస్ శ్రేణులు విజయవంతం చేయాలి
గడువు ఏడు రోజులే.. అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించాలి
బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్



వనపర్తి ప్రతినిధి, (సింగిడి): రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియకు కేవలం ఏడు రోజుల గడువు మాత్రమే మిగిలి ఉందని, ఈ నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని చురుకుగా నిర్వహించి అర్హులైన ఒక్క పట్టభద్రుడి ఓటు కూడా మిగిలిపోకుండా చూడాలని కోరారు.

రైతులకు అండగా హరీష్ రావు పర్యటన

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నియోజకవర్గంలో తీవ్ర విద్యుత్ కోతలు ఏర్పడి వందలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయినా ప్రభుత్వంలో చలనం లేదని గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్ విమర్శించారు. రైతులు ఎకరాకు సుమారు రూ. 25 వేల పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిపోయిన పంటలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. రైతులకు అండగా నిలిచి వారిలో ఆత్మస్థైర్యం నింపడమే లక్ష్యంగా మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన సాగనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనను విజయవంతం చేసి రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలవాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పట్టణ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, నందిమల్ల అశోక్, కురుమూర్తి యాదవ్, విజయ్ కుమార్, కౌన్సిలర్ మురళీ సాగర్, ఉంగ్లం తిరుమల్, వెంకట్ సాగర్, నాగన్న యాదవ్, గులాం ఖాదర్ ఖాన్, హేమంత్ ముదిరాజ్, సూర్యవంశం గిరి, జోహెబ్ హుస్సేన్, అస్లామ్, స్టార్ రహీం, జె. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

సినిమా సింగిడి
Cinma Singidi
ఆదివారం
1-11-2026

singidinews@gmail.com



డీప్ ఫేక్ వీడియోపై స్పందించిన రితికా సింగ్..

సబ్‌స్క్రిప్షన్‌పై అప్రమత్తంగా ఉండాలంటూ విజ్ఞప్తి



నటి రితికా సింగ్‌కు సంబంధించిన కొన్ని సోషల్ మీడియా అకౌంట్స్ సబ్‌స్క్రిప్షన్ పేరుతో వైరల్ అవుతూ డీప్ ఫేక్ వీడియోలు అప్లోడ్ అవుతున్నాయి. ఈ మేరకు హీరోయిన్ రితికా సింగ్ తన పేరుతో సాగుతున్న డీప్‌ఫేక్ వీడియోల స్కామ్‌పై తీవ్రంగా స్పందించారు. ఈ క్రమంలోనే తన సోషల్ మీడియా అకౌంట్‌లో ఓ వీడియో రిలీజ్ చేస్తూ.. 'సోషల్ మీడియాలో నా పేరుతో కొన్ని నకిలీ ప్రొఫైల్‌లు సృష్టించబడ్డాయి. వాటి ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో రూపొందించిన డీప్‌ఫేక్ వీడియోలను ప్రచారం చేస్తున్నారు. ఆ నకిలీ ఖాతాల నిర్వాహకులు సబ్‌స్క్రిప్షన్ పేరుతో నెలకు రూ. 400 వసూలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నట్లు నాకు తెలిసింది. నేను ఎలాంటి పెయిడ్ సబ్‌స్క్రిప్షన్ సర్వీసులను ప్రారంభించలేదు. ఆ నకిలీ ప్రొఫైల్స్‌తో నాకు ఎటువంటి సంబంధం లేదు. ఇన్‌స్టాగ్రామ్‌లో కేవలం బ్లూ టిక్ ఉన్న నా అఫీషియల్ అకౌంట్‌ను మాత్రమే ఫాలో అవ్వండి. ఇలాంటి అనుమానాస్పద ఖాతాలు కనిపిస్తే వెంటనే రిపోర్ట్ చేయండి. ముఖ్యంగా డబ్బులు కట్టి ఎవరూ మోసపోవద్దు' అంటూ అభిమానులకు గట్టిగా విజ్ఞప్తి చేశారు.

తెల్లగా ఉంటేనే చాన్సులు ఇస్తారా..

సంచలనంగా మారిన హీరోయిన్ కామెంట్స్



సంచలన కామెంట్స్‌తో నిత్యం వార్తల్లో నిలిచే బోల్డ్ బ్యూటీ రాధిక ఆప్టే.. రీసెంట్ ఇంటర్వ్యూలో దక్షిణాది చిత్రసీమలో వర్ణ వివక్ష, ఆధారిత కాస్టింగ్‌ను ప్రశ్నించింది. 'ప్రతిభావంతులైన స్థానిక నటీనటులను కాకుండా.. తరచుగా ఉత్తరాది నటీమణు లనే ఎందుకు ఎంపిక చేసుకుంటున్నారో నాకు అర్థం కాని విషయం. అయితే.. నా అభిప్రాయం తప్పో, ఒప్పో నాకు తెలియదు కానీ, కొన్నిసార్లు తెల్లని చర్మం కాస్టింగ్ నిర్ణయాలను ప్రభావితం చేస్తుంది. దక్షిణాది నటీమణులు తమ సొంత పరిశ్రమలలో మరిన్ని అవకాశాలకు అర్హులు. కానీ కొందరు దర్శక నిర్మాతలు స్థానిక భాష మాట్లాడలేని నటీమణులను ఎంపిక చేసి, వారి సంభాషణలను వేరొకరితో డబ్ చేయించే పద్ధతి నాకు చాలా అసౌకర్యంగా ఉంటుంది. నాకు పరిచయం లేని భాషలలో పనిచేయడం వల్ల, అప్పటికప్పుడు కొత్తగా నటించడం, నా పాత్రలతో సహజంగా మమేకం కావడం కష్టంగా ఉండేది. అదే మా బాషలోనే మాకు అవకాశాలు వస్తే మంచిగా ఉంటుంది కదా' అంటూ చెప్పుకొచ్చింది. ఆమె వ్యాఖ్యలు దక్షిణాది చిత్రసీమలో వర్ణ వివక్ష, భాషా అవరోధాలు, స్థదేశీ ప్రతిభకు అవకాశాలపై మరోసారి దృష్టిని ఆకర్షించాయి.

నా ఆరాధ్యతో డాన్స్ ...

శార్వరి ఎమోషనల్ పోస్ట్

బాలీవుడ్ యంగ్ అండ్ బ్యూటీఫుల్ యాక్ట్రెస్ శార్వరి తన డ్రీమ్ మోమెంట్‌ను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ప్రముఖ దర్శకుడు సూరజ్ బర్జాత్యా తెరకెక్కిస్తున్న సరికొత్త ఫ్యామిలీ డ్రామా 'యే ప్రేమ్ మోల్ లియా'. ఈ చిత్రంలో ఆయుష్మాన్ ఖురానాకు జోడీగా శార్వరి నటిస్తున్నారు. తాజాగా, ఈ సినిమాలోని టైటిల్ సాంగ్‌కి తన ఆరాధ్య నటి, ఎవర్ గ్రీన్ బ్యూటీ మాధురి దీక్షిత్‌తో కలిసి శార్వరి స్టెప్పులేశారు. దీనికి సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ శార్వరి ఎమోషనల్ అయ్యారు. సూరజ్ బర్జాత్యా గారి సినిమాల్లో నటించిన ఒరిజినల్ 'రాజశ్రీ' హీరోయిన్లలో ఒకరైన మాధురీ దీక్షిత్ గారి నుంచి ఇంతటి ప్రేమాభిమానాలను పొందడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. తన ఆరాధ్య నటి పక్కన నిలబడి డ్యాన్స్ చేసే అవకాశం రావడం ఏదో ఊహించని కలలా అనిపిస్తోందని, ఇది నిజంగా తన జీవితంలో చాలా ప్రత్యేకమైన అనుభవమని చెప్పారు. మీరు నిజంగా అత్యుత్తములు అంటూ మాధురి దీక్షిత్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఒకప్పుడు సూరజ్ బర్జాత్యా డైరెక్షన్లో వచ్చిన 'హమ్ ఆప్కే హై కాన్' మూవీలో మాధురి ఎంతటి మ్యాజిక్ క్రియేట్ చేశారో, ఇప్పుడు అదే రీతిలో శార్వరి కూడా రాజ్‌శ్రీ బ్యానర్ లెగసీని ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. రాజ్‌శ్రీ ప్రొడక్షన్స్, మహావీర్ జైన్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి హిమేష్ రేషమియా సంగీతం అందిస్తున్నారు. భారతీయ పండుగలు, పెళ్లిళ్ల సందడి, ఉమ్మడి కుటుంబాల అనుబంధాల నేపథ్యంలో రూపొందుతున్న ఈ మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో అనుపమ్ ఖేర్, సుప్రియా పాఠక్, సీమా పహ్వా, సౌమ్య టాండన్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. అయితే ఈ సినిమా నవంబర్ 27, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

నాకు ప్రయోగాలు చేయడం అంటే చాలా ఇష్టం..

రిస్క్ అయిన సరే అలాంటివే చేస్తా: కీర్తి సురేష్



హీరోయిన్ కీర్తి సురేష్ ప్రస్తుతం 'అక్క' సిరీస్‌తో బిజీగా ఉంది. ధర్మరాజ్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ సిరీస్ ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఇక ఈ సిరీస్ ప్రమోషన్స్‌లో భాగంగా తను ఎంచుకునే పాత్రల గురించి ఆసక్తిక విషయాలు పంచుకుంది కీర్తి. 'కొన్ని సినిమాలను నేను కేవలం నా వ్యక్తిగత సంతృప్తి కోసం మాత్రమే చేస్తాను. కొత్తగా ప్రయోగాలు చేయాలని, భిన్నమైనవి చేయాలని నాకు ఉంటుంది. గత 2--3 ఏళ్లలో నేను కొన్ని కామెడీ చిత్రాల్లో నటించాను. అటువంటి పాత్రలు చేయడం నాకు ఎంతో ఇష్టం. ఇప్పుడు నటిస్తున్న 'అక్క' షూటింగ్ పూర్తయ్యాక, ఒక కామెడీ సినిమాలో [illegible]. అది చాలా తేలికగా, హాయిగా సాగిపోయింది. నాలోని ఉత్సాహాన్ని బయటకు తీసుకురావడానికి, అసలైన 'నేను' నేనుగా ఉండటానికి ఆ పాత్ర ఎంతగానో సహాయపడింది. విభిన్నమైన పాత్రల్లో నటించడం నాకు ఇష్టం. దీన్ని ఒక రిస్క్ అని మీరు అంటే, నాకు రిస్క్ తీసుకోవడం ఇష్టమేనని చెబుతాను. ఎందుకంటే నాకు ప్రయోగాలు చేయడం అంటే చాలా ఇష్టం. నేను ఒకే రకమైన పాత్రల పరిధిలో ఉండిపోకూడదు. అన్నింటినీ అన్వేషించాలి, నిరంతరం నన్ను నేను కొత్తగా ఆవిష్కరించుకోవాలి'అంటూ తన అభిప్రాయాన్ని బయపెట్టింది కీర్తిసురేష్.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737